# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,102 | పేజీలు -12 | ఆదివారం - 08 - ఫిబ్రవరి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జిలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## భారత వ్యాక్సిన్లు రాకపోవడం మా ఆర్థిక వ్యవస్థకు భారంగా మారింది: పాకిస్థాన్ మంత్రి



భారత్ నుంచి అందుబాటు ధరలో లభించే వ్యాక్సిన్ల సరఫరా నిలిచిపోయిందని వెల్లడి

వ్యాక్సిన్ల దిగుమతి కోసం వందల మిలియన్ డాలర్లు ఖర్చవుతున్నాయన్న మంత్రి

2లో

# కాంగ్రెస్‌ను ఓడించేందుకు భాజపా, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం

## రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నాం

- ★"గత పాలకులు చేసిన తప్పులను సరిచేస్తూ పాలన కొనసాగిస్తున్నాం.
- ★రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నాం
- ★అప్పులున్నా.. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం
- ★ ప్రధాని మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు



పరిగి: రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వికారాబాద్ జిల్లా పరిగిలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు. "గత పాలకులు చేసిన తప్పులను సరిచేస్తూ పాలన కొనసాగిస్తున్నాం. మిగతా.. 2లో



2లో

## కాంగ్రెస్ వచ్చాక భూముల ధరలు పాతాళానికి పడిపోయాయి: హరీశ్‌రావు

- కేసీఆర్ పాలన వల్లే తెలంగాణ రాష్ట్రంలో భూముల ధరలు పెరిగాయి
- "ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదు
- కేసీఆర్ తీసుకువచ్చిన ఎన్నో మంచి పథకాలను బంద్ చేశారు
- కాంగ్రెస్ పాలనలో రైతులకు యూరియా దొరకని పరిస్థితి

### ఫోరెన్సిక్ ల్యాబ్ లో అగ్నిప్రమాదంపై

## కేటీఆర్ అనుమానాలు

### నాంపల్లిలోని ఫోరెన్సిక్ ల్యాబ్ లో అగ్నిప్రమాదం



ఓటుకు నోటు కేసు వాయిస్ రికార్డింగులను నాశనం చేసే ప్రయత్నంగా కనిపిస్తోందన్న కేటీఆర్

షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిందని అంచనా వేస్తున్న అధికారులు

హైదరాబాద్: హైదరాబాద్ నాంపల్లిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్ లో అగ్నిప్రమాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానాలు వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... ఓటుకు నోటు కేసుకు సంబంధించిన వాయిస్ రికార్డింగులను, ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆధారాలు లేకపోవడాన్ని కప్పిపుచ్చేందుకు చేసిన ప్రయత్నంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. ఇదే అంశంపై బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ స్పందిస్తూ... మిగతా.. 2లో

## ఎలాన్ మస్క్ స్పేస్‌ఎక్స్‌లో చైనా పెట్టుబడులు.. అమెరికా భద్రతకు ముప్పంటూ సెనేటర్ల ఆందోళన




2లో

స్పేస్‌ఎక్స్‌పై సమీక్ష జరపాలని అమెరికా సెనేటర్ల డిమాండ్

కంపెనీలో చైనా రహస్యంగా పెట్టుబడులు పెట్టిందని ఆరోపణ

## సీఎం పదవిపై డీకే నిర్వేదం

### ఆ సీట్లో తాను ఎప్పుడు కూర్చుంటానో కాలమే చెబుతుందని వ్యాఖ్య



2లో

ముఖ్యమంత్రి మార్పుపై కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్ అని వెల్లడి

తామంతా హైకమాండ్ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేసిన డీకే శివకుమార్

## కాంగ్రెస్, భారాస తోడు దొంగలు

- రాష్ట్రంలో భారాస కేసీఆర్ కుటుంబ పాలన సాగిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం సోనియా కుటుంబ పాలన సాగిస్తోంది
- 14%ముస్లిం రిజర్వేషన్లకు రేవంత్‌రెడ్డి యత్నం
- బీసీలకు అన్యాయం చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారు
- కాంగ్రెస్ సుప్రీంకోర్టుకు వెళ్లి స్టే పొంది అమలు చేస్తోంది




హైదరాబాద్-ఆమనగల్లు, న్యూస్‌టుడే: ముస్లింలకు మొత్తంగా 14 శాతం రిజర్వేషన్లను కల్పించి అసలైన బీసీలకు అన్యాయం చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. "ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ పార్టీ 4 శాతం ముస్లిం రిజర్వేషన్లను మిగతా.. 2లో

## నమ్మకమే మనకు అతి పెద్ద కరెన్సీ

### మలేషియాలో ప్రధాని మోదీ

- మలేషియా పర్యటనలో మోదీకి ఘన స్వాగతం
- భారత్-మలేషియా బంధానికి 'ఇంపాక్ట్' మార్గదర్శి అని వెల్లడి
- మలేషియాలోని భారత సంతతి సేవలను కొనియాడిన ప్రధాని
- మలయా యూనివర్సిటీలో తిరువళ్లువర్ సెంటర్ ఏర్పాటుకు హామీ



ఢిల్లీ: ప్రపంచ వృద్ధికి భారత్ ఒక విశ్వసనీయ భాగస్వామిగా నిలుస్తోందని, నమ్మకమే దేశానికి 'అతిపెద్ద కరెన్సీ'గా మారిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా శనివారం మలేషియా చేరుకున్న ఆయన, కౌలాలంపూర్‌లో భారత సంతతిని మిగతా.. 2లో




2లో

## టెక్ ప్రపంచంలో ఏపీ చారిత్రక అడుగు

- అమరావతిలో క్వాంటం వ్యాలీ... శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి జితేంద్ర సింగ్
- అమరావతి క్వాంటమ్ వ్యాలీకి శ్రీకారం
- దేశంలోనే తొలి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటు
- ప్రాజెక్టు కోసం 50 ఎకరాలు కేటాయించిన ప్రభుత్వం
- ఐబీఎం, టీసీఎస్, ఎల్&టీ వంటి దిగ్గజాల భాగస్వామ్యం మిగతా.. 2లో




2లో

## చంద్రబాబు, జగన్ ఇద్దరూ రాయలసీమ ద్రోహులే: షర్మిల

- ఐదేళ్లు నిద్రపోయి ఇప్పుడు వైసీపీ ఉద్యమాలు చేయడమేంటని షర్మిల ప్రశ్న
- సంగమేశ్వరం బదులు ముచ్చుమర్రి వద్ద ప్రాజెక్టు కట్టడంపై అభ్యంతరం
- స్వప్రయోజనాల కోసం సీమ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపణ

## క్వాంటమ్ విప్లవానికి మనదే నాయకత్వం..

# ఇది చారిత్రక ఘట్టం

### అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ భవనానికి శంకుస్థాపన

- ఇది కేవలం ఏపీకి కాదని, యావత్ భారతదేశ చరిత్రలో ఒక చారిత్రక రోజని సీఎం వ్యాఖ్య
- క్వాంటమ్ విప్లవానికి భారత్ నాయకత్వం వహిస్తుందన్న ధీమా
- హైదరాబాద్‌కు హైటెక్ సిటీలా, దేశానికి క్వాంటమ్ సెంటర్ గేమ్ ఛేంజర్ అవుతుందని ప్రకటన
- ఈ నెల 16న మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ అమరావతికి రానున్నట్లు వెల్లడి



అమరావతి : "ఇది కేవలం అమరావతికో, ఆంధ్రప్రదేశ్‌కో సంబంధించిన రోజు కాదు. యావత్ భారతదేశ చరిత్రలో ఇదొక చారిత్రక దినం. గతంలో మనం వ్యవసాయ, పారిశ్రామిక విప్లవాలను అందిపుచ్చుకోలేకపోయాం. కానీ, కమ్యూనికేషన్, ఐటీ విప్లవంలో వేగంగా అడుగులు వేశాం. ఇప్పుడు ప్రపంచం ముందున్న క్వాంటమ్ విప్లవంలో మనం అనుసరించడం కాదు, ఏకంగా నాయకత్వం వహించబోతున్నాం. ఆ మహాయజ్ఞానికి అమరావతి నుంచే పునాది వేస్తున్నాం" మిగతా.. 2లో

### సోషల్ మీడియాలో విద్యార్థుల గోడు...

## కదిలిపోయిన పవన్ కల్యాణ్

### గజ్జలవారిపల్లికి రూ.86 లక్షలతో తక్షణమే రోడ్డు మంజూరు

- బురద రోడ్డుపై విద్యార్థుల ఆవేదన.. సోషల్ మీడియాలో వీడియో
- వీడియో చూసి చలించిపోయిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- కూటమి ప్రభుత్వంలో ఉదయగిరిలో రూ.55 కోట్ల రోడ్ల పనులు
- ఈ రోడ్డు మంజూరుతో విద్యార్థులు, రైతుల కష్టాలకు తెర




అమరావతి: "పవన్ సర్.. రోజూ బురదలో నడుస్తూ స్కూలుకు వెళ్లలేకపోతున్నాం. దయచేసి మా ఊరికి రోడ్డు వేయండి" అంటూ విద్యార్థులు చేసిన విన్నపం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కదిలించింది. సామాజిక మాధ్యమాల్లోని ఒక వీడియోలో విద్యార్థులు పడుతున్న వేదనను చూసి చలించిపోయిన ఆయన, తక్షణమే మిగతా.. 2లో

### భారత వ్యాక్సిన్లు రాకపోవడం మా ఆర్థిక వ్యవస్థకు
## భారంగా మారింది: పాకిస్థాన్ మంత్రి

ఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ నుంచి అందుబాటు ధరల్లో లభించే వ్యాక్సిన్ల సరఫరా నిలిచిపోవడం పాకిస్థాన్‌కు ఆర్థికంగా భారంగా మారిందని ఆ దేశ ఆరోగ్య మంత్రి ముస్తఫా కమల్ వెల్లడించారు. భారత వ్యాక్సిన్లు గత ఏడాది నుంచి రావడం లేదని అన్నారు. వీటి దిగుమతి కోసం వందల మిలియన్ డాలర్లు ఖర్చవుతోందని, ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు పెను భారంగా మారిందన్నారు. ప్రస్తుతం ప్రతి సంవత్సరం 400 మిలియన్ డాలర్లతో వ్యాక్సిన్లను దిగుమతి చేసుకుంటున్నామని, వీటిలో 49 శాతం ఖర్చులను 'గావీ' (గ్లోబల్ అలయన్స్ ఫర్ వ్యాక్సిన్ అండ్ ఇమ్యునైజేషన్) ద్వారా పని చేసే అంతర్జాతీయ సంస్థలు, మిగతా 51 శాతం ప్రభుత్వం భరిస్తోందని వెల్లడించారు. స్థానికంగా వ్యాక్సిన్ ఉత్పత్తి ప్రారంభించకపోతే 2031 నాటికి దిగుమతి కోసం రూ.10 వేల కోట్ల వరకు ఖర్చు పెట్టాల్సి ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. అప్పటికి వ్యాక్సిన్ల సరఫరాకు అంతర్జాతీయ సహకారం ముగిసిపోతుందని అన్నారు. అత్యంత పేద దేశాల్లోని పిల్లలకు వ్యాక్సిన్ అందించడానికి 'గావీ' పనిచేస్తుంది. 'గావీ' సాయంతో పాకిస్థాన్ అత్యంత చౌకగా టీకాలను సేకరించేది. వీటిలో ఎక్కువగా భారత్ నుంచే వస్తాయని, అవి అందుబాటు ధరల్లో ఉంటాయని పాకిస్థాన్ మంత్రి వెల్లడించారు. కరోనా సమయంలో లక్షలాది కొవిడ్ వ్యాక్సిన్లను భారత్ నుంచి సేకరించడానికి 'గావీ' సహాయం చేసిందని అన్నారు. పాకిస్థాన్ ప్రభుత్వం ప్రస్తుతం పౌరులకు 13 రకాల వ్యాక్సిన్లను ఉచితంగా అందిస్తోంది. అయితే ఏ వ్యాక్సిన్‌ను కూడా స్థానికంగా ఉత్పత్తి చేయడం లేదు. 24 కోట్ల జనాభాతో ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన ఐదో దేశంగా పాకిస్థాన్ ఉంది. ప్రతి సంవత్సరం 62 లక్షల జననాలు నమోదవుతుండటంతో వ్యాక్సిన్లకు డిమాండ్ పెరిగింది.

### కాంగ్రెస్ వచ్చాక భూముల ధరలు
## పాతాళానికి పడిపోయాయి: హరీశ్‌రావు

గజ్వేల్ : కేసీఆర్ పాలన వల్లే తెలంగాణ రాష్ట్రంలో భూముల ధరలు పెరిగాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక భూముల ధరల పాతాళానికి పడిపోయాయని విమర్శించారు. గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో హరీశ్ రావు పాల్గొన్నారు. "ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదు. కేసీఆర్ తీసుకువచ్చిన ఎన్నో మంచి పథకాలను బంద్ చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు యూరియా దొరకని పరిస్థితి. కాళేశ్వరం ప్రాజెక్టుతోనే మెదక్ జిల్లాకు నీరు అందుతోంది" అని అన్నారు.

బీఆర్ఎస్-కాంగ్రెస్ వర్గీయుల ఘర్షణ

హరీశ్‌రావు ప్రచారానికి రాక ముందే గజ్వేల్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గీయుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఇరు వర్గాలు పరస్పరం దాడులు చేసుకున్నాయి. పోలీసులు ఇరువర్గాల కార్యకర్తలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.

### ఎలాన్ మస్క్ స్పేస్‌ఎక్స్‌లో చైనా పెట్టుబడులు..
## అమెరికా భద్రతకు ముప్పంటూ సెనేటర్ల ఆందోళన

ఢిల్లీ: బిలియనీర్ ఎలాన్ మస్క్ నేతృత్వంలోని ఏరోస్పేస్ సంస్థ 'స్పేస్‌ఎక్స్' వ్యవహారంపై సమీక్ష జరపాలని ఇద్దరు అమెరికన్ డెమొక్రటిక్ సెనేటర్లు డిమాండ్ చేశారు. ఈ సంస్థలో చైనాకు చెందిన పెట్టుబడిదారులు రహస్యంగా వాటాలు కొనుగోలు చేశారని, ఇది అమెరికా జాతీయ భద్రతకు పెను ముప్పుగా పరిణమించే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు రక్షణ శాఖ కార్యదర్శి పీట్ హెగ్సెత్‌కు వారు లేఖ రాశారు. మసాచుసెట్స్ సెనేటర్ ఎలిజబెత్ వారెన్, న్యూజెర్సీ సెనేటర్ ఆండీ కిమ్.. రక్షణ శాఖకు రాసిన లేఖలో ఈ ఆందోళనలను ప్రస్తావించారు. స్పేస్‌ఎక్స్ రక్షణ శాఖకు ఒక ప్రధాన కాంట్రాక్టర్‌గా ఉందని గుర్తుచేశారు. ఇటీవల బయటపడిన కోర్టు రికార్డులు, మార్చిలో వచ్చిన ఒక ప్రోపబ్లికా పరిశోధనాత్మక కథనాన్ని వారు తమ లేఖలో ఉటంకించారు. ఆఫ్‌షోర్ ఖాతాల ద్వారా స్పేస్‌ఎక్స్‌లో చైనా పెట్టుబడిదారులకు వాటాలు కొనుగోలు చేసేందుకు అవకాశం కల్పిస్తున్నారని ఈ నివేదికలు ఆరోపిస్తున్నాయి. "వ్యూహాత్మక రంగాల్లో ప్రత్యర్థి దేశాల నుంచి వచ్చే విదేశీ పెట్టుబడుల విషయంలో ప్రభుత్వ విధానాలకు ఇది విరుద్ధం. కీలకమైన సైనిక, నిఘా, పౌర మౌలిక సదుపాయాలను ఇది ప్రమాదంలో పడేస్తుంది" అని సెనేటర్లు పేర్కొన్నారు. రక్షణ శాఖతో స్పేస్‌ఎక్స్‌కు 5.9 బిలియన్ డాలర్ల లాంచ్ సర్వీస్ కాంట్రాక్టుతో సహా బిలియన్ల డాలర్ల విలువైన ఒప్పందాలున్నాయి. "మన జాతీయ భద్రతా వ్యవస్థకు మూలస్తంభంగా ఉన్న స్పేస్‌ఎక్స్ లాంటి సంస్థపై చైనా వంటి ప్రత్యర్థి దేశం పెత్తనం చెలాయించగలిగే అవకాశం ఉండడం ప్రమాదకరం" అని వారు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కంపెనీకి సంబంధించిన రహస్య సమాచారాన్ని చైనా పెట్టుబడిదారులు తెలుసుకుని, అమెరికా జాతీయ భద్రతను దెబ్బతీసే ప్రమాదం ఉందని సెనేటర్లు హెచ్చరించారు. స్పేస్‌ఎక్స్‌లో చైనా ప్రభావంపై తాము లేవనెత్తిన ప్రశ్నలకు, ఈ భద్రతాపరమైన ఆందోళనలను పరిష్కరించడానికి డీఓడీ ఎలాంటి చర్యలు తీసుకోబోతోందో ఫిబ్రవరి 18లోగా తెలియజేయాలని వారు తమ లేఖలో కోరారు.

## సీఎం పదవిపై డీకే నిర్వేదం

కర్ణాటక : కర్ణాటక ఉప ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత డీకే శివకుమార్ తాజాగా సీఎం పదవిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి పదవిని డీకే ఆశిస్తున్న విషయం బహిరంగ రహస్యమే. గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ అధిష్ఠానం ఆయననే ముఖ్యమంత్రి సీట్లో కూర్చోబెడుతుందని అంతా భావించారు. అయితే, సీఎం సీటు కోసం పోటీపడ్డ సిద్ధరామయ్య వైపే కాంగ్రెస్ హైకమాండ్ మొగ్గుచూపింది. డీకే, సిద్ధరామయ్యలతో చర్చలు జరిపి వివాదం రేగకుండా సర్దిచెప్పింది. అప్పట్లో సీఎం సీటును డీకే, సిద్ధూ చెరో రెండున్నర సంవత్సరాలు పంచుకుంటారని, తొలుత సీఎం కుర్చీలో కూర్చున్న సిద్ధరామయ్య ఆ తర్వాత డీకేకు అవకాశం ఇస్తారని ప్రచారం జరిగింది. ఇటీవల ఈ గడువు ముగియడంతో సీఎం మార్పుపై ఊహాగానాలు వెలువడ్డాయి. అయితే, హైకమాండ్ మాత్రం సిద్ధూను కొనసాగిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా డీకే శివకుమార్ స్పందించారు. శనివారం ఆయన మీడియా ముందు నిర్వేదం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సీట్లో తాను ఎప్పుడు కూర్చుంటానో కాలమే చెబుతుందని డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి మార్పుపై మీడియా అడిగిన ప్రశ్నలకు జవాబిస్తూ.. సీఎం మార్పు విషయంలో తామంతా హైకమాండ్ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని డీకే స్పష్టం చేశారు.

## చంద్రబాబు, జగన్ ఇద్దరూ రాయలసీమ ద్రోహులే: షర్మిల

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్ ఇద్దరూ రాయలసీమ ద్రోహులేనని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. స్వప్రయోజనాల కోసం సీమ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టి ఇద్దరూ నాటకాలు ఆడారని ఆమె ఆరోపించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు విషయంలో ఇద్దరూ నేతల వైఖరిని ఆమె తప్పుబట్టారు. వైసీపీ ప్రభుత్వంపై షర్మిల తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. "గత ఐదేళ్ల పాలనలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అంశంలో నిర్లక్ష్యం వహించారు వైసీపీ, ఇప్పుడు ఓటమి తర్వాత ఉద్యమాలు చేయడం సిగ్గుచేటు" అని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎన్జీటీ వద్ద బలమైన వాదనలు వినిపించకుండా, కేంద్రం నుంచి అనుమతులు తీసుకురాకుండా ఇప్పుడు ఆందోళనలు ఎందుకని ప్రశ్నించారు. "ఐదేళ్లు ప్రధాని మోదీకి దత్తపుత్రుడిగా ఉన్న జగన్ అప్పుడు సీమ ప్రాజెక్టులను ఎందుకు గుర్తుకురాలేదా?" అని నిలదీశారు. జలయజ్ఞం ప్రాజెక్టులను 6 నెలల్లో పూర్తి చేస్తామని మాయమాటలు చెప్పి, సీమ ప్రాజెక్టుల వైపు కన్నెత్తి కూడా చూడలేదని ఆమె విమర్శించారు. మరోవైపు, ముఖ్యమంత్రి చంద్రబాబు సంగమేశ్వరం వద్ద కాకుండా ముచ్చుమర్రి వద్ద ప్రాజెక్టు కడతామని చెప్పడాన్ని ఆమె తప్పుబట్టారు. "ఎవరిని మోసం చేయడానికి ఇద్దరూ కలిసి ఈ నాటకాలు ఆడుతున్నారు? మోదీ దగ్గర సాగిలపడి సీమకు అన్యాయం చేస్తారా?" అని ఆమె తీవ్రంగా ప్రశ్నించారు. ఇద్దరు నేతలు తమ వైఖరిని మార్చుకోవాలని, సీమ ప్రయోజనాలను కాపాడాలని ఆమె డిమాండ్ చేశారు.

## టెక్ ప్రపంచంలో ఏపీ చారిత్రక అడుగు

ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతిక విప్లవానికి నాంది పలుకుతూ, రాజధాని అమరావతిలో ప్రపంచ స్థాయి టెక్నాలజీ హబ్ నిర్మాణానికి తొలి అడుగు పడింది. తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలో 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ కలిసి శంకుస్థాపన చేశారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం 50 ఎకరాల భూమిని కేటాయించింది. ఇందులో భాగంగా, భారతదేశంలోనే తొలి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను నెలకొల్పనున్నారు. ఈ ప్రాజెక్టులో ఐబీఎం, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థలు భాగస్వాములుగా వ్యవహరించనున్నాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, "1990లలో భారతదేశాన్ని ఐటీ లీడర్‌గా నిలబెట్టడంలో ముందున్నట్లే, ఇప్పుడు అమరావతి నుంచి దేశాన్ని క్వాంటమ్ లీడర్‌గా నిలబెట్టేందుకు సిద్ధంగా ఉన్నాం" అని అన్నారు. బోస్టన్, సింగపూర్, షాంఘై వంటి గ్లోబల్ క్వాంటమ్ కేంద్రాల సరసన అమరావతిని నిలపాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. క్వాంటమ్ కంప్యూటింగ్, ఏఐ, సైబర్ సెక్యూరిటీ, రక్షణ, వైద్యం, ఆర్థిక రంగాల్లో పరిశోధనలకు, ఆవిష్కరణలకు ఈ వ్యాలీ కేంద్రంగా మారనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 88,000 ఉద్యోగాలు సృష్టించబడతాయని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం, ఈ ఏడాది ఆగస్టు నాటికి భవన నిర్మాణం పూర్తి చేసి, డిసెంబరు నాటికి క్వాంటమ్ కంప్యూటర్‌ను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

### ఫోరెన్సిక్ ల్యాబ్ లో అగ్నిప్రమాదంపై
## కేటీఆర్ అనుమానాలు

మొదటి పేజీ తరువాయి

ల్యాబ్ మొత్తం కాలిపోయిందని, ఏయే ఆధారాలు నాశనం చేశారు అంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ప్రశ్నించారు. ప్రమాద వివరాల్లోకి వెళితే.. ల్యాబ్ లోని తొలి అంతస్తులో ఉన్న కంప్యూటర్ ల్యాబ్ లో తొలుత మంటలు చెలరేగాయి. నిమిషాల వ్యవధిలోనే భవనంలోని ఇతర ప్రాంతాలకు మంటలు వ్యాపించాయి. అగ్నిప్రమాదం కారణంగా ల్యాబ్ లోని కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయి. కార్యాలయ సిబ్బంది ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఐదు ఫైరింజన్లతో అక్కడకు చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం చోటుచేసుకుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. కీలకమైన కేసులు, ఫోరెన్సిక్ ఆధారాలకు సంబంధించిన డాక్యుమెంట్లు దెబ్బతిన్నాయా? అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు.

### కాంగ్రెస్‌ను ఓడించేందుకు
## భాజపా, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం

మొదటి పేజీ తరువాయి

రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నాం. అప్పులున్నా.. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. ఎన్నికల్లో నిలబడి కొట్లాడాలి కానీ, చీకటి ఒప్పందాలు చేసుకొని ఫెవికాల్ బంధంతో భాజపా, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్‌ను ఓడించాలని కుట్రలు చేస్తున్నాయి. బీఆర్ఎస్‌ను ప్రజలు బొందపెట్టారు. కాంగ్రెస్‌తో పోరాడటం మావల్ల కాదని భాజపాతో బీఆర్ఎస్ కలిసిపోయింది. భాజపా అభ్యర్థుల బీఫామ్‌లు బీఆర్ఎస్ పార్టీలో ఇచ్చే దుస్థితి ఏర్పడింది. స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు బీఆర్ఎస్, భాజపా ప్రయత్నించలేదు. ప్రధాని మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. పెళ్లి పెద్దను చూసి పిల్లను ఇస్తే.. పిల్లగాడు పనికి రాకపోతే ఏం చేయాలి?మోదీని చూసి ఓటేస్తే.. గల్లీ భాజపా నేతలు పనిచేయకపోతే మోదీని అడగలేము కదా? పదేళ్లలో సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్, భాజపా నేతలు వంగి వంగి దండాలు పెట్టాల్సిన పరిస్థితి ఉండేది కాదు. అడగకుండానే ప్రజలు ఓటేసేవారు. ఓట్లు కావాలి కానీ, ప్రజల సమస్యలను ఏనాడైనా పట్టించుకున్నారా? ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు కోసం రూ.38వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారు. తెలంగాణ ఉద్యమ నాయకుడినని చెప్పుకొని కేసీఆర్.. రంగారెడ్డి జిల్లాలకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. మూడేళ్లలో కూలేశ్వరం అయ్యింది. కాళేశ్వరం వల్ల కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు వచ్చాయి. గోదావరి జలాల ముసుగులో రూ.వేల కోట్లు కొల్లగొట్టి ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారు. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవెళ్ల ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యత మాది" అని సీఎం హామీ ఇచ్చారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి శ్రీధర్‌బాబు స్థానిక నేతలు సభలో పాల్గొన్నారు.

### క్వాంటమ్ విప్లవానికి మనదే నాయకత్వం..
## ఇది చారిత్రక ఘట్టం

మొదటి పేజీ తరువాయి

అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి భవిష్యత్తును, తద్వారా దేశ సాంకేతిక ప్రగతిని నిర్దేశించే 'క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి శనివారం కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు తన దార్శనికతను, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు. ఆనాటి రోజులను గుర్తు చేసుకున్న చంద్రబాబు, "1995లో నేను ముఖ్యమంత్రి అయినప్పుడు బిల్ గేట్స్ ఇంటర్నెట్‌ను ఆవిష్కరించారు. అప్పుడు దాని ప్రాముఖ్యతను గుర్తించి రాష్ట్రాన్ని ఆ దిశగా నడిపించా. మాజీ ప్రధాని వాజ్‌పేయి గారు టెలికమ్యూనికేషన్ రంగంలో సంస్కరణలు తీసుకురావడం, నేను హైటెక్ సిటీని ప్రారంభించడం దేశ ఐటీ రంగంలో గేమ్ ఛేంజర్‌గా నిలిచాయి. ఆనాడు వాజ్‌పేయి గారు హైటెక్ సిటీని ప్రారంభిస్తే, నేడు క్వాంటమ్ వ్యాలీకి ఇక్కడ పునాది పడింది. ఇది దేశానికే మరో గేమ్ ఛేంజర్ అవుతుంది. ఈ చరిత్రలో మనమందరం భాగస్వాములం" అని ఉద్వేగంగా ప్రసంగించారు. తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలో ప్రభుత్వం కేటాయించిన 50 ఎకరాల విస్తీర్ణంలో ఈ క్వాంటమ్ వ్యాలీ రూపుదిద్దుకోనుంది. ఇది కేవలం ఒక భవనం కాదు, క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, రక్షణ, ఆరోగ్యం, ఆర్థిక రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్రంగా మారనుంది. వచ్చే 40 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు సీఎం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థల ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ, "భారతదేశంలోనే తొలి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతికి తీసుకురావాలి. ఒకటి రెండు నెలల్లో ఒప్పందాలు పూర్తిచేసి, ఈ ఏడాది చివరికల్లా తొలి క్వాంటమ్ కంప్యూటర్‌ను ఇక్కడ ఏర్పాటు చేయాలి. ఏప్రిల్ 14 నాటికి మరో రెండు క్వాంటమ్ సెంటర్లను కూడా ప్రారంభిస్తాం" అని లక్ష్యాలను నిర్దేశించారు. 2030 నాటికి రాష్ట్రంలో 2.5 లక్షల మంది క్వాంటమ్ నిపుణులను తయారు చేయాలనే బృహత్ ప్రణాళికను ఆయన వివరించారు. అమరావతిని ప్రపంచ పటంలో నిలపాలన్న తన సంకల్పానికి బలం చేకూరుస్తూ, మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఈ నెల 16న అమరావతికి రానున్నట్లు చంద్రబాబు ప్రకటించడం సభలో హర్షాతిరేకాలు రేపింది. దేశంలోని ఐటీ నిపుణుల్లో 35 శాతం మంది తెలుగువారేనని గుర్తు చేస్తూ, వారి ప్రతిభను రాష్ట్ర భవిష్యత్తు కోసం వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, మంత్రులు నారాయణ, కందుల దుర్గేశ్, ఐఐటీ, టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ సంస్థల ఉన్నతాధికారులు, విద్యావేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ శంకుస్థాపన, ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్ సాంకేతిక హబ్‌గా మార్చే ప్రయాణంలో ఒక మైలురాయిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు.

### సోషల్ మీడియాలో విద్యార్థుల గోడు...
## కదిలిపోయిన పవన్ కల్యాణ్

మొదటి పేజీ తరువాయి

తక్షణమే స్పందించి గంటల వ్యవధిలోనే రోడ్డు నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, కొండాపురం మండల పరిధిలోని గజ్జలవారిపల్లి గ్రామ విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు సరైన రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే ఆ దారి బురదమయంగా మారి నరకాన్ని తలపిస్తోంది. తమ గోడును ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో, వారు తమ కష్టాలను వివరిస్తూ ఒక వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. శుక్రవారం ఈ వీడియో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి వచ్చింది. విద్యార్థుల ఆవేదనను చూసిన ఆయన వెంటనే నెల్లూరు జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన అంచనాలను వెంటనే రూపొందించి, పనులు ప్రారంభించాలని ఆదేశించారు. పవన్ కల్యాణ్ ఆదేశాలతో అధికారులు వెంటనే స్పందించి 1.6 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ. 86 లక్షలతో అంచనాలు సిద్ధం చేసి, పరిపాలనా అనుమతులు మంజూరు చేశారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే గజ్జలవారిపల్లి విద్యార్థులకే కాకుండా, పొలాలకు వెళ్లే రైతులకు కూడా ఏళ్లనాటి కష్టాలు తీరనున్నాయి. ఇదిలా ఉండగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉదయగిరి నియోజకవర్గంలో ఇప్పటికే 'పల్లెపండగ 1.0, 2.0', సాస్కీ నిధులతో కలిపి సుమారు రూ. 55 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ ప్రాజెక్టుల కింద మొత్తం 641 రోడ్ల నిర్మాణం జరుగుతోంది. వీటికి అదనంగా, తాజాగా విద్యార్థుల అభ్యర్థన మేరకు గజ్జలవారిపల్లి రోడ్డును ప్రత్యేకంగా మంజూరు చేయడం గమనార్హం.

## నమ్మకమే మనకు అతి పెద్ద కరెన్సీ

మొదటి పేజీ తరువాయి

భారత సంతతిని ఉద్దేశించి ప్రసంగించారు. యూకే, యూఏఈ, ఆస్ట్రేలియా, అమెరికా వంటి దేశాలు భారత్‌తో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాయని, ఇది మన దేశంపై ప్రపంచానికి ఉన్న నమ్మకాన్ని సూచిస్తోందని తెలిపారు. ఈ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీకి మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం విమానాశ్రయంలోనే సాదర స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు నేతలు ఒకే కారులో కార్యక్రమ వేదికకు చేరుకోవడం విశేషం. భారత్-మలేషియా సంబంధాలకు 'ఇంపాక్ట్' అనే పదం మార్గనిర్దేశం చేస్తుందని మోదీ తెలిపారు. భారత్ విజయం మలేషియాకు, ఆసియాకు కూడా విజయమని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద భారత సంతతి మలేషియాలో ఉందని, వారు ఇరు దేశాల మధ్య బలమైన వారధిగా నిలుస్తున్నారని మోదీ ప్రశంసించారు. మలేషియాలోని 500కి పైగా పాఠశాలల్లో భారతీయ భాషలను బోధిస్తున్న విషయాన్ని తాను 'మన్ కీ బాత్' కార్యక్రమంలో పంచుకున్నట్లు గుర్తుచేశారు. శతాబ్దాలుగా భారతీయ సంప్రదాయాలను కాపాడుతున్న తీరు అద్భుతమని కొనియాడారు. ముఖ్యంగా, తమిళ సమాజం శతాబ్దాలుగా ఇక్కడ సేవలు అందిస్తోందని చెబుతూ, మలయా యూనివర్సిటీలో తిరువళ్లువార్ చైర్‌ను ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. ఈ వారసత్వాన్ని మరింత బలోపేతం చేసేందుకు త్వరలో తిరువళ్లువర్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మలేషియాలోని భారతీయులంతా తమ మిత్రులతో కలిసి 'ఇన్‌క్రెడిబుల్ ఇండియా'ను సందర్శించాలని మోదీ ఆహ్వానించారు.

## కాంగ్రెస్, భారాస తోడు దొంగలు

మొదటి పేజీ తరువాయి

"ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ పార్టీ 4 శాతం ముస్లిం రిజర్వేషన్లను ప్రవేశపెట్టిన సందర్భంలో హైకోర్టు వాటిని రెండుసార్లు కొట్టివేసింది. కాంగ్రెస్ సుప్రీంకోర్టుకు వెళ్లి స్టే పొంది అమలు చేస్తోంది. కులసర్వే ముసుగులో కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ఒక సర్వే నిర్వహించి రాష్ట్రంలో బీసీ జనాభాను పెద్దమొత్తంలో తగ్గించడానికి ప్రయత్నించింది. తెలంగాణ జనాభాలో నిజమైన బీసీలు 46 శాతం ఉన్నారు. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ 10శాతం ముస్లింలనూ బీసీలలో చేర్చి రాష్ట్ర జనాభాలో బీసీలు 56 శాతంగా పేర్కొంది. బీసీలు, ముస్లింలకు కలిపి వారు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు కేటాయించారు. దీంతో బీసీలకు ప్రస్తుతం ఉన్న 34% కోటా 32 శాతానికి తగ్గుతుంది. ఇప్పుడు మత ప్రాతిపదికన 4శాతం రిజర్వేషన్లు కల్పించి, అదనంగా 10 శాతం జోడించి, కాంగ్రెస్ ముస్లింలను బీసీ వర్గాలలోకి అక్రమంగా చొప్పించడానికి ప్రయత్నిస్తోంది. దీనివల్ల అర్హులైన బీసీలకు నష్టం వాటిల్లుతుంది. బీసీలు తమ ఓట్లతోనే కాంగ్రెస్‌కు గుణపాఠం చెబుతారు" అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

కాంగ్రెస్, భారాస తోడు దొంగలు

రాష్ట్రంలో భారాస కేసీఆర్ కుటుంబ పాలన సాగిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం సోనియా కుటుంబ పాలన సాగిస్తోందని.. ఈ రెండు పార్టీలు తోడు దొంగలని కిషన్‌రెడ్డి విమర్శించారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్లులో భాజపా నేత, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి, కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి రోడ్‌షోలో పాల్గొన్నారు. అనంతరం సభలో మాట్లాడారు. కేసీఆర్‌ను ఫాంహౌస్‌కు పంపినట్లే హామీలు నెరవేర్చని కాంగ్రెస్ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు.

### శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు...
## సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

శ్రీశైలం: ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలంలో ఈ నెల 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానం అందింది. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆలయ బోర్డు ఛైర్మన్ రమేశ్ నాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు నేడు అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా వారు సీఎం చంద్రబాబుకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికతో పాటు స్వామివారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ పండితులు వేదమంత్రాలతో ఆయనకు ఆశీర్వచనం అందించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల గురించి ఎమ్మెల్యే, ఆలయ బోర్డు సభ్యులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన సీఎం, ఉత్సవాలకు వచ్చే భక్తులకు అవసరమైన సౌకర్యాలు, భద్రత, రవాణా ఏర్పాట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఇదే క్రమంలో, నంద్యాల జిల్లాలోని మహానంది క్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు కూడా హాజరుకావాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి సీఎం చంద్రబాబును ఆహ్వానించారు.

### కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటామంటే..
## రేవంత్‌రెడ్డిని అడ్డుకున్నదెవరు?

హైదరాబాద్: మాజీ సీఎం కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటామంటే.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎవరు అడ్డుకున్నారో చెప్పాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చర్యలు తీసుకోవాల్సింది సీఎం కాదా? ప్రశ్నించారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రికి చేతగాక.. బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ తమకు అవసరం అని చెప్పుకోవాలి కానీ.. కిషన్ రెడ్డి మీదనో, కేంద్ర ప్రభుత్వం మీదనో నిందలు వేయొద్దని హితవు పలికారు. కిషన్‌రెడ్డిని అడ్డుపెట్టి సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కువ రోజులు తప్పించుకోలేరన్నారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలని ఏ ఒక్క రోజైనా రాహుల్‌గాంధీ.. రేవంత్ రెడ్డిని ఆదేశించారా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌పై చర్యలకు రాహుల్ గాంధీ అడ్డుపడకుంటే తక్షణమే చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని అడ్డుకోవడం కోసం సోనియా కుటుంబం, కేసీఆర్ కుటుంబం ఏకమయ్యాయని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. బీఆర్ఎస్, కాంగ్రెస్.. ఎవరు అధికారంలో ఉంటే వారు మజ్లిస్‌ను ప్రసన్నం చేసుకుంటున్నారని ఆరోపించారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## అమరావతి క్వాంటమ్ వ్యాలీ.. దేశానికి గేమ్ ఛేంజర్

అమరావతి: అమరావతి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్ కానుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీ భవన నిర్మాణానికి కేంద్రమంత్రి జితేంద్రసింగ్‌తో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడారు. "రాష్ట్ర భవిష్యత్తు అంతా విద్యార్థులపైనే ఆధారపడి ఉంది. అందుకే నా ఆశన్నీ వారిపైనే. చరిత్ర రాయాలన్నా, దాన్ని తిరగరాయాలన్నా యువతకే సాధ్యం. మన యువత సాంకేతిక రంగంలో క్వాంటమ్ వేగంతో దూసుకెళ్తోంది. క్వాంటమ్ ప్రాజెక్టుకు ఇప్పుడే శంకుస్థాపన చేసుకున్నాం. భవిష్యత్తులో ఇక్కడి నుంచే ఉత్పత్తి, సరఫరా చేస్తాం. హైటెక్ సిటీ.. హైదరాబాద్‌కు గేమ్ ఛేంజర్‌గా మారింది. కానీ, ఈ క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్ కానుంది. ప్రపంచానికి సరికొత్త ఆవిష్కరణలు అందించే అవకాశాలు ఇక్కడే ఉన్నాయి. వచ్చే 40 ఏళ్ల అవసరాలు దృష్టిలో పెట్టుకుని ఇవన్నీ చేపట్టాం. రైతుల భూ త్యాగంతో నిర్మితమవుతున్న రాజధాని అమరావతి ప్రపంచానికి ఓ నమూనా. ప్రజలు మరో 30-4౦ఏళ్లు అదనంగా బతికేలా గ్రీన్ ఫీల్డ్ రాజధానిగా అమరావతి రూపుదిద్దుకుంటోంది. సాంకేతికత గొప్పతనాన్ని అందిపుచ్చుకునే ప్రధాని మనకు ఉండటం అదృష్టం. కుప్పంలో ఏడో తరగతి విద్యార్థి ఏఐని అందిపుచ్చుకుని అద్భుతాలు సృష్టించాడు. రాష్ట్రంలోని 50లక్షల మంది యువత ఏఐ నేర్చుకుని అద్భుతాలు సృష్టించాలి. డ్రోన్ సిటీ, ఏరో స్పేస్, మెడ్ టెక్, స్పేస్ సిటీ లాంటివి రాష్ట్రంలో అందుబాటులో తెస్తున్నాం. అవకాశాలను అందిపుచ్చుకునేలా రాష్ట్రంలో అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయి. భారత దేశపు క్వాంటమ్ భవిష్యత్తు కేంద్రంగా అమరావతి నిలవనుండటం చరిత్రాత్మకం. దేశానికి సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. క్వాంటమ్ మిషన్ కార్యకలాపాలు ఏపీ నుంచే ప్రారంభం కావాలని కోరా. టీసీఎస్, ఐబీఎం, ఎల్‌అండ్‌టీ ప్రతినిధులతో మాట్లాడా. ఒకట్రెండు నెలల్లోనే ఒప్పందాలు పూర్తి కావాలని కంపెనీలను కోరా. ఈ ఏడాది చివరి నాటికి మొదటి క్వాంటమ్ కంప్యూటర్ రావాలని చెప్పా. ఏప్రిల్ 14న ఇక్కడ మరో రెండు క్వాంటమ్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. 2030లోగా 2.5 లక్షల మంది క్వాంటమ్ నిపుణులు కావాలి. దేశంలోని వందమంది ఐటీ నిపుణుల్లో 35శాతం మంది తెలుగువాళ్లే. క్వాంటమ్ కంప్యూటింగ్, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలు ఏపీకి గేమ్ ఛేంజర్లు. క్వాంటమ్ వ్యాలీకి శంకుస్థాపన చేసిన ఈరోజు చరిత్రలో నిలిచిపోతుంది. అమరావతి కూడా జితేంద్రసింగ్‌ను ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది. ఐటీశాఖను మంత్రి లోకేశ్ సమర్థంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 16న బిల్‌గేట్స్ అమరావతికి వస్తున్నారు" అని సీఎం తెలిపారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్రమంత్రులు నారా లోకేశ్, నారాయణ, కందుల దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు.

### భారత సంతతి కమ్యూనిటీ ఉన్న
## రెండో అతిపెద్ద దేశం మలేషియా: మోదీ

ఢిల్లీ: భారత సంతతి కమ్యూనిటీ ఉన్న రెండో అతిపెద్ద దేశం మలేషియా అని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఇరు దేశాలను కలిపే అంశాలు చాలా ఉన్నాయని పేర్కొన్నారు. రెండురోజుల పర్యటనలో భాగంగా మలేషియా వెళ్లిన ప్రధానికి రాజధాని నగరం కౌలాలంపూర్‌లో ఘన స్వాగతం లభించింది. ఆ దేశ ప్రధాని అన్వర్ ఇబ్రహీం ఆహ్వానం మేరకు ఈ పర్యటన కొనసాగుతోంది. ఇద్దరూ కలిసి ఒకే కారులో కమ్యూనిటీ ప్రోగ్రామ్ నిర్వహించిన వేదిక వద్దకు చేరుకున్నారు. సెలామత్ దటాంగ్ మోదీజీ (మోదీజీకి స్వాగతం) అంటూ ప్రవాస భారతీయులు మన ప్రధానిని ఆహ్వానించారు. "రోటీ కనై-మలబార్ పరోటా, కొబ్బరి, సుగంధ ద్రవ్యాలు, తెహ్ టారిక్.. మనం కొచ్చిలో ఉన్నా, కౌలాలంపూర్‌లో ఉన్నా వీటి రుచులు ఇరు దేశాల ప్రజలకు సుపరిచితమే. మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, నేను ఎప్పటినుంచో స్నేహితులం. ఆయన ప్రధాని కాకముందునుంచే పరిచయం ఉంది" అని అన్నారు. ఆయన మంచి సింగర్ అని గుర్తుచేశారు. ఇటీవల ఆయన పాడిన ఓ భారతీయ పాట వీడియో వైరల్ అయింది. దానిని ఉద్దేశించి సరదాగా స్పందించారు. ఆయనకు ప్రముఖ తమిళనటుడు ఎంజీఆర్ పాటలు ఇష్టమని వెల్లడించారు. "2026లో ఇది నా తొలి విదేశీ పర్యటన. మీరంతా సంక్రాంతి పండగ చేసుకున్నారని అనుకుంటున్నాను. తమిళ సంతతికి చెందిన వారు ఇక్కడ శతాబ్దాలుగా నివసిస్తున్నారు. వివిధ రంగాల్లో వారు సేవ చేస్తుండటం గర్వకారణం. ప్రస్తుత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్రమంత్రులు ఎస్. జైశంకర్, నిర్మలా సీతారామన్, ఎల్.మురుగన్ తమిళనాడుకు చెందినవారే" అని గుర్తుచేశారు. ప్రపంచంలోని పలు దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకున్న అంశాన్ని మోదీ ప్రస్తావించారు. గతంలో భారత్‌ను పెద్ద మార్కెట్‌గా చూసేవారని, ఇప్పుడు పెట్టుబడులు, వాణిజ్యానికి హబ్‌గా మారిందన్నారు. వృద్ధి విషయంలో భారత్‌ను విశ్వసనీయ భాగస్వామిగా చూస్తున్నారని పేర్కొన్నారు.

### ఇది ఒక భవనానికి పునాది కాదు...
## భవిష్యత్తుకు పునాది: నారా లోకేశ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో క్వాంటం వ్యాలీకి శంకుస్థాపన చేయడం కేవలం ఒక భవనానికి పునాది రాయి వేయడం కాదని, క్వాంటం టెక్నాలజీ రంగంలో భారతదేశ భవిష్యత్ నాయకత్వానికి ఇక్కడే పునాది వేస్తున్నామని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. శనివారం జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత వల్లే ఇది సాధ్యమవుతోందని కొనియాడారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు జితేంద్ర సింగ్, పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, స్టార్టప్ ప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "కొన్నేళ్ల క్రితం ప్రపంచం సాఫ్ట్‌వేర్ సేవల గురించి ఆలోచించడం మొదలుపెట్టినప్పుడు, ఒక దార్శనిక నాయకుడు 'హైదరాబాద్‌ను ప్రపంచ ఐటీ రాజధానిగా ఎందుకు మార్చకూడదు?' అని ధైర్యంగా ప్రశ్నించారు. ఆ ఒక్క ప్రశ్న చరిత్రను మార్చేసింది. మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ సంస్థలు భారత్‌కు వచ్చాయి, లక్షల ఉద్యోగాలు వచ్చాయి. ఒక నగరం రూపురేఖలే కాకుండా ప్రపంచంలో భారతదేశ స్థాయినే మార్చేసిన ఐటీ విప్లవం మొదలైంది. ఆ దార్శనిక నాయకుడే మన ముఖ్యమంత్రి చంద్రబాబు" అని వివరించారు. "ఈ రోజు, మరింత లోతైన సాంకేతికతలు, పెద్ద సవాళ్లు, గొప్ప అవకాశాలతో నిండిన కొత్త శకంలో, ఆయన మరో కీలక ప్రశ్న సంధించారు. 'భారత్ క్వాంటం విప్లవాన్ని అనుసరించడం కాదు, ఎందుకు నాయకత్వం వహించకూడదు?' అని అడిగారు. ఆ ప్రశ్నకు సమాధానమే ఈ అమరావతి క్వాంటం వ్యాలీ" అని లోకేశ్ ఉద్ఘాటించారు. ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకుంటూ, "ముఖ్యమంత్రి గారు ప్రొఫెసర్ కామకోటి గారితో సమావేశం తర్వాత నన్ను పిలిచి, క్వాంటం ఎకోసిస్టమ్‌ను సృష్టించాలని చెప్పారు. అప్పుడు నేను వెంటనే నా ఫోన్ తీసి, 'క్వాంటం కంప్యూటింగ్ అంటే ఏమిటో ఒక పేజీలో వివరించండి' అని చాట్‌జీపీటీని అడిగాను. ఆ సమాధానం చూశాక, తర్వాతి తరం టెక్నాలజీ ఎక్కడ ఉందో అర్థం చేసుకోవడంలో మన సీఎం అంత ముందున్నారన్న విషయం అర్థమైంది. ఇతరులు క్వాంటం అంటే ఏమిటో ఇంకా చర్చిస్తుంటే, ఈ మిషన్‌కు భారతదేశం ఎలా నాయకత్వం వహించాలనే దానిపై మన ముఖ్యమంత్రి అప్పుడే ప్రణాళికలు రచిస్తున్నారు. అదే ఆయన నాయకత్వ పటిమ, ముందుచూపు" అని లోకేశ్ ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న రెండు ప్రధాన బలాల గురించి లోకేశ్ వివరిస్తూ, "మొదటిది, నిరూపితమైన ట్రాక్ రికార్డ్ ఉన్న చంద్రబాబు గారి నాయకత్వం. ఇక్కడికి వచ్చే పెట్టుబడిదారులు కేవలం వాగ్దానాలు వినరు, చరిత్ర సృష్టించడం చూస్తారు. రెండవది, పనులను పూర్తి చేయడంలో మాకున్న అసమానమైన వేగం. ఇతర రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటే, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం 'డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్' ఉంది" అని అన్నారు. ఈ వేగానికి రెండు ఉదాహరణలు ఇస్తూ, "దేశంలోనే అతిపెద్ద ఎఫ్‌డీఐ అయిన 15 బిలియన్ డాలర్ల గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్టును 12 నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చాం. కేవలం ఒక నెల ఆలస్యమైనా, 13 నెలల్లోనే పూర్తి చేసి చరిత్ర సృష్టించాం. మరో రాష్ట్రంలో దశాబ్దానికి పైగా నిలిచిపోయిన ఆర్సెల్ మిట్టల్ ప్రాజెక్టును కేవలం ఏడాది వ్యవధిలోనే ఏపీలో పూర్తి చేసి చూపించాం. ఇతర చోట్ల అసాధ్యం అనిపించింది ఇక్కడ వాస్తవరూపం దాల్చింది. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ ఒకసారి కమిట్ అయితే, దార్శనికతకు వేగం తోడవుతుంది" అని వివరించారు. రాష్ట్రానికి వచ్చే ఏ ప్రాజెక్టునైనా తమ ఉమ్మడి ప్రాజెక్టుగా భావించి, అడ్డంకులు తొలగించి, అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు.

# అండగా ఉంటా అభివృద్ధి చేస్తా

జ్యేష్ఠ సత్యనారాయణ చౌదరి

19వ వార్డులో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం

పాల్గొన్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు





అశ్వారావుపేట, లోకల్ గైడ్ : అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికలలో 19వ వార్డు అభ్యర్థి జ్యేష్ఠ సత్యనారాయణ చౌదరి బుధవారం వార్డులో విస్తృతంగా పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు గారు పాల్గొని అభ్యర్థికి మద్దతుగా నిలిచారు. ప్రచారంలో భాగంగా సత్యనారాయణ చౌదరి గతంలో వార్డులో చేపట్టిన రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం మరియు వీధిదీపాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్న ఆయన, పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. స్థానిక సమస్యలపై పూర్తి అవగాహనతో, ప్రజలతో మమేకమవుతూ సాగిన ఈ ప్రచారానికి వార్డు వాసుల నుంచి మంచి స్పందన లభించింది. తమ సమస్యలను విన్నవించుకోవడమే కాకుండా, అభ్యర్థికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు కనిపించింది. తనకు అవకాశం కల్పిస్తే వార్డును అన్ని రంగాల్లో ముందంజలో ఉంచుతానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి జ్యేష్ఠ సత్యనారాయణ చౌదరితో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బండారు మహేష్, సీనియర్ నాయకులు షేక్ ముబారక్, జల్లిపల్లి దేవరాజు, బాలయ్య మరియు ఇతర కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పీఠం కోసం పొంగులేటి పగటి కలలు!

అధికార దర్పంతో గద్దెనెక్కేందుకు గుంజుకునే రాజకీయం!

అశ్వారావుపేటలో కాంగ్రెస్ నయవంచన!




అశ్వారావుపేట లోకల్ గైడ్: ఎన్నికలు రాగానే హామీల జడివాన కురిపించడం అధికారం అడ్డం పెట్టుకుని ప్రజలను మభ్యపెట్టడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్యని, అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే తాపత్రయంతో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కురిపించిన వరాల మూటలు చూస్తుంటే, అశ్వారావుపేట ప్రజలను మరోసారి మోసం చేసేందుకు స్కెచ్ వేశారని స్పష్టమవుతోందని మాజీ ఎమ్మెల్యే మచ్చా నాగేశ్వరరావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా అశ్వారావుపేట ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రెవిన్యూ శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యలపై వారు ప్రతి వ్యాఖ్యలు చేశారు. అశ్వారావుపేట మున్సిపాలిటీ నేడు ఈ స్థాయిలో ఉందంటే అది గత బీఆర్ఎస్ ప్రభుత్వ కృషి ఫలితమేనని, అప్పట్లో మంజూరైన నిధులు, చేపట్టిన అభివృద్ధి పనులను ఇప్పుడు తామే చేస్తున్నట్లు కలరింగ్ ఇస్తూ మంత్రి పొంగులేటి మాట్లాడటం హాస్యాస్పదమని, పని ఒకరిది పేరు మరొకరిది అన్న చందంగా కాంగ్రెస్ తీరు ఉందని, ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం దార్శనికతతో వేసిన పునాదులపై నేడు కాంగ్రెస్ రంగులు పులుముకుని ఓట్లు అడుగుతోందని ఎద్దేవా చేశారు. 911, 1228 వంటి సర్వే నంబర్లలో భూ సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి చెప్తున్న మాటలు వినడానికి ఇంపుగా ఉన్నా, ఆచరణలో అవి అసాధ్యమని అందరికీ తెలుసని, అటవీ, రెవెన్యూ శాఖల మధ్య ఉన్న చిక్కుముడులను విప్పకుండా కేవలం ఎన్నికల ప్రచార సభలో ప్రకటనలు చేయడం అంటే పేద రైతులకు ఆశ చూపి మోసం చేయడమేనని, దశాబ్దాలుగా లేనిది ఇప్పుడు ఎన్నికల వేళే ఈ ప్రేమ ఎందుకు పుట్టుకొచ్చిందో ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. 4 వేల కుటుంబాలకు బహుళ అంతస్తుల భవనాలంటూ మంత్రి కొత్త పల్లవి అందుకున్నారని, రాష్ట్రవ్యాప్తంగానే గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వం, అశ్వారావుపేటలో వేల ఇళ్లు కట్టిస్తుందంటే నమ్మే పరిస్థితిలో సామాన్యుడు లేడని, అంత ప్రేమ ఉంటే పేదలు కష్టపడి నిర్మించుకున్న గృహాలను రెండు సంవత్సరాల తర్వాత జెసిబి లతో పోలీసు పహారాలో నేలమట్టం ఎందుకు చేశారని వారు ప్రశ్నించారు. ఇది కేవలం ఓట్ల కోసం వేసిన గాలం మాత్రమేనని, గత పదేళ్లలో జరిగిన అభివృద్ధి కళ్లముందు కనిపిస్తుంటే, ఇప్పుడు వచ్చి గెలిపిస్తే అది చేస్తాం, ఇది చేస్తాం అని చెప్పడం వంచన కాదా? అని ప్రశ్నించారు. మున్సిపల్ పీఠాన్ని ఏ రకంగానైనా లాక్కోవాలి గుంజుకోవాలి అనే అధికార దాహంతో కాంగ్రెస్ శ్రేణులు అక్రమాలకు తెరలేపుతున్నాయని, అభివృద్ధి చేసే సత్తా లేక, గత ప్రభుత్వ పనులను తమ ఖాతాలో వేసుకుంటూ, మాయ మాటలతో ఓటర్లను ప్రలోభపెట్టాలని చూస్తున్నారు కానీ, అశ్వారావుపేట ప్రజలు చైతన్యవంతులని, చేసిన అభివృద్ధికి, చేస్తున్న మోసానికి మధ్య తేడాను వారు గమనిస్తున్నారన్నారు. అధికార పార్టీ అహంకారానికి, అబద్ధపు హామీలకు చరమగీతం పాడేందుకు పట్టణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని, నిజమైన అభివృద్ధి చేసిన వారికే పట్టం కట్టాలని, మోసపూరిత వాగ్దానాలను నమ్మవద్దని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# వంగూరి వాచకం -నవరత్నాలు



1. ధనమెంత ఉన్నా మనిషికి
బలమిచ్చేది మనోధైర్యం
విలువెంత ఉన్నా బంగారానికి
రాగి కలిస్తేనేగా దృఢత్వం.

2.ఆత్రముంటే పరుగుల గుర్రం
నిమ్మలముంటే నత్త నడక
జనుల పాలిట గడియారం
వల్లమాలిన వెటకారపు వేదిక.

3.సుస్తులు తొలగించే ఔషధం
కలిగించేది ఆనందం
ఆస్తులు అమ్మించే కౌశలం
మిగిలించేది దురంతం .

4.కనపడని కరంటే
తిప్పేది ఆపేది ఫ్యాన్ ను
కనపడని మనసే
మలిచేది తొలిచేది మ్యాన్ ని.

5.కరిగినప్పుడే కదా
కనకం అయ్యేది ఆభరణం
కాగినప్పుడే కదా
క్షీరానికి కమ్మని పరిమళం.

6.భారం మోయలేక మేఘాలు
వదిలేస్తే కురిసేది వాన నీరు
బాధ ఓపలేక హృదయాలు
ద్రవిస్తే కారేది కన్నీరు.

7.ఓటమి తరువాత
వచ్చే గెలుపుకు ఎక్కువ మెప్పు
చీకటి తరువాత
వచ్చే వెలుగుకు ఎక్కువ మెరుపు.

8.బలమైన శత్రువుతో పోరుకు
బాహువులనే నమ్ముకుంటే ఎలా భీష్ముడిని
జయించేవాడా
శిఖండి లేకుండా పార్థుడైనా.

9.నీతులు చెప్పేవాడు
గోతులు తవ్వితే ఎలా
తుదముట్టించిన వాడు
తలకొరివి పెడితే ఎలా .

వంగూరి గంగిరెడ్డి
9652286270
షాద్ నగర్

## కృతుంగ ఫైన్ డైన్ రెస్టారెంట్ మరియు అభీష్ట బ్యాంకీట్ హాల్ మన నాగోల్లో రెండవ బ్రాంచి ప్రారంభం. నల్లగొండ వాస్తవ్యులైన

యామా శ్యామ్ కుమార్ మరియు అతని స్నేహితులు కలిసి మన నాగోల్



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 07 (లోకల్ గైడ్ ప్రతినిధి)నాగోల్లో మన కృతుంగ ఫైన్ డైన్ రెస్టారెంట్ బాంక్వెట్ హాల్ 120 సీటింగ్ కెపాసిటీ కలిగిన హాల్ రెండవ బ్రాంచి ప్రారంభం చెయ్యటం జరిగింది. ఈ సందర్భంగా యామా శ్యామ్ కుమార్ మాట్లాడుతూ ఇది మాకు రెండవ బ్రాంచి మాకు కృతుంగ నుంచి అన్ని రకాల సపోర్టులు లభిస్తాయి.కృతుంగ వాళ్ళ రెసిపీ నచ్చి రెండవ బ్రాంచిగా తీసుకున్నాము మరోక బ్రాంచి ఇన్నార్ బిట్ మాల్లో ఉంది కంపెనీ గుడ్ విల్ 25సంవత్సరాల కంపెనీ సపోర్ట్ నాకు బాగా నచ్చింది మా ఫ్రెండ్ సపోర్ట్ తో రెండవ బ్రాంచి ప్రారంభించటం జరిగింది.బాంక్వెట్ హాల్ కూడా ఉంది 120 సీటింగ్ కెపాసిటీ కలిగి ఉంది అన్ని రకాల వెజ్ నాన్ వెజ్ మెను బాంక్వెట్ హాల్ అన్ని రకాలు అందుబాటులో ఉంటాయి.అన్నీ రీజనబుల్ ప్రైజ్ లలో ఉంటాయి క్వాలిటీ బాగుంటుంది.పాలెగార్ వంటకాలు కృతుంగ ఫైన్ డైన్ రెస్టారెంట్ బాంక్వెట్ హాల్ అంతే కాకుండాహైదరాబాద్లోని ప్రసిద్ధ కృతుంగ రెస్టారెంట్ అచ్చమైన రాయలసీమ రుచులకు, ముఖ్యంగా కారం మరియు మసాలాలతో కూడిన నాటుకోడి పులుసు, రాగి సంగటి మరియు వివిధ రకాల నాన్-వెజ్ వంటకాలకు ప్రసిద్ధి చెందింది. 2002లో ప్రారంభమైన ఈ రెస్టారెంట్, పాట్ బిర్యానీ, చికెన్ సోలే కబాబ్ మరియు తలకాయ మాంసం వంటి వంటకాలతో తెలుగువారికి ఇష్టమైనది ప్రసిద్ధి గాంచింది.కృతుంగ రెస్టారెంట్ ప్రత్యేక వంటకాలు రాగి సంగటి నెయ్యి మరియు నాటుకోడి పులుసుతో కలిపి తినే రుచికరమైన రాయలసీమ ప్రత్యేక వంటకం.నాటుకోడి పులుసు అచ్చమైన మసాలాలతో తయారు చేసే కారమైన పులుసు మట్టి పాత్రలో వండిన బిర్యానీ.చికెన్ సోలాయ్ కబాబ్ ఒక ప్రత్యేకమైనది మటన్ బిర్యాని చికెన్ బిర్యాని కి పేరు గాంచింది. నిలిసింది స్పైసీగా ఉండే వంటకాలు లభిస్తాయి.మన నాగోల్ ప్రాంత బోజన ప్రియులు ఈ అవకాన్ని సద్వినియోగం చేసుకో గలరని మీ యామా శ్యామ్ కుమార్ సంప్రదించండి 9642718356,9000690872

## ఊట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



మిర్యాలగూడ ఫిబ్రవరి 7 (లోకల్ గైడ్ తెలంగాణ) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉట్లపల్లి నందు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించ నైనది. ఈ కార్యక్రమములో భాగంగా విద్యార్థులు అధికారులుగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులుగా చక్కని వేషధారణతో తరగతి గదిలో బోధన పాఠశాల పర్యవేక్షణ చాలా బాగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ .మంగ్యానాయక్ మాట్లాడుతూ విద్యార్థులు తాము పోషించిన పాత్రలు భవిష్యత్తులో తమ కలలను సహకారము చేసుకోవాలని ఆకాంక్షించారు. స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా ప్రధానోపాధ్యాయులుగా జీవిత ,విద్యాశాఖ మంత్రిగా తేజశ్రీ ,కలెక్టర్గా శ్రీజ, సబ్ కలెక్టర్గా మమత, జిల్లా విద్యాశాఖ అధికారిగా ఐశ్వర్య, మండల విద్యాశాఖ అధికారిగా రితిక, వ్యవహరించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

## ప్రజల పక్షాన పోరాటం చేసే వారికి ఓటెయ్యండి.

ఐద్వా జాతీయ నాయకురాలు మల్లు లక్ష్మి



మిర్యాలగూడ ఫిబ్రవరి 7( లోకల్ గైడ్,తెలంగాణ) మిర్యాలగూడ టౌన్ న వ తెలంగాణ.ఈనెల 11వ తేదీన మిర్రాడు మున్సిపాలిటీకి జరగనున్న ఎన్నికల్లో ప్రజల పక్షాన పోరాడి విజయాలు సాధించిన మధులతను గెలిపించాలని ఐద్వా జాతీయ నాయకురాలు మల్లు లక్ష్మి కోరారు. శనివారం నాడు స్థానిక 17వ వార్డులో పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి మధులత గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేశారు. ప్రచారంలో మహిళల నుండి మంచి స్పందన కనిపించింది. వార్డులో గతంలో కూడా సిపిఎం కౌన్సిలర్ స్వర్గీయ రామిరెడ్డి కౌన్సిలర్ గా గెలిచిన సమయంలో అభివృద్ధి జరిగిందని ప్రజా సమస్యల పట్ల సిపిఎంకు అలాంటి నిబద్ధత ఉంటుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో మహిళా సమస్యలు చాలా ఉన్నాయని వాటిని పరిష్కరించడంలో పాలకవర్గం విఫలమైందని తెలిపారు. పట్టణంలో రైల్వే సమస్య మురికి నీటి సమస్య పేదలకు ఇవ్వాల్సిన రేషన్ కార్డులు ఇవ్వడంలో పాలకవర్గం విఫలమైందన్నారు. 17వ వార్డు నుండి పోటీ చేస్తున్న మహిళతో పోరాట కుటుంబం నుండి వచ్చిందని తమ కుటుంబాల్లో మల్లు స్వరాజ్యం వెంకట నరసింహారెడ్డి మొదటి నుండి ప్రజల కొరకే పాటు పడుతున్నారని అలాంటి కుటుంబం నుంచి వచ్చిన మధులత కూడా ఎన్నికల్లో గెలిస్తే ప్రజా సమస్యలే ఎజెండాగా పరిష్కార దిశగా పనిచేస్తుందని ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వారి వెంట మహిళా సంఘం నాయకురాలు ప్రభావతి వరలక్ష్మి గోవర్ధన తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే కాంగ్రెస్ అరాచకాలు

బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు, బెదిరింపులు

మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేయాలి

అరాచక కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడాలి

రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే

మిర్యాలగూడ పురపీఠం పై గులాబీ జెండా ఎగురవేద్దాం.

బడుగుల లింగయ్య యాదవ్, నల్లమోతు భాస్కర్ రావు, జూలకంటి రంగారెడ్డి



మిర్యాలగూడ ఫిబ్రవరి 7 (లోకల్ గైడ్ తెలంగాణ)మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీ అరాచకాలకు పాల్పడుతోందని రాజ్యసభ మాజీ పార్లమెంటు సభ్యుడు, మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల సమన్వయకర్త బడుగుల లింగయ్య యాదవ్, మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, జూలకంటి రంగా రెడ్డి ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టినా బెదిరింపులకు పాల్పడినా సహించేది లేదని హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మిర్యాలగూడ పట్టణంలోని10వ, 11వ,8వ, 9వ, 3వ వార్డుల్లో వారు ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ లో బీఆర్ఎస్ అభ్యర్థిని కిడ్నాప్ చేశారు. మేడ్చల్ నియోజకవర్గం అలియాబాద్‌లో దళిత నాయకుడిపై కాంగ్రెస్ గూండాలు దాడికి పాల్పడ్డారు. ఓటమి భయంతో కాంగ్రెస్ ఇలాంటి నీచ రాజకీయాలకు దిగుతున్నది. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు, మిత్రపక్షాలు ( బీఆర్ఎస్ - సీపీఐ (ఎం)) బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులకు ఓటేసి అరాచక కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడుదామని పిలుపునిచ్చారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. మిర్యాలగూడ పురపీఠం పై గులాబీ జెండా ఎగురవేద్దామని ఓటర్లను కోరారు.బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి, అమలైన ప్రజా సంక్షేమ పథకాల గురించి వార్డు ప్రజలకు వివరించి చైతన్యపర్చాలని కోరారు. రెండేండ్ల కాంగ్రెస్ పాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, రేవంత్ సర్కార్ పరిపాలనకు చరమగీతం పడాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. పార్టీ గుర్తుతో



సంబంధం లేని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతిచ్చిన అభ్యర్థులు రాష్ట్ర వ్యాప్తంగా 40 శాతం పైగా గెలుపొందారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన కార్యకర్తలు క్రమశిక్షణ, అంకితభావంతో కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపు కోసం సమిష్టి కృషి చేయాలని నల్లమోతు భాస్కర్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అభ్యర్థులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 12న జరిగే సార్వత్రిక సమ్మెకు ఐ ద్వా మద్దతు

ఐద్వా జాతీయ నాయకులు లక్ష్మి




మిర్యాలగూడ ఫిబ్రవరి 7 (లోకల్ గైడ్ తెలంగాణ ) ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెకు అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం మద్దతిస్తుందని ఆ సంఘం జాతీయ నాయకురాలు మల్లు లక్ష్మి తెలిపారు. శనివారం నాడు జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ మనువాదాన్ని ప్రజలపై రుద్దాలని చూస్తుందని అన్నారు. కార్మిక చట్టాలను కాలరాసే విధంగా నాలుగు లేబర్ కోర్టులను ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందని దీని వ్యతిరేకించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కొనసాగించకుండా వి బి రామ్ జి రామ్ పేరుతో గ్రామీణ కార్మికులకు పొట్ట కొట్టే విధంగా వ్యవహరిస్తుందని అన్నారు. గతంలో ఈ పథకానికి మూడు లక్షల కోట్లు కేటాయించగా నేడు వాటిని తగ్గించి 95 కోట్లు మాత్రమే కేటాయించింది అన్నారు ఈ పథకంలో ఎక్కువమంది మహిళలు ఉన్నారని పథకానికి అవసరమయ్యే నిధుల కేటాయింపులను వివక్ష చూపుతుందని రాష్ట్రం 40% భరిస్తేనే కేంద్రం 60% భరిస్తుంది అన్న విధానం తప్పని విమర్శించారు. మహిళా సంఘం పోరాటం వల్లనే నేడు ఆస్తిలో మహిళలకు హక్కు లైంగిక వేధింపు చట్టం నిర్భయ లాంటి చట్టాలు వచ్చాయని ఇవన్నీ పోరాట ఫలితాలు అనే అన్నారు. బిజెపి ప్రభుత్వం నిందితుల పక్షాన నిలబడి మహిళలను అవమానించే విధంగా వ్యవహరిస్తుందని వారు తెలిపారు. కాలం చెల్లిన మనువాద సిద్ధాంతాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తుందని అదేవిధంగా రాజ్యాంగాన్ని కూడా మార్చాలని చూస్తున్నట్టుగా వారు తెలిపారు. చదువుకునే పసిపిల్లల మనసులు మార్చేందుకే భగవద్గీతను పాఠ్యాంశంగా చేస్తున్నారని ఇది ఒకరకంగా మతోన్మాదాన్ని పెంచడమే లేని వారు తెలిపారు. విద్యా విషయంలోనూ సరిపోను బడ్జెట్ ఇవ్వడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఆరు వాగ్దానాల్లో ఏ ఒక్కటీ అమలు చేయటం లేదని కేవలం ప్రతిపక్షాలను దురుసు మాటలతో దూషించటం తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులు ఏమి చేయలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్ ఇవ్వకపోతే తమ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేయటం తప్పదన్నారు. ఐద్వా నల్లగొండ జిల్లా కార్యదర్శి ప్రభావతి మాట్లాడుతూ చట్టాలు ఎన్ని వచ్చినప్పటికీ మహిళలకు అన్యాయం జరుగుతుందని వాటిపై ఉద్యమించక తప్పదని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాం గాని మార్చాలని చూస్తున్నారని బేటి పడావో బేటి బచావో అనే నినాదం ఎటు పోయిందని విమర్శించారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రవేశపెట్టారు కానీ బస్సుల సంఖ్య పెంచకపోవడం సంచితం కాదన్నారు సంఘాలకు వడ్డీ లేని రుణాలు కేటాయింపు లేదని విమర్శించారు. సమావేశంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మి నాయకురాలు గోవర్ధన తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేట మార్పు కోసం వస్తున్న యువ కెరటం

7వ వార్డు బరిలో కొల్లి రవికిరణ్



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : అశ్వారావుపేట నూతన మున్సిపాలిటీలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ముఖ్యంగా 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో ఉన్న యువనేత, ప్రముఖ జర్నలిస్ట్ కొల్లి రవికిరణ్ పేరు ఇప్పుడు నియోజకవర్గ వ్యాప్తంగా మారుమోగుతోంది. ఒకప్పుడు రాజకీయాలను శాసించిన అనుభవం, ప్రజల గొంతుకగా మారిన నేపథ్యం ఆయనను గెలుపు దిశగా నడిపిస్తున్నాయి. అనుభవం, పోరాటం, ఆశయం కలిగిన కొల్లి రవికిరణ్ అంటే కేవలం ఒక అభ్యర్థి మాత్రమే కాదు, అశ్వారావుపేట ప్రజల సమస్యల పై నిరంతరం గళమెత్తే ఒక ధీశాలి. గతంలో ఎంపీటీసీగా పనిచేసి ప్రజల మన్ననలు పొందిన ఆయనకు స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన ఉంది. గత పంచాయతీ ఎన్నికల్లో కొన్ని రాజకీయ శక్తుల కుట్రలు, అక్రమాల వల్ల స్వల్ప మెజార్టీతో సర్పంచ్ పదవికి దూరమైనప్పటికీ, అధైర్యపడకుండా ప్రజా క్షేత్రంలోనే ఉంటూ యూత్ ఐకాన్ గా ఎదిగారు. అశ్వారావుపేట గడ్డపై దొరల గడీల పెత్తనాన్ని సహించే ప్రసక్తే లేదంటూ రవికిరణ్ చేస్తున్న గర్జన ఓటర్లలో ఆలోచన రేకెత్తిస్తోంది. అభివృద్ధి పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని, క్షుద్ర రాజకీయాలకు చరమగీతం పాడాలని ఆయన పిలుపునిస్తున్నారు. రెండు సంవత్సరాలుగా దుమ్ము, ధూళిలో మగ్గుతున్న ప్రజలకు నాణ్యమైన రోడ్లు, మౌలిక వసతులు కల్పించడమే తన ప్రథమ కర్తవ్యమని ఆయన స్పష్టం చేస్తున్నారు. 7వ వార్డు అభివృద్ధికి పక్కా ప్రణాళిక భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) అభ్యర్థిగా గెలిస్తే 7వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని రవికిరణ్ హామీ ఇస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకమైన సేవలు. మౌలిక వసతులు మురుగు కాలువలు, వీధి దీపాలు, మరియు సిసి రోడ్ల నిర్మాణం, దోపిడీ శక్తుల నుండి అశ్వారావుపేటను కాపాడి, సామాన్యుడి రాజ్యానికి బాటలు వేస్తానని, మున్సిపాలిటీ గడ్డపై గులాబీ జెండా ను వార్డు ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా, యువతకు ఆదర్శంగా నిలుస్తున్న కొల్లి రవికిరణ్ కు కారు గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన వార్డు ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. అక్షరాన్ని ఆయుధంగా చేసుకుని ప్రజా సమస్యలపై పోరాడిన జర్నలిస్ట్, ఇప్పుడు నేరుగా ప్రజా ప్రతినిధిగా మీ ముందుకు వస్తున్నారు. 7వ వార్డు బాగుపడాలన్నా, అశ్వారావుపేట ఆత్మగౌరవం నిలబడాలన్నా కొల్లి రవికిరణ్ విజయం అనివార్యమని స్థానికులు చర్చించుకుంటున్నారు.

## అశ్వారావుపేటలో కాంగ్రెస్ పార్టీది పొలిటికల్ డ్రామా?

స్వార్థ రాజకీయాల కోసమే 'కుటుంబ' వ్యూహాలు!

...మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : గత ముప్పై ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నామని చెప్పుకుంటున్న నేతలు, నేడు నైతిక విలువలను గాలికొదిలేసి కేవలం అధికారం కోసమే పాకులాడుతున్నారని బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు విమర్శించారు. ఇటీవల పత్రికా ముఖంగా వెలువడిన కథనాలు చూస్తుంటే, ప్రజల సంక్షేమం కంటే తమ కుటుంబ ఆధిపత్యమే ముఖ్యం అన్నట్లుగా అధికార పార్టీ నేతల తీరు నియోజకవర్గ అభివృద్ధిని గాలికొదిలేసి, గతంలో జరిగిన పొరపాట్లు అంటూ పాత విషయాలను తవ్వుతూ కాలయాపన చేయడం విడ్డూరంగా ఉందని, 30 ఏళ్ల అనుభవం ఉందని చెప్పుకుంటున్న వారు, ఈ ప్రాంతానికి చేసిన శాశ్వత అభివృద్ధి ఏమిటో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం ఎన్నికల వేళ సానుభూతి కోసమే భార్యాభర్తలు ఇద్దరూ రాజకీయ క్షేత్రంలోకి రావడం వెనుక ఉన్న అసలు ఉద్దేశం ఏమిటో ఓటర్లు గమనిస్తూనే ఉన్నారన్నారు. గతంలో ఇతర పార్టీలపై కుటుంబ పాలన అంటూ విమర్శలు చేసిన వారు, ఇప్పుడు ఒకే ఇంట్లో ఇద్దరు పదవుల కోసం పోటీ పడటం ఏ రకమైన ప్రజాస్వామ్యం? ఇది కార్యకర్తలను, ఇతర నాయకులను అవమానించడం కాదా? అని ప్రశ్నించారు. వార్తల్లో పేర్కొన్నట్లుగా అక్రమార్కులు కొమ్ముకాస్తున్నది ఎవరికి? నియోజకవర్గంలో రియల్ ఎస్టేట్ మాఫియా, ఇతర అక్రమ వ్యాపారాలకు కేరాఫ్ అడ్రస్ గా మారుతున్న నేతలు ఎవరు? పదేళ్ల అభివృద్ధిని మరిచారా? బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అశ్వారావుపేటలో జరిగిన అభివృద్ధిని, రైతు బంధు, దళిత బంధు వంటి పథకాలను విస్మరించి, కేవలం ఆరోపణలతో రాజకీయం చేయడం సిగ్గుచేటని వారు దుయ్యబట్టారు. ప్రజలు అన్ని గమనిస్తునే ఉన్నారని, ఎన్నికల ముందు వచ్చే గాలి మాటలను నమ్మే స్థితిలో అశ్వారావుపేట ఓటర్లు లేరని, అధికారం కోసం ఆరాటపడే వ్యక్తులకు, నిరంతరం ప్రజల కోసం పనిచేసే బిఆర్ఎస్ శ్రేణులకు మధ్య జరగబోయే ఈ పోరులో ధర్మమే గెలుస్తుందని, అక్రమ సంపాదన, అబద్ధపు ప్రచారాలతో పబ్బం గడుపుకోవాలనుకునే నేతలకు ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని వారు స్పష్టం చేశారు.

## మీ అమూల్యమైన ఓటుని కాంగ్రెస్ పార్టీకి వేసి.

పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు అవ్వాలి.

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్



మిర్యాలగూడ ఫిబ్రవరి 7 (లోకల్ గైడ్, తెలంగాణ ) మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని 42,43,44,48,27,28,24,1,2,13 వార్డులలోలి ప్రచారంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు లిబత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు తమ అమూల్యమైన ఓటు వేయమని కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ గడపగడపకు ప్రచారం నిర్వహించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్టాన్ని అప్పుల కుప్పగా చేసి మనకి అప్పగించారు ఐనా కూడా ప్రజా ప్రభుత్వం ఏర్పాటు నుంచి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతూ, నిరుపేదలకు అవసరమైన సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన కొనసాగిస్తుంది.. కావున మనం అంతా ఈ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలబడాల్సిన అవసరం ఉంది.. రానున్న మూడు సంవత్సరాలలో మరిన్ని సంక్షేమాలను పేదలకు అందిస్తామని తెలియజేస్తూ..ప్రతిఒక్కరు మిర్యాలగూడ మున్సిపాలిటీ లోని 48 వార్డులలో తమ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేసి పట్టణ అభివృద్ధిలో భాగస్వామ్యులు అవ్వాలి అని అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

## ఈనెల 12న జరిగే
# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి.

రాజేంద్రనగర్ ఫిబ్రవరి 7,( లోకల్ గైడ్):ఈనెల 12న జరిగే దేశభక్తి సమ్మెను విజయవంతం చేయాలని మున్సిపల్ సంఘం ఏఐటియుసీ రాష్ట్ర కార్యదర్శి వనం పల్లి జైపాల్ రెడ్డి తెలిపారు. శనివారం ఎం ఎం పహాడీలో సమ్మె పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని, ఈ విధానాలు కార్మిక లోకానికి తీరా అన్యాయం చేస్తున్నాయన్నారు. ఈ విధానాలను వ్యతిరేకిస్తూ చేపట్టిన చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను ప్రతి కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల ఏఐటియుసి నాయకులు ఎల్లయ్య, చంద్రమోహన్, వెంకటేష్, జగదీష్, బాబు, మహేందర్, రవి, కార్మికులు పాల్గొనడం జరిగింది.

# ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి




మిర్యాలగూడ ఫిబ్రవరి 7 (లోకల్ గైడ్,తెలంగాణ )మిర్యాలగూడ పట్టణంలోని ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్




సౌకర్యాన్ని పురపాలక సంఘం వెనకాల గల డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ భవనంలి నందు పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ కల్పించినట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు తమకు కేటాయించిన కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయవచ్చు. పోస్టల్ బ్యాలెట్ వేయుటకు చివరి తేదీ ఈ నెల 8 వ తేదీ వరకు సాయంత్రము 5 గంటలక వరకు వేయవచ్చును..కావున ఉద్యోగ/ ఉపాధ్యాయులందరూ కూడా మీరు మీ యొక్క పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోగలరు..అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ, మున్సిపల్ కమిషనర్ మిర్యాలగూడ కోరారు

# కాంగ్రెస్ పని ఖతం...బిజెపి తోనే భవిష్యత్తు.

జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్



నారాయణపేట ఫిబ్రవరి 5(లోకల్ గైడ్,తెలంగాణ ) రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పని అయిపోయిందని బిజెపి తోనే భవిష్యత్తు అని నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్యయాదవ్ అన్నారు.శనివారం వారం నారాయణపేట పట్టణంలోని 16 వ వార్డులో బిజెపి అభ్యర్థి అంబికా శ్రీనివాస్ తరపున ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఖాళీ అవుతున్నదని రాష్ట్రంలో గ్యారెంటీలు అమలు చేయకుండా ప్రజల విశ్వాసం కోల్పోయిందని అన్నారు. అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావచ్చిన ఏమాత్రం అభివృద్ధి జరగలే దన్నారు.నారాయణపేట,మద్దూర్ పట్టణాలు అభివృద్ధి కావాలంటే పెద్ద ఎత్తున నిధులు వేస్తే తప్ప అభివృద్ధి కాదన్నారు.బీజేపీ నీ గెలిపిస్తే కేంద్రం నుంచి పెద్ద ఎత్తున నిధులు తెచ్చుకుందము అభివృద్ధి చేసుకుందామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద పైసా లేదు.వృద్ధులకు 4వేల పెన్షన్ అన్నారు రాలేదు.18 ఏళ్లు దాటిన మహిళలకు 2500 రూపాయలు ఇప్పటికి ఇవ్వడం లేదు అని దెప్పి పొడిచారు.ఇందిరమ్మ ఇండ్లు రావాలంటే.. కాంగ్రెస్ కి ఓటువేయాలని భయపెడుతున్నారనీ ఆరోపించారు.ఎన్ని ప్రజలను సార్లు మోసం చేస్తారనీ ప్రశ్నించారు.సీఎం అయితే పాలమూరు బాగుపడు తుందని ఎమ్మెల్యేలను గెలిపించారు రెండేళ్లలో ఏం అభివృద్ధి జరిగిందనీ నిలదీశారు.కేసీఆర్ అప్పులు చేసి పోయాడు.ఖజానా ఖాళీ అయ్యిందని చెబుతు న్నారు.ఎన్నికల ముందు రాష్ట్ర ఆర్థిక పరిస్తితి తెలియ దా..?అని ప్రశ్నించారు. కాంగ్రె స్ జుటా మాటలు నమ్మకండి అని..బీజేపీ అప్పుడే చెప్పిందన్నారు.కాంగ్రెస్ చెప్పిన అబద్ధాలు నమ్మి ఓటు వేస్తే.. ప్రజలను చేశారనీ విమర్శించారు.కేంద్ర ప్రభు త్వం తక్కువ వడ్డీకి చిరు వ్యాపారులకు రుణాలు అందజేస్తుందనీ ఉపాధి కల్పించిందన్నారు.మతాల మధ్య కాంగ్రెస్ చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తుంద న్నారు.ఊర్లలోహిందూ,ముస్లిం బేధాలు ఉండవు.. అంద రం ఒక్కటే అనే భావ నలో మనం ఉంటాంకానీ రాజకీయ లబ్ది కోసం కాంగ్రెస్ దుష్ప్ర చారం చేస్తుందనీ విమర్శించా రు.అఖండ భార తదేశంలో హిందూ, ముస్లిం,క్రిస్టియన్, సిక్కు అందరూ ఒక్కటే అని ప్రధాని మోదీ పని చేస్తు న్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలు అభివృ ద్ధి చెందినప్పుడే వికసిత్ భారత్ సాధ్యం అవుతుందనీ కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా పని చేస్తుందన్నారు.నారాయణపేట మద్దూర్ మున్సిపాలిటీలో బీజేపీ అభ్యర్థులను గెలిపిం చాలని కోరారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు,
## మాజీ ఎంపీ స్వర్గీయ మల్లు అనంతరాములు వర్ధంతి సందర్భంగా

నేడు స్వగ్రామమైన వైరా స్నానాల లక్ష్మీపురంలో నివాళులు అర్పించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి నందిని విక్రమార్క కుటుంబ సభ్యులు.



వైరా :లోకల్ గైడ్:)బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మల్లు అనంతరాములు చేసిన సేవలు చిరస్మరణీయమని ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ బలోపేతానికి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన ఒక దిక్సూచిలా పనిచేశారని తెలిపారు. ఆయన ఆశయ సాధనలో భాగంగా ప్రజాక్షేత్రంలో నిరంతరం శ్రమిస్తామని డిప్యూటీ సీఎంఅన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు మల్లు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రియతమ నేతకు అంజలి ఘటించారు.

# మున్సిపల్ అభివృద్ధికై కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి...

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీలోని15వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి చింతల వసంత గెలుపు బాటలో దూసుకుపోతుంది.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ శనివారం వార్డుకు చేరుకొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.బెల్లంపల్లి మున్సిపాలిటీలోని ప్రతీ వార్డు అభివృద్ధి కోసం 50నుండి100కోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చి అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మున్సిపాలిటీలో అభివృద్ధి పథకాలు అమలుపరిచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో ఉన్నాయని అన్నారు.అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు,వృద్ధాప్య పింఛన్లు,రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత విద్యుత్తు,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,ముఖ్యమంత్రి సహాయనిధి,వార్డులో సిసి రోడ్లు డ్రైనేజీ,మురికి కాలువల నిర్మాణం,ఓపెన్ జిమ్ చిల్డ్రన్స్ పార్క్ లాంటి ప్రభుత్వ పథకాలు అమలు పర్చడం కోసమే కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల బరిలో నిలిచిందని ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు స్థానిక బస్తీ ప్రజలు పెద్ద ఎత్తున బాజా భజంత్రీలతో ఘన స్వాగతం పలికారు.ఆయన వెంట నాయకులు ముచ్చర్ల మల్లయ్య,చిలుముల శంకర్,దేవసాని ఆనంద్ దెబ్బటి రమేష్,కన్నూరి వెంకటేష్,చింతల లోకేశ్వర్,బొల్లి వంశీ,జీవరత్నం,కన్నూరి రాజలింగు,కొమిరెడ్డి అనిల్ తదితరులు ఉన్నారు.

# క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడాలు ఎంతో దోహదపడుతాయి -ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్.

. శివరాంపల్లి జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో సీఎం కప్ క్రీడాలు ప్రారంభం.

శివరాం పల్లి హైస్కూల్లో సీ సీ కెమెరాలను ప్రారంభించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.



రాజేంద్రనగర్ ఫిబ్రవరి 7, (లోకల్ గైడ్ ) క్రీడాకారులలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడాలు ఎంతో దోహదపడతాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. శనివారం శివరాంపల్లి జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో నిర్వహిస్తున్న రాజేంద్రనగర్ నియోజకవర్గం సీఎం కప్ -2026 క్రీడా పోటీలను ఎంఈఓ శంకర్ రాథోడ్ , తహసీల్దార్ రాములు ఉపాధ్యాయులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్... ఎన్ సీ సీ, స్కౌట్ క్యాడెట్లు మార్చి ఫాస్ట్ నిర్వహిస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... విద్యార్థులు తమ ప్రతిభను చాటెందుకు సీఎం క్రీడ పోటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రీడాల్లో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి మంచి గుర్తింపును తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజా పాలన ప్రభుత్వంలో క్రీడాలకు సీఎం రేవంత్ రెడ్డి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి శంకర్, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పడమటి శ్రీధర్ రెడ్డి, రణధీర్ రెడ్డి, పి. లక్ష్మన్, బబ్లు, పోయిల శ్రీను, నరేష్ ముదురాజ్, డి. రమేష్, పలుగుచెరువు, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

### సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగం : ఎమ్మెల్యే

విద్యార్థుల భద్రత, పారదర్శకత, పర్యవేక్షణను మెరుగుపరచడానికి పాఠశాలల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ఎంతో ముఖ్యమని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు. శనివారం శివరాంపల్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...విద్యార్థుల భద్రతను పెంపొందించడం, పాఠశాల ఆవరణలో నిరంతర నిఘా ఉంచడానికి సీసీ కెమెరాల పాత్ర కీలకమని అన్నారు.ప్రతి పాఠశాలలో సిసి కెమెరాల ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానన్నారు. సిసి కెమెరాలను ఉపాధ్యాయులు, నిర్వాహకులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు...



## సత్తుపల్లి మున్సిపాలిటీలో 16,18, 19 మరియు 21 వ వార్డుల్లో మున్సిపల్ ఎన్నికలు ప్రచారం చేసిన మట్టా రాగమయి దయానంద్



సత్తుపల్లి:లోకల్ గైడ్: సత్తుపల్లి మున్సిపాలిటీలోని 18 వ వార్డ్, బై పాస్ రోడ్ లో కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పరసా మానసా గెలుపు కోసం మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించి, ఇంటి, ఇంటికి స్వయంగా వెళ్లి మున్సిపల్ ఎన్నికలు ప్రచారం చేసి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్19 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కర్నాటి విజయ కుమారి గెలుపు కోసం బై పాస్ రోడ్ లో ఇంటి, ప్రచారం చేసిన. 21 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మందపాటి ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం చెర్రీస్ రెస్టారెంట్ రోడ్ లో ఇంటి, ఇంటి ప్రచారం చేసిన .. వార్డ్ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దేవి స్వీట్స్ శ్రీను గెలుపు కోసం కల్పతర్ రోడ్ లో ఇంటి, ఇంటి ప్రచారం చేసిన.)రాగమయి దయానంద్ ..సత్తుపల్లి,కల్లూరు మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క ఓటు అయిన టిఆర్ఎస్ పార్టీకి పడితే ఆ ఓటు మురిగినట్లే అని తెలిపారు... అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని, కాంగ్రెస్ పార్టీ నే గెలిపించాలని ప్రజల ఆశీస్సులు కావాలని కోరారు. ... సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ .. సత్తుపల్లి మున్సిపాలిటీలోని 23 వార్డుల నుండి కాంగ్రెస్ పార్టీ ప్రచారం కు వందలాది మందిగా కదలి వస్తున్న మహిళలు... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలు ఎక్కువ శాతం మహిళలకు అందుతున్న సందర్భంగా సంతోషం గా, స్వచ్ఛంద గా కదలి వస్తూ, కాంగ్రెస్ పార్టీ ని ఆశీర్వదిస్తున్న.... సత్తుపల్లి మున్సిపాలిటీ మహిళలు.. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు, కార్యకర్తలు..... .. ప్రతి ఇంటి సమస్యను, తమ సమస్యగా భావించి, ప్రజల సమస్యలు పరిష్కరించగలగే వ్యక్తులను సత్తుపల్లి మున్సిపాలిటీలో 23 వార్డులకు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులుగా నియమించడం జరిగింది.. ఎమ్మెల్యేగా పూర్తి బాధ్యత తీసుకుంటూ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ లతో సత్తుపల్లి మున్సిపాలిటీలో ప్రతి సమస్యను పరిష్కరించే బాధ్యత మాది రాగమయి దయానంద్ .

# ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకే కాంగ్రెస్ ప్రథమ ప్రాధాన్యత

-చందానగర్ డివిజన్ సిటిజన్ కాలనీలో ఫాగింగ్..మిరియాల ప్రీతమ్



చందానగర్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ప్రతి కాలనీలో అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన బాధ్యత అని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ స్పష్టం చేశారు. చందానగర్ డివిజన్ పరిధిలోని సిటిజన్ కాలనీలో స్థానిక ప్రజలతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ..ప్రజల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ముఖ్యంగా కాలనీలలో డ్రైనేజీ, తాగునీరు, రోడ్లు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలను పరిష్కరించేందుకు పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. సిటిజన్ కాలనీ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. కాలనీ వాసులు దోమల సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు తెలియజేయడంతో, వెంటనే స్పందించిన మిరియాల ప్రీతమ్ చొరవతో దోమల నివారణకు ఫాగింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం వల్ల ప్రజలకు కొంత ఊరట కలిగిందని కాలనీ వాసులు తెలిపారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకొని, తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే తమ విధానమని మిరియాల ప్రీతమ్ అన్నారు. రానున్న రోజులలో కూడా కాలనీ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ పెద్దలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహంలో ఫుడ్ పాయిజన్... తీవ్ర అస్వస్థతకు గురైన 20మంది విద్యార్థులు..

విద్యార్థులను పరామర్శించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని బాలికల ప్రభుత్వ వసతి గృహంలో శుక్రవారం రాత్రి జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనలో 20 మంది విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.విద్యార్థినిలను వెంటనే స్థానిక వంద పడకల ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.బెల్లంపల్లి బస్తీలోని సమీకృత పాఠశాలలో రాత్రి విద్యార్థినిలకు మిల్ మేకర్ కూర వడ్డించారు.కూరలో పురుగులు ఉన్నాయనే విషయాన్ని విద్యార్థినులు వార్డెన్ దృష్టికి వెళ్లారు.అయినా పట్టించుకోకుండా వడ్డించారు.దీంతో అదే కూర తిన్న తర్వాత విద్యార్థినిలు వాంతులు చేసుకోగా,మరికొందరు స్పృహ కోల్పోయారు.చుట్టుపక్కల స్థానిక ప్రజలు గమనించి తమ కార్లు,ఇతర వాహనాల ద్వారా విద్యార్థులను బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వైద్యులు వారికి చికిత్స అందిస్తున్నారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికలను పరామర్శించారు.మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.అదేవిధంగా సంబంధిత అధికారులతో మాట్లాడి వార్డెన్ ను సస్పెండ్ చేసి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.విద్యార్థులను పరామర్శించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే...ప్రభుత్వ వసతి గృహంలో అస్వస్థతకు గురైన విద్యార్థినిలను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి విద్యార్థినిలను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు.వార్డెన్ నిర్లక్ష్య వైఖరి పట్ల అసంతృప్తి వ్యక్తం చేసి జిల్లా కలెక్టర్ కు రిపోర్టు పంపనున్నట్లు తెలిపారు.ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఎమ్మెల్యే వెంట జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి దుర్గ ప్రసాద్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనిత,ఉప వైద్యాధికారి సుధాకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

## గ్రామ అభివృదే లక్ష్యంగా ముందుకు నడుద్దాం సర్పంచ్ లక్ష్మి కుమారి ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్



జూలూరుపాడు, లోకల్ గైడ్ : ఫిబ్రవరి 7 : జూలూరుపాడు మండల పరిధిలో ఉన్న పడమటి నర్సాపురం గ్రామ పంచాయతీ నిధులతో మంజూరు అయిన సీసీ రోడ్లు ను కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించిన పడమటి నర్సాపురం గ్రామ సర్పంచ్ సంఘం లక్ష్మి కుమారి వైస్ సర్పంచ్ ఆళ్ల ప్రవీణ్ కుమార్ ఈ కార్యక్రమంలో లక్ష్మి కుమారి మాట్లాడుతూ ఇది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గ్రామాల అభివృద్ధి చేసే దిశగా ప్రజా ప్రభుత్వం గ్రామ పంచాయతీ లను మట్టి రోడ్లు లేకుండా చేసే ఆలోచన విధానాల్లో భాగమే ఈ సి సి రోడ్ల నిర్మాణ పనులు. గ్రామ పట్టణ అందరికి సమపానలో అభివృద్ధి పనులు జరుగుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వాయిస్ సర్పంచ్ ఆళ్ల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాల్సిందే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుపేదల సొంతింటి కల నెరవేరింది అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి హారిక రామాలయ కమిటీ చైర్మన్ లేళ్లఅప్పిరెడ్డి వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు యువకులు గ్రామ మహిళల లు నర్సాపురం గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సారూ... మా మీద దయుంచి బడి కటించండి..

ఎలుకలొడ్డు ఆదివాసీ చిన్నారుల గోడు

మండల ప్రజా ప్రతినిధులకు విన్నవించుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు



జూలూరుపాడు, లోకల్ గైడ్ : ఫిబ్రవరి 7 : జూలూరుపాడు మండలం గుడ్లరేవు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఎలుకలొడ్డు గ్రామానికి చెందిన బుడతలు పైన ఉన్న చిత్రపటంలో మీరు చూస్తున్న ఈ పసికందులు ప్రతి రోజు తమ చదువుల కోసం రెండు మూడు కిలో మీటర్ల దూరం నడిచి వెళ్లి రావాలంటే ఎంత కష్టాన్ని అనుభవిస్తు ఉన్నారో పాపం చూచారా! ఎండాకాలం వడగాలులు ఒంటి గంట వరకు తమ చదువులు ముగించుకొని వస్తున్న సమయంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న రోజు పిల్లలు ఇంటికి వచ్చిన తర్వాత వడదెబ్బకు గురై సొమ్మసిల్లి పోయిన రోజులు కూడా ఉన్నాయి, అని పిల్లల తల్లి తండ్రులు వాపోతున్నారు. వర్షాకాలం వస్తుందంటే పిల్లలు ప్రతి రోజూ తడవటం మూలంగా జలుబు దగ్గు, వైరల్ ఫీవర్, తో అంటూ వ్యాధులు బారిన పడుతున్నారు. పిల్లలు విద్యను పూర్తిగా ఆపేసే పరిస్థితి వచ్చింది. మాకు పూట గడిపే శక్తి స్తోమత లేనీ పేద ప్రజలమ్ ఆటో లో బస్సు లో బడికి పంపే స్తోమత లేదు తక్షణమే పిల్లలను కనుకరించి అందరికీ ఉచిత విద్య అనే విషయాన్ని గుర్తించి మా ఆదివాసి బిడ్డల పై ఆలోసించండి అని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.మండల ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఎలుకలొడ్డు గ్రామంలో చిన్న ప్రైమరీ స్కూలు మంజూరు చేయవలసిందిగా విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు సమైక్య వాదనలు వినిపిస్తున్నారు.

# నర్సంపేట మున్సిపాలిటీ పై బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయం.

బిజెపి అభ్యర్థులను గెలిపిద్దాం...మున్సిపాలిటీని అభివృద్ధి చేద్దాం...

గోగుల రాణా ప్రతాప్ రెడ్డి...వెల్లడి.



జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 07(లోకల్ గైడ్ న్యూస్):నర్సంపేట మున్సిపాలిటీ 4 వ వార్డులో బీజేపీ అభ్యర్థి బానోత్ వీరన్నకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నర్సంపేట మున్సిపల్ పరిధిలోని 4 వ వార్డుల్లో స్థానిక కార్యకర్తలు, నాయకులతో కలిసి గడపగడపకు వెళ్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి బానోత్ వీరన్న ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.బీజేపీ అభ్యర్థుల మద్దతుగా కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో అమలు



చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలతో మున్సిపాలిటీ పరిధిలోని ఇంటింటికి విస్తృతంగా ప్రచారం చేసి ఓటర్లను వారి యొక్క అమూల్యమైన ఓటు బిజెపి అభ్యర్థులకు వేసి గెలిపించగలరని జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి విజ్ఞప్తి చేసారు.

## బిజెపి తోనే అభివృద్ధి సాధ్యం

## కర్ణాటక సేడం మాజీ ఎమ్మెల్యే రాజ్ కుమార్ పాటిల్



నారాయణపేట ఫిబ్రవరి 7 (లోకల్ గైడ్, : పట్టణాల అభివృద్ధి కేవలం బిజెపి కి సాధ్యమని కర్ణాటక సేడం మాజీ ఎమ్మెల్యే రాజ్ కుమార్ పాటిల్,బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగు రావు నామాజీ అన్నారు. నారాయణపేట మున్సిపా లిటీలో బీజేపీని గెలిపించా లని కోరారు.శనివారం నారాయణపేట మున్సిపాలి టీ లోని 1 వార్డు బిజెపి అభ్యర్థి సత్య రఘుపాల్ నీ గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూట కో పార్టీ మారే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని వారి మాటలు నమ్మొద్దని అన్నా రు. హామీ లు ఎగ్గొట్టి మాట తప్పిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని కోరారు. మున్సిపాలిటీ ఎన్ని కల్లో గెలుపొందాలని కాంగ్రెస్ నాయకులు మితిమీ రిన హామీలు ఇస్తు న్నారని వారి మాయ మాట లు నమ్మొద్దని కోరారు. కాంగ్రె స్ అధికా రంలో కి వచ్చి రెండున్నరేళ్లు కావచ్చిన మున్సిపాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటా యించలేదని విమర్శించారు.కానీ ఎన్నికలు రావడం తోమంత్రులు, ఎమ్మె ల్యేలు ,నాయకులు వందల కోట్ల నిధు లతో పట్టణాల అభివృద్ధి చేస్తామని జూటా మాటలు మాట్లాడుతున్నా రని అన్నారు.చిత్త శుద్ధి ఉంటే ఈ రెండున్నర ఏళ్లలో నారా యణపేట పట్టణంలో చెందిన ఒక్క అభివృద్ధి పని చూపిం చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు చేసిన ప్రగతి ఏమిటంటే పట్టణం లోని 65 వేల మందికి జిల్లా ఆస్పత్రిని 12 కిలో మీటర్ల దూరం తరలించి వైద్యం దూరం చేయడమేనని ధ్వజ మెత్తారు.పట్టణంలో జరిగిన అభివృద్ధి కేవలం కేంద్రం నిధులతోనేనని అన్నా రు.ప్రజలను పట్టించుకొని పూటకో పార్టీ మారే వ్యక్తు లకు బుద్ధి చెప్పాలని కోరా రు.మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మరింత అభివృద్ధి కి ఆస్కారం ఉంటుందని బిజెపి అభ్యర్థి కృష్ణ నీ ఆదరించా లని గెలిపించాలని కోరారు.

## అభివృద్ధి కోసం బిజెపి నీ గెలిపించండి

### బిజెపి రాష్ట్ర నాయకులు రతంగ్



నారాయణపేట ఫిబ్రవరి 7 (లోకల్ గైడ్, :అభివృద్ధి కోసం నారాయణపేట మున్సిపాలిటీలో బీజేపీని గెలిపించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు రతంగ్ పాండురెడ్డి,జిల్లా బిజెపి అధ్య క్షుడు సత్య యాదవ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.పూటకో పార్టీ మారే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని వారి మాటలు నమ్మొద్దని అన్నారు. హామీలు ఎగ్గొట్టి మాట తప్పిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని కోరారు. నారాయణపేట మున్సిపా లిటీలోనీ 4 వ వార్డు బిజెపి అభ్యర్థి కే.శ్వేతా తరపున ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందాలని కాంగ్రెస్ నాయకులు మితిమీ రిన హామీలు ఇస్తు న్నారని వారి మాయ మాట లు నమ్మొద్దని కోరారు. కాంగ్రె స్ అధికా రంలో కి వచ్చి రెండున్నరేళ్లు కావచ్చిన మున్సిపాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటా యించలేదని విమర్శించా రు.కానీ ఎన్నికలు రావడం తోమంత్రులు,ఎమ్మెల్యేలు ,నాయకులు వందల కోట్ల నిధు లతో పట్టణాల అభివృద్ధి చేస్తామని జూటా మాటలు మాట్లాడు తున్నా రని అన్నారు.చిత్త శుద్ధి ఉంటే ఈ రెండున్నర ఏళ్లలో నారా యణపేట పట్టణంలో చెందిన ఒక్క అభివృద్ధి పని చూపిం చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు చేసిన ప్రగతి ఏమిటంటే పట్టణం లోని 65 వేల మందికి జిల్లా ఆస్పత్రిని 12 కిలో మీటర్ల దూరం తరలించి వైద్యం దూరం చేయడమేనని ధ్వజ మెత్తారు.పట్టణంలో జరిగిన అభివృద్ధి కేవలం కేంద్రం నిధులతోనేనని అన్నా రు.ప్రజలను పట్టించుకొని పూటకో పార్టీ మారే వ్యక్తు లకు బుద్ధి చెప్పాలని కోరా రు.మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మరింత అభివృద్ధి కి ఆస్కారం ఉంటుందని బిజెపి అభ్యర్థి కృష్ణ నీ ఆదరించా లని గెలిపించాలని కోరారు.

## కాంగ్రెస్, టిఆర్ఎస్ లకు బొంద పెట్టండి! భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టండి

### బికేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్



నారాయణపేట ఫిబ్రవరి 7(లోకల్ గైడ్, : మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్,బి ఆర్ ఎస్ లని ఓడించి బిజెపి కి పట్టం కట్టాలని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ కోరారు.శనివారం నారాయణపేట జిల్లా కేంద్రం లోని 22వ వార్డు వార్డులో బిజెపి అభ్యర్థి నందు నామాజీ తరపున ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నారాయణపేట జిల్లా పోకుం డా ఉండాలంటే జిల్లా కేంద్రం లో శాశ్వత ఏరియా ఆసుపత్రి ఏర్పాటు కావాలంటే 22 వార్డుతో పాటు అత్యధికంగా 16 వార్డులను బిజెపి కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే నారాయణపేట పురపాలక సంఘం కార్యాలయ పై కార్యాలయం పై బిజెపి జెండా ఎగిరి పోయిన ఏరియా ఆసుపత్రికి మళ్ళీ వస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ ఏజెండాలో రద్దయ్యే జిల్లాల జాబితా లో ఉన్న నారాయణపేట జిల్లా పోకుండా ఉంటుందని అనీ అన్నారు. నెరవేరాలంటే పేట ఓటర్లు జాగ్రత్తగా ఫిబ్రవరి 11వ తేదీన జరిగే ఎన్నికల సమరంలో కమలం గుర్తు గుర్తించి ఓటు వేసి బీజేపీని గెలిపించాలని కోరినారు.ఈ ప్రచారంలో వార్డు ఇన్చార్జ్ ధన్వాడ గ్రామ సర్పంచ్ బిజెపి సీనియర్ నాయకుడు రామచంద్రయ్య, నారాయణ, రిటైర్డ్ టీచర్ బాలకిస్టారెడ్డి సుదర్శన్ గౌడ్, కురు మూర్తి యాదవ్ అభ్యర్థి నందు నామాజీ వార్డు నాయకులు కార్యకర్తలు కుమారస్వామి చౌదరి మహేష్ తదితరుల తోపాటు దాదాపు 200 మంది మహిళలు యువ కులు పెద్దలు పాల్గొన్నారు.

## ఆదరించి గెలిపిస్తే సేవకుర్యాలీగా పని చేస్తా

### బిజెపి అభ్యర్థి విశాలాక్షి




నారాయణపేట ఫిబ్రవరి 6:(లోకల్ గైడ్, :ఆదరించి గెలిపిస్తే సేవకురాలి గా అభివృద్ధి కోసం పని చేస్తానని నారాయణపేట మున్సిపల్ 10 వ వార్డు బిజెపి అభ్యర్థి సిద్ది విశాలాక్షి వెంకట్ రాములు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.శనివారం వారం వార్డులో ఎన్నికల ఇంఛార్జి రాజ్ కుమార్ పాటిల్ తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అంతకు ముందు హనుమాన్ మందిర లో పూజలు నిర్వహించారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్ గా తనను గెలిపిస్తే అందుబా టులో ఉండి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ గెలు పొందాలని కాంగ్రెస్ నాయ కులు మితిమీ రిన హామీలు ఇస్తున్నారని వారి మాయ మాటలు నమ్మొ ద్దని కోరా రు.కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చి రెండు న్నరేళ్లు కావ చ్చిన మున్సి పాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటాయించ లేదని విమర్శించారు.కానీ ఎన్నికలు రావడంతోమంత్రులు,ఎమ్మెల్యేలు ,నాయకులు వందల కోట్ల నిధులతో పట్టణాల అభివృద్ధి చేస్తామని జూటా మాటలు మాట్లాడు తున్నా రని అన్నారు.చిత్త శుద్ధి ఉంటే ఈ రెండున్నర ఏళ్లలో నారా యణపేట పట్టణంలో చెందిన ఒక్క అభివృద్ధి పని చూపిం చాలని డిమాండ్ చేశారు. తను గెలిచిన ఓడినా ప్రజల మద్యే ఉన్నానని ఏ సమస్య వచ్చిన ముందుండి పోరాడి సాధించానని తెలిపారు. ఆదరించి గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధిస్తానని అన్నారు

# 6వ వార్డులో చిక్కం మాధురి విస్తృత ప్రచారం

### గెలుపు దిశగా అడుగులు

### అడుగడుగునా జననీరాజనాలు

### ప్రత్యర్థుల గుండెల్లో వణుకు!




అశ్వారావుపేట, లోకల్ గైడ్ : అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల రణక్షేత్రంలో 6వ వార్డు రాజకీయం ఒక్కసారిగా సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారింది. బీఆర్ఎస్ అభ్యర్థిని చిక్కం మాధురి తనదైన శైలిలో ప్రచార పర్వాన్ని ఉరకలెత్తిస్తున్నారు. శుక్రవారం వార్డులోని ప్రతి గల్లీ, ప్రతి గడపను తడుతూ ఆమె చేపట్టిన విస్తృత ప్రచారం ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. మహిళలు స్వచ్ఛందంగా తరలివచ్చి హారతులు పడుతూ, నీరాజనాలు పలుకుతుండటంతో 6వ వార్డులో 'గులాబీ' జెండా రెపరెపలాడటం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రచారంలో భాగంగా చిక్కం మాధురి మాట్లాడుతూ దోచుకునే వారు, దాచుకునే వారు మన వార్డుకు అవసరమా? ప్రజల కష్టాల్లో తోడుండే సేవకురాలు కావాలో మీరే నిర్ణయించుకోండి అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు వార్డులో సంచలనం సృష్టిస్తున్నాయి. గెలిచిన తర్వాత కనుచూపు మేరలో కనిపించని నాయకులకు ఈ ఎన్నికలే చరమగీతం కావాలని ఆమె పిలుపునిచ్చారు. కేవలం హామీలకే పరిమితం కాకుండా, వార్డు సమగ్ర అభివృద్ధికి ఆమె ఒక స్పష్టమైన విజన్‌ను ప్రజల ముందుంచారు వార్డులో దశాబ్దాలుగా వేధిస్తున్న మురుగునీటి సమస్య డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణాలను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి వీధిలో హై-మాస్ట్ లైట్లు, సీసీ కెమెరాల ఏర్పాటుతో మహిళల భద్రతకు పెద్దపీట వేస్తానని స్పష్టం చేశారు. వార్డు పరిధిలో ఎప్పటికప్పుడు బ్లీచింగ్, ఫాగింగ్ చేయిస్తూ పారిశుధ్య లోపం లేకుండా చూస్తానని మాటిచ్చారు. గెలిచిన తర్వాత ఆఫీసుల చుట్టూ తిరిగే పని లేకుండా, వార్డులోనే నిరంతరం అందుబాటులో ఉండి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించే దమ్మున్న నాయకురాలు చిక్కం మాధురి అని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. యువత, మహిళల మద్దతు భారీగా ఉండటంతో 6వ వార్డులో చిక్కం మాధురి విజయం నల్లేరుపై నడకేనని అర్థమవుతోందని ప్రజలు చర్చించుకుంటున్నారు. వార్డు అభివృద్ధి ప్రధాన కర్తవ్యంగా, సేవయే పరమావధిగా ముందుకు సాగుతున్న చిక్కం మాధురి గెలుపుకు దగ్గర అవడంతో ఇప్పుడు అశ్వారావుపేటలో హాట్ టాపిక్‌గా మారింది.

# బిజెపి తోనే అభివృద్ధి సాధ్యం పుర ఎన్నికల్లో బీజేపీకి పట్టం కట్టండి

### బిజెపి రాష్ట్ర నాయకులు రతంగ్



నారాయణపేట ఫిబ్రవరి 7 (లోకల్ గైడ్, :: కేంద్రం ఇచ్చిన నిధులతోనే పట్టణాల అభివృద్ధి సాధ్య మని మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి కి పట్టం కట్టాలని బిజెపి రాష్ట్ర నాయకులు రతంగ్ పాండురెడ్డి ఓటర్లను కోరారు.శనివారం నారాయణ పేటమున్సిపాలిటీలోని రెండవ వార్డులో బిజెపి అభ్యర్థి కే. సౌజన్య కృష్ణారెడ్డి తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కేంద్రం ద్వారా వచ్చిన నిధులు, ప్రజల నుంచి వచ్చిన పన్నుల ద్వారా మాత్రమే అభివృద్ధి జరుగుతుందనీఅన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావచ్చిన మున్సిపాలిటీల అభివృద్ధికి చిల్లీ గవ్వ ఇవ్వలే దనివిమర్శించారు.అంతేకాకుండా నారాయణపేట ప్రజలకు వైద్యం దూరం చేశారని అన్నారు.ఆస్పత్రిని పట్టణం నుంచి దూరంగా తరలించడంతో ప్రజలు వైద్యానికి నోచుకోక ప్రాణాలు గాల్లో కుస్తున్నాయని అన్నారు.కానీ మాటలు మాత్రం కోట్లు చేతల్లో చిల్లీ గవ్వలేదని అన్నారు. అభివృద్ధి చేస్తామని కోట్లాది నిధులు ప్రకటిస్తున్నారని ఓట్ల కోసం జూటా మాటలు ఆడుతు న్నారని అన్నారు. గతంలో గత మంత్రులు పోటీ పడి స్టేడియం అభివృద్ధికి 20 కోట్లు ప్రకటించారనీ గుర్తు చేశారు.ఇప్పటికి వరకు ఒక్క పైసాఇవ్వలేదన్నారు.ప్రస్తుతంమంత్రి శ్రీహరి వారితో పోటీ పడి స్టేడియం అభివృద్ధికి 30 కోట్లు ఇస్తామంటున్నారనీ ఎలా నమ్ముతారని ప్రశ్నిం చారు.అమృత్ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంటే దానిని రాష్ట్ర ప్రభు త్వం ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తూ మంత్రు లు,ఎమ్మెల్యేలు చేస్తు తప్పు డు ప్రచారం చేసుకుంటు న్నారనీ మండిపడ్డారు.అమృత్ పథకానికి నిధులు ఎక్కడినుంచి వస్తున్నాయో కూడా అవగాహన లేకుండా మాట్లాడు తున్నారనీ విమ ర్శించారు.అమృత్ పథకంలో అభివృద్ధి పనులకు కేంద్రం తన వాటా ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకుండా పెండిం గ్ లో పెడుతుందనీ అన్నారు.ఓట్ల కోసం జూటా మాటలు మానుకోవాలనీ హితవు పలికారు.ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తున్న పార్టీ బీజేపీ అన్నారు.కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆలస్యం లేకుండా ఇస్తుందనీ కానీ రాష్ట్ర ప్రభుత్వం తన వాటా ఇవ్వడంలో ఆలస్యం చేస్తుందనీఅభివృద్ధి కుంటు పడుతుందనీ విమర్శించారు.కేంద్రం ఇచ్చే నిధులు మేము చెప్పుకుంటాం రాష్ట్ర ప్రభు త్వం ఇచ్చిన నిధులు మీరు చెప్పి దమ్ముంటే ఓట్లు అడ గండి అని సవాల్ చేశారు. రాజకీయాలు కాదు, అభి వృద్ధి కోసం పార్టీలకు అతీ తంగా కలసి పని చేయాల న్నారు.అభివృద్ధి లో మార్పు చూపారా..? అవినీతిలో మార్పు చూపారా..? అని ప్రశ్నించారు.బి ఆర్ ఎస్,కాం గ్రెస్ దొందూ దొందేనని అన్నారు.ప్రజలను మోసం చేసే స్టైల్ లో మాత్రమే మార్పు తెచ్చారనీ అన్నారు.కాంగ్రెస్ కి ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు.ఎన్ని హామీలు అమలు చేశారో చెప్పాలన్నారు.అన్ని వర్గాల ప్రజలకు లబ్ది జరిగే లక్ష్యంతో మోదీ సర్కార్ పని చేస్తుం దన్నారు.వికసిత్ భారత్ లక్ష్యంతో 2047 నాటికి ప్రపం చ దేశాల సరసన అభివృద్ధి చెందిన దేశంగా నిలిపేందుకు పని చేస్తున్నారన్నారు.ప్రధాని మోదీ లక్ష్యం నెరవేర్చే విధం గా మున్సిపాలిటీల అభివృద్ధి చేసే అవకాశం బీజేపీ కి ఇవ్వాలనికోరారు.నారాయణపేట జిల్లా తొలగిస్తే ఊరుకునేది లేదనీ, నారాయణపెట ను జిల్లా కేంద్రం తరలిపోకుండా పెద్ద ఎత్తున పోరాటం చేసే శక్తి, అడ్డుకునే శక్తి బీజేపీకి మాత్రమే ఉందనీ స్పష్టం చేశారు.నారాయణపేట జిల్లా లో బీజేపీ కి మంచి ఆదరణ ఉందనీ ప్రజల విశ్వాసం కాపాడు కుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు పాల్గొన్నారు

### నేడు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం వినియోగించుకోవాలి...

## జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి

**ఫిబ్రవరి 8న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్**



ఖమ్మం :లోకల్ గైడ్:మున్సిపాలిటీల పరిధిలో ఓటరుగా నమోదై ఉండి, ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న జిల్లా, ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకు నేందుకు వీలుగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.రేపు (ఫిబ్రవరి 8న) ఆదివారం ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు మునిసిపాలిటీల పరిధిలో కేటాయించిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఖమ్మం రూరల్ ఎంపీడీవో కార్యాలయం మీటింగ్ హాల్ లో, మధిర మున్సిపాలిటీలో మధిర ఎంపీడీవో కార్యాలయం మీటింగ్ హాల్ లో, కల్లూరు మున్సిపాలిటీలో కల్లూరు జిహెచ్ఎస్ లో, వైరా మున్సిపాలిటీలో వైరా తహసీల్దార్ కార్యాలయంలో, సత్తుపల్లి మున్సిపాలిటీలో సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ లు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.ఆయా మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు తమకు కేటాయించిన కేంద్రాలలో తప్పనిసరిగా హాజరై పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, సంబంధిత శాఖాధికారులు ఈ సమాచారాన్ని తమ శాఖ సిబ్బందికి అత్యవసరంగా తెలియజేయాలని జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సైబర్ నేరాలపై సైబరాబాద్ పోలీసుల ఉక్కుపాదం




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు 2026 జనవరి 30 నుంచి ఫిబ్రవరి 5 వరకు నిర్వహించిన ప్రత్యేక దర్యాప్తులో 9 సైబర్ క్రైమ్ కేసులను ఛేదించి, దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన 12 మంది నిందితులను అరెస్టు చేసినట్లు సైబర్ క్రైమ్స్ డీసీపీ టి.సాయి మనోహర్ తెలిపారు.ఈ కేసులలో ట్రేడింగ్ ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, పార్ట్‌టైం జాబ్ ఫ్రాడ్, మ్యాట్రిమోనీ ఫ్రాడ్ వంటి వివిధ రకాల సైబర్ నేరాలు ఉన్నాయని, వీటిలో అత్యధికంగా 7 కేసులు ట్రేడింగ్ మోసాలకు సంబంధించినవని వెల్లడించారు. బాధితులకు ఊరట కలిగించేలా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, సైబరాబాద్ 58 కేసులలో 406 రిఫండ్ ఆర్డర్లను సాధించి, మొత్తం రు.1,04,17,082/-లను బాధితులకు తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకున్నట్లు డీసీపీ తెలిపారు. ఇది సైబర్ నేరాలపై కఠిన చర్యలతో పాటు బాధితుల ఆర్థిక పరిరక్షణకు పోలీస్ శాఖ ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. కీలకంగా రు. 22.80 లక్షల జాబ్ ఫ్రాడ్ కేసును వివరించిన డీసీపీ, ఒక ప్రముఖ ఎంఎన్‌సీలో సాఫ్ట్‌వేర్ డెవలపర్ ఉద్యోగం ఇప్పిస్తామని నిందితులు చెప్పి బాధితుడి నుంచి రు.20,80,007/- వసూలు చేసినట్లు తెలిపారు. జాబ్ పోర్టల్ ఉద్యోగిలాగా నటిస్తూ దరఖాస్తు, ఇంటర్వ్యూ, ప్రాసెసింగ్ ఛార్జీల పేరుతో డబ్బు తీసుకుని, అపాయింట్‌మెంట్ లెటర్ ఇవ్వకుండా స్పందన నిలిపేశారని చెప్పారు. ఈ కేసులో ప్రధాన నిర్వాహకుడు పురుషోత్తం శర్మతో పాటు, కమిషన్ ఆధారంగా సిమ్ కార్డులు, బ్యాంకు ఖాతాలు సరఫరా చేసిన కుల్దీప్ కుమార్ అలియాస్ సునీల్ అనే ఇద్దరు ఢిల్లీకి చెందిన నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. మోసపోయిన మొత్తాన్ని అనేక బ్యాంకు ఖాతాలకు మళ్లించినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. ఉద్యోగాలు, పెట్టుబడుల పేరుతో సోషల్ మీడియా లేదా జాబ్ పోర్టల్స్ ద్వారా వచ్చే ఆఫర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీసీపీ టి.సాయి మనోహర్ సూచించారు. ఉద్యోగం లేదా ఇంటర్వ్యూల పేరుతో డబ్బు చెల్లించవద్దని, నిజమైన కంపెనీలు ముందస్తు రుసుములు వసూలు చేయవని గుర్తుంచుకోవాలని తెలిపారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని లేదా ష్ఠష్ఠ.ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పోలీసుల ఆరోగ్యంపై అవగాహన సదస్సు

### -బాలానగర్ పీఎస్‌లో 'స్ట్రోక్' నివారణపై ప్రత్యేక సెమినార్




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): నిరంతరం ప్రజాసేవలో ఉండే పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆర్ఎన్‌సీ హాస్పిటల్ ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ సి.రమేష్ సూచించారు. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ సిబ్బందికి 'స్ట్రోక్ (పక్షవాతం) నివారణా మార్గాలు అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు ఎదుర్కొనే మానసిక, శారీరక ఒత్తిడి స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుందని డాక్టర్ రమేష్ హెచ్చరించారు. స్ట్రోక్‌కు ముందు కనిపించే ప్రాథమిక లక్షణాలు, స్ట్రోక్ వచ్చిన మొదటి కొన్ని గంటల ప్రాముఖ్యత, సకాలంలో చికిత్స అందిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని వివరించారు. అలాగే ఆహారపు అలవాట్లు, క్రమమైన వ్యాయామం, సరైన విశ్రాంతి ద్వారా స్ట్రోక్ ముప్పును తగ్గించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా బాలానగర్ సిఐ నర్సింహా రాజు మాట్లాడుతూ.. పోలీస్ సిబ్బంది ఫిట్‌నెస్‌కు ఇటువంటి అవగాహన సదస్సులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సరితారెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, జిన్నోవా బయోఫార్మ ప్రతినిధులు నవీన్, ప్రశాంత్, ఆర్ఎన్‌సీ హాస్పిటల్ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థుల తరఫున శంకరపల్లిలో జోరుగా ఎన్నికల ప్రచారం

**-పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో పాల్గొన్న కొమిరిశెట్టి సాయిబాబా**

శంకర్ పల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ



ఎమ్మెల్యే పట్లోళ్ల సబిత ఇంద్రారెడ్డితో పాటు కలిసి, చేవెళ్ల నియోజకవర్గం, శంకరపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉదయం 10:00 గంటల నుండి వివిధ వార్డులలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమాలలో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పాల్గొని, ప్రజలను కలుసుకుని బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. 09, 15, 14, 13, 07, 03, 04, 05, 02, 11వ వార్డులలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పార్టీ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేసిందని తెలిపారు. రాబోయే ఎన్నికలలో బి ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి బాటలో భాగస్వాములవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాగం జంగయ్య యాదవ్, దారుగుపల్లి నరేష్, రాజు ముదిరాజ్, నాగపూరి అశోక్ యాదవ్, శామ్లెట్ శ్రీనివాస్, దారుగుపల్లి పరమేష్, నరేష్, నరేష్ సింగ్, భాస్కర్, అజయ్ గౌడ్ తదితరులు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

# ఉత్తమ విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: జడ్పీ సీఈఓ

### ఘనంగా శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్ 31 వ వార్షికోత్సవం



ఖమ్మం:లోకల్ గైడ్:ప్రతి విద్యార్థి ఉత్తమ విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జడ్పీ సీఈఓ దీక్ష రైనా అన్నారు.శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాల 31వ వార్షికోత్సవం శుక్రవారం రాత్రి ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించారు. ముందుగా జడ్పీ సీఈఓ దీక్ష రైనా ,స్కూల్ చైర్ పర్సన్ శ్రీమతి నిషిత శర్మ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సాంప్రదాయ దుస్తులు ధరించి జానపద కళా రూపాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా హాజరైన జడ్పీ సీఈఓ దీక్ష రైనా మాట్లాడుతూ...... ఉత్తమ విద్య విద్యార్థి భవితను దిశానిర్దేశం చేస్తాయనీ, సమగ్ర అభివృద్ధికి సూచికగా నిలుస్తాయని అన్నారు. లక్ష్యం సాధించడానికి ఏకాగ్రత అవసరమనీ, ఇష్టపడి చదివి పాఠశాలకు,ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు.స్కూల్ చైర్ పర్సన్ శ్రీమతి నిషిత శర్మ మాట్లాడుతూ.. ఎస్ఎస్సి 2024-2025 సంవత్సరంలో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించామని ముఖ్యంగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యమైయేలా వారి జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని అన్నారు. పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా జీవితంలో ఎదురయ్యే పరీక్షలను ఎదుర్కొనేలా సిద్ధం చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి కుమారస్వామి , ఆర్ ఐ కామరాజు, స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

# చేవెళ్ళ 5వ వార్డులో తెలంగాణ రాజ్యాధికార పార్టీ గడప గడపకు ప్రచారం





చేవెళ్ళ, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధగాని హరిశంకర్ గౌడ్ ఆదేశాల మేరకు చేవెళ్ళ పురపాలక సంఘం పరిధిలోని 5వ వార్డు అభ్యర్థి మోడంపల్లి రాజు రామయ్య ను బలపరచి కత్తెర గుర్తు పై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని గడప గడపకు ఇంటింటి ప్రచారం నిర్వహించా రు. ఈ కార్యక్రమం తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. ప్రచారంలో భాగంగా నాయకులు ఇంటింటికి వెళ్లి పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అలాగే స్థానిక సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..ప్రజల మద్దతుతోనే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడడమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో పార్టీ అభ్యర్థిని ఆశీర్వదించి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ గడప గడపకు ప్రచార కార్యక్రమంలో అభ్యర్థి మోడంపల్లి రాజు రామయ్యతో పాటు పటేల్ కృష్ణ, అడ్వకేట్ అశోక్, జనార్ధన్ ముదిరాజ్, కె.శంకర్ (షాబాద్), సురేష్ ముదిరాజ్, నర్సింగ్ ముదిరాజ్, బండారు విజయలక్ష్మి, వాసుకి, ప్రశాంత్ నేత, ఏం.వెంకటేష్, యాదయ్య, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# వీధులలో పోలీసులు.. ప్రజలలో భరోసా!

### -అడుగడుగునా నిఘా.. కట్టుదిట్టమైన వాహన తనిఖీలు

### -రాత్రింబవళ్లు గస్తీ..నేరగాళ్ల గుండెల్లో గుబులు





సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అనుమానాస్పద కదలికలను అరికట్టడమే లక్ష్యంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్‌ను విస్తృతంగా అమలు చేస్తున్నారు. వీధులలో పోలీసులు కనిపిస్తుండటంతో ప్రజలలో భద్రతాపై విశ్వాసం పెరుగుతుండగా, నేరగాళ్లలో మాత్రం భయం నెలకొంది. కేపీహెచ్‌బీ, బాచుపల్లి, బాలానగర్, నార్సింగి, కూకట్‌పల్లి సహా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక వాహన తనిఖీలు, క్షేత్రస్థాయి గస్తీ నిర్వహిస్తూ పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారు. రద్దీ ప్రాంతాలు, కీలక కూడళ్ల వద్ద వాహనాల పత్రాలు పరిశీలిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు.





కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలోని నెక్సస్ మాల్ వద్ద ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. అలాగే బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో హిల్ కౌంటీ ప్రాంతంలో ఇన్‌స్పెక్టర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల చెకింగ్ నిర్వహించారు. బాలానగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నరసింహ రాజు సిబ్బందితో కలిసి నార్సాపూర్ క్రాస్ రోడ్స్ వద్ద ప్రత్యేక విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై నిఘా పెట్టారు. వాహనాల పత్రాలు పరిశీలిస్తూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేశారు. నగర పరిధిలో విజిబుల్ పోలీసింగ్ పెరగడం వల్ల నేరాల నియంత్రణకు అనుకూల పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో గస్తీ, కీలక ప్రాంతాల్లో వాహన తనిఖీలు జరగడంతో చైన్ స్నాచింగ్, దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలపై అడ్డుకట్ట పడుతోంది. పోలీసుల నిరంతర ఉనికి ప్రజల్లో భద్రతా భావాన్ని పెంచుతుండగా, నేరాలకు పాల్పడే వారికి హెచ్చరికగా మారుతోంది. రానున్న రోజులలో కూడా ఇదే స్థాయిలో విజిబుల్ పోలీసింగ్ కొనసాగితే సైబరాబాద్ పరిధిలో శాంతి భద్రతలు మరింత పటిష్టమయ్యే అవకాశం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ -ఆధ్వర్యంలో హాఫీజ్‌పేట అభివృద్ధి పనులకు శరవేగం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హాఫీజ్‌పేట డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రత్యేక చొరవతో హాఫీజ్‌పేట గ్రామం జామియా మసీద్ వద్ద నూతనంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజి పైప్‌లైన్, సీసీ రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా ప్రారంభమయ్యాయి. ఎన్నాళ్లుగానో స్థానికులను వేధిస్తున్న డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ఈ పనులు చేపట్టడం పట్ల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీటి నిల్వలు, మురుగు నీటి సమస్యలు తీరనున్నాయని స్థానికులు తెలిపారు. ఎమ్మెల్యే చొరవతో అభివృద్ధి పనులు ప్రారంభం కావడం హాఫీజ్‌పేట ప్రాంత అభివృద్ధిలో కీలక మైలురాయిగా మారుతుందని వారు పేర్కొన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో పర్యవేక్షించారు. పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జామియా మసీద్ కమిటీ సభ్యులు మున్నాభాయ్, ఎండి గౌస్, నజీర్, జమీర్, ఎస్.కె.సాధిక్, యూనిస్, జమీర్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొని అభివృద్ధి పనులకు తమ మద్దతు తెలిపారు. హాఫీజ్‌పేటను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు తమ కృషి కొనసాగుతుందని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ స్పష్టం చేస్తూ, ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారమే తమ లక్ష్యమని తెలిపారు.

# హైదరాబాదు నగర అభివృద్ధికి రెండేళ్లలో రు.20 వేల కోట్లు

### -హైదరాబాద్ ప్రపంచ స్థాయి నగరంగా ఎదుగుతోంది

### -27 మున్సిపాలిటీల విలీనం చారిత్రాత్మక నిర్ణయం

### -క్రీడా ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షోలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): నగరాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం గత రెండు సంవత్సరాలలో రు.20 వేల కోట్ల నిధులు కేటాయించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఈ నిధులతో అనేక అభివృద్ధి పనులు పూర్తికాగా, మరికొన్ని వేగంగా కొనసాగు తున్నాయని చెప్పారు. ఈ స్థాయిలో నగరాభివృద్ధికి నిధుల కేటాయింపు రాష్ట్ర చరిత్రలో ఇదే తొలిసారని పేర్కొన్నారు. శుక్రవారం హైటెక్స్‌లో జరిగిన క్రెడాయ్ ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షోలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జీహెచ్ఎంసీ పరిధిలో రు. 1,950.52 కోట్లు, హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్ఎస్‌బీ పరిధిలో రు.12,500 కోట్లు, హెచ్ఎమ్‌డీఏ పరిధిలో రు. 4,365 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. హైదరాబాద్ పెట్టుబడులు, ప్రతిభ, జీవన నాణ్యతలో దేశ నగరాలతోనే కాక ప్రపంచంలోని అగ్ర నగరాలతో పోటీ పడుతోందని చెప్పారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయడం చారిత్రాత్మక నిర్ణయమని, దీని ద్వారా సమగ్ర ప్రణాళిక, సమాన పౌర సేవలు, ఒకే అభివృద్ధి దృక్పథం సాధ్యమయ్యాయని వివరించారు. హై-సిటీ కార్యక్రమం కింద రు.7,032 కోట్లతో 45 ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు,10 రోడ్డు విస్తరణ పనులు చేపట్టినట్టు తెలిపారు. కేబీఆర్ పార్క్ పరిసరాలలో ట్రాఫిక్ నియంత్రణకు రు.1,090 కోట్లు, పడమటి కారిడార్‌లో ఐఐఐ టి, ఖాజాగూడ వద్ద రు.837 కోట్లతో మల్టీ లెవల్ ఫ్లైఓవర్లు, ఉత్తర భాగంలో ట్రాఫిక్ సమస్యల నివారణకు రు.960 కోట్లు, తూర్పు హైదరాబాద్‌లో ఫ్లైఓవర్లకు రు.416 కోట్లు, దక్షిణ భాగంలో రోడ్డు విస్తరణకు రు. 863 కోట్లు వెచ్చిస్తున్నామని తెలిపారు. ఈ అభివృద్ధి నగరమంతటా సమతుల్యంగా జరుగుతోందని, ఏ ప్రాంతాన్నీ నిర్లక్ష్యం చేయడం లేదని స్పష్టం చేశారు. ఈ పెట్టుబడులు ప్రయాణ సమయాన్ని తగ్గించి, ఆర్థిక కార్యకలాపాలను పెంచి, సాధారణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరుస్తున్నాయని అన్నారు.తెలంగాణ రైజింగ్ విజన్ 2047లో భాగంగా క్యూర్-పూర్ -రేర్ వ్యూహంతో కోర్ అర్బన్ రీజియన్ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. వరద భద్రత, వాతావరణ అనుకూలత కోసం స్టార్మ్ వాటర్ మాస్టర్ ప్లాన్, సమగ్ర మొబిలిటీ ప్లాన్, బ్లూ-గ్రీన్ మాస్టర్ ప్లాన్‌లను రూపొందిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌ను దేశంలోనే అత్యంత నివసించ దగిన, పెట్టుబడులకు అనుకూలమైన, మంచి పాలనతో కూడిన నగరంగా తీర్చిదిద్దడమే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రజల సేవే ప్రభుత్వ ధ్యేయమ ని, విశ్వాసం, పారదర్శకతతో పాలన సాగుతుందని తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టాలి

### ఎట్టి పనికైనా మట్టి పనికైనా మన తెలంగాణ పార్టీ ఉండాలి

### 10వ,11వ, 3వ, 8వ వార్డుల్లో ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్న యువనేత

### గులాబీ పార్టీకి బ్రహ్మరథం పడుతున్న వార్డు ప్రజలు

### బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్థ



మిర్యాలగూడ ఫిబ్రవరి 7 (లోకల్ గైడ్ తెలంగాణ )మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్థ సూచించారు. తెలంగాణకు మేలు జరగాలంటే మన బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు సూచించారు. కాంగ్రెస్..ఢిల్లీకి సంచులు మోసే పార్టీ అని అన్నారు. ఎట్టి పనికైనా మట్టి పనికైనా మన తెలంగాణ పార్టీ ఉండాలని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని 10వ, 11వ, 3వ, 8వ వార్డుల్లో నల్లమోతు సిద్దార్థ పర్యటించారు. ఆయా వార్డుల్లో గడపగడపకు వెళ్లి బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు కారు గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. అదే విధంగా మిత్ర పక్షాలు బలపర్చిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా నల్లమోతు సిద్దార్థ మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని ఏ వార్డుకు వెళ్ళినా వార్డు ప్రజలు గులాబీ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. ఆరు గ్యారంటీలతో 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి మిర్యాలగూడ పట్టణ ఓటర్లు వారి ఓట్లను బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు నమోదు చేసి బుద్ధి చెప్పాలని కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యం అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత నల్లమోతు భాస్కర్ రావు కే దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మిర్యాలగూడ అభివృద్ధిలో తిరోగమనం పొంది 20 ఏండ్లు వెనక్కి వెళ్ళిందన్నారు. మన ఆత్మ గౌరవాన్ని ఢిల్లీలో తాకట్టుపెట్టిన రేవంత్ సర్కారుకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేయాలని వార్డు ప్రజలను కోరారు. మిర్యాలగూడ పురపీఠంపై గులాబీ జెండా ఎగురవేయాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్దే తమ అభ్యర్థుల గెలుపునకు దోహదపడుతుందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులను, మిత్రపక్షాలు బీఆర్ఎస్ - సీపీ ఐ(ఎం) బలపర్చిన అభ్యర్థులను బంపర్ మెజారిటీతో గెలిపించాలని నల్లమోతు సిద్దార్థ కోరారు.

# పేట ప్రగతి కోసం బిజెపి నీ గెలిపించండి బిజెపి రాష్ట్ర జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్



నారాయణపేట ఫిబ్రవరి 7 (లోకల్ గైడ్ న్యూస్):నారాయణపేట ప్రగతి కోసం మున్సిపాలిటీలో బీజేపీనీ గెలిపించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.పూటకో పార్టీ మారే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని వారి మాటలు నమ్మొద్దని అన్నారు. హామీలు ఎగ్గొట్టి మాట తప్పిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని కోరారు.శనివారం నారాయణపేట మున్సిపా లిటీలోనీ2,9 వార్డుల అభ్యర్థులు సౌజన్య,బి.కృష్ణ లను గెలిపిం చాలని కోరుతూ విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ మున్సిపా లిటీ ఎన్నికల్లో గెలుపొందా లని కాంగ్రెస్ నాయకులు మితిమీరిన హామీలు ఇస్తు న్నారని వారి మాయ మాట లు నమ్మొద్దని కోరారు. కాంగ్రె స్ అధికా రంలో కి వచ్చి రెండున్నరేళ్లు కావచ్చిన మున్సిపాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటా యించలేదని విమర్శించారు.కానీ ఎన్నికలు రావడం తోమంత్రులు,ఎమ్మెల్యేలు ,నాయకులు వందల కోట్ల నిధు లతో పట్టణాల అభివృద్ధి చేస్తామని జూటా మాటలు మాట్లాడు తున్నా రని అన్నా రు.చిత్త శుద్ధి ఉంటే ఈ రెండు న్నర ఏళ్లలో నారా యణపేట పట్టణంలో ఒక్క అభివృద్ధి పని చేయలేదని చేస్తే చూపిం చాలని సవాల్ చేశారు. కాంగ్రె స్ నాయకులు చేసిన ప్రగతి ఏమిటంటే పట్టణం లోని 65 వేల మందికి జిల్లా ఆస్పత్రిని 12 కిలో మీటర్ల దూరం తర లించి వైద్యం దూరం చేయడ మేనని ధ్వజ మెత్తారు. పట్ట ణంలో జరిగిన అభివృద్ధి కేవలం కేంద్రం నిధులతోనేనని అన్నా రు.ప్రజలను పట్టించు కొని పూటకో పార్టీ మారే వ్య క్తు లకు బుద్ధి చెప్పాలని కోరా రు.మున్సిపల్ ఎన్నికల్లో బీజే పీని గెలిపిస్తే ప్రజలకు ఎల్ల ప్పుడూ అందుబాటులో ఉండి మరింత అభివృద్ధి కి ఆస్కారం ఉంటుందని బిజెపి అభ్యర్థులను ఆదరించాలని గెలిపించాలని కోరారు.

# నేడు పుసల్ పహాడ్ ట్యాలెం ట్ టెస్ట్

నారాయణపేట ఫిబ్రవరి 7(లోకల్ గైడ్ న్యూస్):టెన్త్ విద్యార్థులకు ఏటా నిర్వహించే పుసల్ పహాడ్ ట్యాలెంట్ టెస్ట్ ఆదివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తు న్నట్లు షేర్ కృష్ణారెడ్డి తెలి పారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ సొంత గ్రామంపై ఉన్న మమకారం, విద్యార్థుల సృజనకు ప్రోత్సాహం అందించేందుకు 2002 నుంచి ఏటా టెన్త్ విద్యార్థులకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 24 ఏళ్లుగా ఎంతో మంది విద్యార్థులకు ఉపయోగ పడిందన్నారు. ఈ నెల 8న ఆదివారం ఉదయం 11గంట ల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్ష జరుగుతుంద న్నారు. జిల్లా వ్యాప్తంగా 30పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని, ప్రతి మండల కేంద్రంలో పరీక్ష జరుగు తుందని చెప్పారు. పదవ తరగతి లోని అన్ని సబ్జెక్ట్ ల నుంచి 25 ప్రశ్నల చొప్పున 150 మార్కులకు పరీక్ష జరుగుతుందని, ఓఎంఆర్ విధానంలో జరిగే ఈ పరీక్ష ఫలితాలు ఈ నెల చివరి లోపు వెల్లడిస్తా మన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశా లలకు వేర్వేరుగా బహుమతులు ఉంటాయని, మొదటి ముగ్గురు జిల్లా టాపర్ లకు నగదు బహుమతి, టాప్ టెన్ విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఉంటాయన్నారు.జిల్లా కేంద్రంలో రెండు కేంద్రాలు నారాయణపేట పట్టణంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ గ్రౌండ్, ప్రభుత్వ బాలికల పాఠశాల, మార్కెట్ లైన్, పి హెచ్ ఈ ఎస్, శ్రీ హంసవాహిని, శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల విద్యార్థులు, ఎస్ వి ఎస్ జూనియర్ కళాశాల కేంద్రంలో రవితేజ, కృష్ణగోకులం, నారా యణ, కాకతీయ, కృష్ణవేణి, లిటిల్ స్టార్, శ్రీసాయి, బ్రిలి యంట్, మాడ్రన్ హై స్కూల్ విద్యార్థులు, కేజీబీవీ, సోషల్ వెల్ఫేర్, మైనార్టీ స్కూల్ విద్యార్థులకు అదే పాఠశా లలో పరీక్షకు హాజరు కావాల ని తెలిపారు.

# రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో ఏఐ వర్క్ షాప్ లో విద్యార్థులకు బోధన



చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండల కేంద్రంలోని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో శనివారం డిస్కవర్ ది పవర్ ఆఫ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అనే అంశం పై 8, 9, 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో హైదరాబాద్ లోని ప్రముఖ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సీనియర్ ఇంజనీర్ సురవరం కపిల్ పర్యవేక్షణలో ఏఐ ఇంజనీర్స్ గీతా ఛార్మి, నయోనిక లు విద్యార్థులకు బోధించారు. కంప్యూటర్ ల్యాబ్ లో ఏఐని విద్యార్థులు ఎలా ఉపయోగించుకోవాలో ప్రాక్టికల్ గా నేర్పించి, విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఏఐ సీనియర్ కపిల్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యను అందిస్తున్న పాఠశాల చైర్మన్ డాక్టర్ డీఎన్ కుమార్, ప్రతిభ గార్లు అభినందనీయులని, విద్యార్థులు విద్యతో పాటు పాఠశాల అందించే సౌకర్యాలను వినియోగించుకొని ఉన్నత స్థానాలను చేరుకోవాలని, ప్రపంచంతో పోటీ పడాలంటే ఆధునిక టెక్నాలజీను ప్రతీ ఒక్కరు నేర్చుకోవాలని సూచించారు. వర్క్ షాప్ ను విజయవంతంగా నిర్వహించిన కపిల్ వారి టీమ్ కి పాఠశాల డైరెక్టర్ హరిచరణ్, పిన్సిపాల్ వర్మరాజు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు, బోసుబాబు, ఉస్మాన్, క్రాంతి కుమార్, రాజా, సంగీత తదితర ఉపాధ్యాయులు వారికి సహకరించారు.

# కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు భయపడేది లేదు.

### - 13వ వార్డులో బిఆర్ఎస్ గెలుపు ఖాయం.

### - ఎవరీ సత్తా ఏంటో 13 తారీకు తెలుస్తుంది.

### - ప్రొసీడింగ్ లేకుండా సిసి రోడ్డు నిర్మాణపూ పనులు.

### - బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ వరాల శ్రీనివాస్ రెడ్డి.



లోకల్ గైడ్/ తాండూర్: కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు భయపడేది లేదని 13వ వార్డులో బిఆర్ఎస్ జండా ఎగరవేస్తామని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ వరాల శ్రీనివాసరెడ్డి, విఠల్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా 13వ వార్డులో గెలుపు తధ్యమని తెలిపారు. గతంలో 2.50 కోట్లతో 13 వ వార్డును అభివృద్ధి చేశాము. ఎన్నికల్లో ఓట్లు కొల్లగొట్టేందుకు ప్రోసిడింగ్ లేకుండానే వీధిలో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారని దుయ్యబట్టారు. గతంలో నేను పార్టీ నుంచి వెళ్లిపోవాలని పొమ్మనక పొగ పెట్టారని ఆరోపించారు.వార్డు ప్రజల సంపూర్ణ మద్దతు బిఆర్ఎస్ పార్టీకి ఉంది. తప్పకుండా గెలిచి తీరుతామని సవాల్ చేశారు.

# 13వ వార్డులో కారు జోరు.

- వార్డు ప్రజల నుంచి అపూర్వ ఆదరణ.

- గెలిచిన తర్వాత ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతాం.

- బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి సురేష్ నాయక్.



లోకల్ గైడ్/ తాండూర్: తాండూర్ మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో బిఆర్ఎస్ పార్టీకి వార్డు ప్రజలు అపూర్వ మద్దతు తెలుపుతున్నారని పార్టీ అభ్యర్థి సురేష్ తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... ఎన్ని అడ్డంకులు వేసినా బిఆర్ఎస్ గెలుపును ఆపలేరన్నారు. ఓట్ల కోసమే 13వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారని వ్యాఖ్యానించారు. తప్పకుండా గెలిచేది మేమే. 13వ తారీకు మున్సిపల్ పైన జెండా ఎగరడం పక్కా అన్నారు. ఈ కార్యక్రమంలో విఠల్ నాయక్,వరాల శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్ అభ్యర్థి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 07(లోకల్ గైడ్ న్యూస్):రానున్న వేసవి కాలంలో జిల్లాలోని అన్ని గ్రామాలలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్




హాలులో జిల్లాలోని గ్రామాల్లో వేసవి కాలంలో తాగునీటి సరఫరాకు సంబంధించి మిషన్ భగీరథ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలతో కలెక్టర్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ గాయత్రి, ఈఈ రామాంజనేయులు, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ లతో కలిసి వేసవిలో తాగునీటి సరఫరాకు సంబంధించి రూపొందించాల్సిన యాక్షన్ ప్లాన్‌పై సమీక్ష నిర్వహించారు. గత సంవత్సరంలో తాగునీటి సమస్యలు ఎదురైన గ్రామాలు, వాటికి తీసుకున్న పునరుద్ధరణ చర్యలు, జిల్లాకు అవసరమైన నీటి సామర్థ్యం, నీటి వనరుల స్థితిగతులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ, తాగునీటి సరఫరాకు సంబంధించిన అన్ని అంశాలపై సమగ్ర నివేదికను మిషన్ భగీరథ ఈఈలు, జిల్లా పంచాయతీ అధికారి త్వరితగతిన అందజేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు ప్రతి ఇంటికి తాగునీరు అందుతున్నదా లేదా అన్నది క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లు, రెండు పడక గదుల ఇళ్లు, వలస కార్మికులు నివసిస్తున్న కాలనీలు సహా అన్ని నివాస ప్రాంతాలకు తాగునీటి సరఫరా జరగేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా మిషన్ భగీరథ, పంచాయతీ శాఖలు సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని ఈ ప్రక్రియలో భాగస్వాములను చేయాలని ఎంపీడీవోలు, ఎంపీవోలను ఆదేశించారు. ప్రతి గ్రామపంచాయతీలో తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి, వాటి ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూడాలని సూచించారు. జిల్లాలోని గ్రామపంచాయ తీలలో తాగునీటి సరఫరాకు సంబంధించి ఏ చిన్న సమస్య ఉన్నా వెంటనే స్పందించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, డిఆర్డివో మేన శ్రీను, ఎంపీడీవోలు, ఎంపీవోలు, మిషన్ భగీరథ డిఈలు, ఏఈలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతో గెలుస్తున్నాం.

- 27వ వార్డు ప్రజల సంపూర్ణ మద్దతు.

- కౌన్సిలర్ అభ్యర్థి స్వరూప,మల్లేశం.




లోకల్ గైడ్/ తాండూర్: వార్డు ప్రజల సహకారంతోనే మున్సిపల్ ఎన్నికల్లో గెలువబోతున్నామని కౌన్సిలర్ అభ్యర్థి ఉప్పరి స్వరూప, మల్లేశం ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా పలువురు వార్డు ప్రజలు మాట్లాడుతూ... 27 వార్డులో స్వరూప గెలుపు ఖాయమని, భారీ మెజార్టీతో గెలిపిస్తామని మద్దతు తెలిపారు. కాగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతామని స్వరూప మల్లేశం భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ డైరెక్టర్ మల్లేశం, సీనియర్ నాయకులు ధౌలప్ప, మేరహాజ్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

ఫిబ్రవరి 9 నుండి ఆన్ లైన్ లో దరఖాస్తులు సమర్పించాలి

కొత్తగూడెం : లోకల్ గైడ్ :సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 202628 సంవత్సరానికి



జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఫిబ్రవరి 28తో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌరసంబంధాల అధికారికి సమర్పించాలన్నారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ ట్ట్రిజూ://ఱజూతీ.వశ్రీఖఅస్త్రుఖఱు.స్త్రశీజ.ఱఅ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలలో ఆన్ లైన్ దరఖాస్తులను ఫిబ్రవరి 9 నుండి సమర్పించాలని, అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం.

- సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో భారీగా నిధులు.

- 8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సాయప్పను గెలిపించండి.

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.



లోకల్ గైడ్/ తాండూర్: తాండూర్ మున్సిపల్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మున్సి పల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పట్టణం లోని 8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సాయప్పకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో మున్సిపల్ అభివృద్ధికి బారీగా నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. మున్సిపల్ అభివృద్ధి కోసం సిఎం రేవంత్రెడ్డి ఎన్ని నిధులైన ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అనేక పథకాలు, సంక్షేమాలు చేసిందని వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థి సాయప్పను గెలిపించండి... 8వ వార్డులో సమస్యలు అన్ని పరిష్కారం చేద్దామన్నారు. కాబట్టి మీ అమూల్యమైన ఓటును చేతి గుర్తుకు వేసి బారీ మెజార్టీతో గెలిపించాని వార్డు ప్రజలను కోరారు. కాగా అధికార పార్టీ అభ్యర్థుల గెలుపుతోనే మున్సి పల్ అభివృద్ధి జరుగుతుందన్నారు. అభివృద్ధి జరగాలంటే రాజీవ్ కాలనీ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని అభ్యరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలలో: 1.57లక్షల విలువ గల వస్త్రాలు,2.89 లక్షల నగదు పట్టివేత: టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు



నారాయణపేట ఫిబ్రవరి 7:లోకల్ గైడ్/మున్సిపల్ ఎన్నికల నిబంధ నలను కట్టుదిట్టంగా అమలు చేయాలనే జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు నారాయణపేట పట్టణ పరిధిలోని ఎర్రమన్ను గుట్ట చెక్‌పోస్ట్ వద్ద శనివారం టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వ ర్యంలో చెక్ పోస్ట్ పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా గుర్మిట్కల్ నుండి నారాయ ణపేట వైపు వస్తున వాహనంలో రూ. 1,57,420 విలువ గల దుస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ దుస్తులుమహమ్మద్ తాకి, నవాజ్, గుర్మిట్కల్‌కు చెందిన వారుతరలిస్తుండగా పట్టు కొని, మున్సిపల్ ఎన్నికల నిబంధనల మేరకు గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరిగిందని టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. అలాగే చెక్‌పోస్ట్ తనిఖీల సమయంలో అనుమానా స్పదంగా నగదు తరలిస్తున్న ఇద్దరి వద్ద నుంచి నగదును స్వాధీనంచేసుకున్నారు. మల్లికార్జున, బలిచక్రం, గుర్మిట్కల్ 1,80,000,జాఫర్1,09,300 మొత్తం 2,89,300 నగదును సీజ్ చేసి, ఎన్నికల నియమా వళి ప్రకారం గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సంద ర్భంగా టౌన్ ఎస్ఐ వెంకటే శ్వర్లు మాట్లాడుతూమున్సిపల్ ఎన్నికలు ప్రశాం తంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలంటే ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధ నలను తప్పనిసరిగా పాటించాలన్నారు. అను మతులు లేకుండా నగదు లేదా వస్తువులు తరలించ రాదని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నంత వరకు చెక్‌పోస్ట్‌ల వద్ద వాహనాల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకుం టామని స్పష్టం చేశారు.

## టీఈఓఎస్ కామారెడ్డి జిల్లా శాఖ డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ..



లోకల్ గైడ్ తెలంగాణ కామరెడ్డి ప్రతినిధి: కామారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ విస్తరణ అధికారుల కేంద్ర కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ుూజుూం 2026 డైరీ మరియు క్యాలెండర్ కామారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి మరియు టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు మరియు ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ నరాల వెంకట్ రెడ్డి మరియు కార్యదర్శి ముల్క నాగరాజు గార్ల చేతుల మీదుగా ఆవిష్కరించబడింది. ఇట్టి కార్యక్రమంలో.. టిఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి..కార్యదర్శి ముల్క నాగరాజు..కోశాధికారి ఎం దేవరాజు..ుూజుూం కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి..కార్యదర్శి ఎం రాఘవేంద్ర..ుూజుూం కేంద్ర సంఘం కోశాధికారి జె శ్రవణ్ కుమార్, టీఎన్జీవోస్ జిల్లా శాఖ కార్యవర్గ సభ్యులు.జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు..

విద్యార్థుల సమస్యలను తెలుసుకుంటున్న విద్యార్థి సంఘం నాయకులు మావురం

# శ్రీకాంత్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు



లోకల్ గైడ్ తెలంగాణ కామారెడ్డి ప్రతినిధి నిజాంబాద్ జిల్లా వర్ని మండల లోని స్థానిక కేజీబీవీ లో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, ఓ పత్రికా వార్త ప్రకటన ద్వారా విద్యార్థి సంఘం నాయకులు మావురం శ్రీకాంత్ తెలుసుకొని, ఎస్ వో గా పనిచేస్తున్న సరస్వతి మేడం సమయపాలన పాటించడం లేదని సరైన ఆహారం ఇవ్వడం లేదని తమ పిల్లల సమస్యలు పరిష్కరించాలని విద్యార్థినుల తల్లిదండ్రులు చెప్పడం జరుగుతుందని, బయట అపోహలు వినిపిస్తూ ఉన్నాయని నిజామాబాద్ ఉమ్మడి జిల్లా తెలంగాణ స్టూడెంట్ పరిషత్ జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ నిజామాబాద్ జిల్లా వర్ని మండలంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయమును సందర్శించి విద్యార్థినులతో మమేకమై మెనూ ప్రకారం విద్యార్థినిలతో మీకు సరైన ఆహారం అందుతుందా లేదా అని అలాగే తాగు నీటి సమస్యలేమన్నా ఉన్నాయా అంటూ విద్యార్థులతో అడగగా మాకు



ఎటువంటి సమస్యలు లేవు హాస్టల్ మొత్తంలో అన్ని సౌకర్యాలు మాకు బాగున్నాయని విద్యార్థి సంఘం నాయకులు మావురం శ్రీకాంత్ గారితో వర్ని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం విద్యార్థినిలు చెప్పడం జరిగింది తదుపరి విద్యార్థి సంఘం నాయకులు మావురం శ్రీకాంత్ మాట్లాడుతూ మీకు ఎటువంటి సమస్యలు ఉన్న విద్యార్థి నాయకునిగా మేము మీ వెంటే ఉంటామంటూ ఎటువంటి సమస్యలు ఉన్న విద్యార్థి సంఘాల నాయకులకు తమ సమస్యలను చెప్పుకోవాలంటూ వార్త పత్రిక ప్రకటనలో తెలియజేశారు..

## అవకాశవాదులను ఓడించండి...బిజెపిని గెలిపించండి

బిబిజెపి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్



నారాయణపేట ఫిబ్రవరి 7(లోకల్ గైడ్) మున్సిపల్ ఎన్నికల్లో అవకాశవాదులను ఓడించి బిజెపి అభ్యర్థులను గెలిపించాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం నారాయణపేట పట్టణంలోని5 వ వార్డు బిజెపి అభ్యర్థి ఎరుకలి రాఘవేంద్ర,6వ వార్డు బిజెపి అభ్యర్థి మంజుల రాఘవేంద్రారెడ్డి నీ గెలిపించాలని భారీ ర్యాలీ నిర్వహించి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్ మాట్లాడుతూ అవకాశవాదులు పట్టణాన్ని భ్రష్టు పట్టించారని అభివృద్ధి మరిచి అవినీతి పెంచేశారని అన్నారు. ప్రజలు ఎవరు ప్రజల కోసం పనిచేస్తారు అని గుర్తించి అభివృద్ధి కోసం బీజేపీకి పట్టం కట్టాలని కోరారు.

# దేశవ్యాప్త సమ్మె ఫిబ్రవరి 12 గురించి ఖమ్మం జిల్లా రవాణా శాఖ అధికారి జగదీష్ కి ఆటో, మోటార్ రంగా జేఏసీ వినతిపత్రం

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

కార్మికులకు అనువైన చోట అడ్డా లు ఏర్పాటు చేయాలి

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2019 రవాణా చట్టం రద్దు చేయాలి




ఖమ్మం:లోకల్ గైడ్:కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని జీవనభృతి 12000 చెల్లించాలని , సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని , రవాణా రంగంలో ఆటో కార్మికులు ఎంతో కీలకపాత్ర వహిస్తున్నారని తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు వల్ల ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని అన్నారు . ఆటో అడ్డా ల మీద కూర్చుని ఏ కిరాయి దొరుకుతుందా ఎవరు వస్తారు అని ఎదురుచూస్తున్నారు .అందులో భాగంగా ఖమ్మం జిల్లాలో కూడా రాపిడో లాంటి ప్రైవేట్ సంస్థలు వస్తున్న పరిస్థితి కనిపిస్తుంది . ఇప్పటికే కిరాయిలు లేక ఇబ్బంది పడుతున్న ఆటో కార్మికులకు రాపిడో లాంటి సంస్థలు గుది బండగ మారాయి . రవాణా కార్మికులకు ఓలా ఉబర్ లాంటి ప్రైవేట్ యాప్ రద్దుచేసి ఈఎంఐ కిస్తీలు ( ఫైనాన్స్ ) కట్టలేక ఆటోలను అమ్ముకొని రోడ్డున పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .ఎంతోమంది కార్మికులు ఉపాధి కోల్పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం మాత్రం స్పందించకపోవడం దుర్మార్గమని అన్నారు . ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలలో ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని ప్రతి ఆటో కార్మికునికి సంవత్సరానికి 12,000 జీవన భృతి వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఆటో కార్మికులు కిరాయిలు లేక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టి యు యాప్ ప్రవేశపెడతానని కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం 10 లక్షల రూపాయలు కల్పిస్తానని హామీ ఇచ్చినటువంటి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు . రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు రవాణా రంగ కార్మికుల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రిగాని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కానీ స్పష్టమైన ప్రకటన చేయకపోవడం వల్ల ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు . పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆటో కార్మికులకు జీవన భృతి చెల్లించినప్పుడు మరి తెలంగాణ రాష్ట్రంలో జీవన భృతి ఎందుకు చెల్లించరని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు . ఆటో కార్మికుల ప్రయాణం మొత్తం రోడ్డుమీదనే ఉండటంవల్ల వారి యొక్క జీవనం ప్రశ్నార్థకంగా మారిందని వారి సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఒక సమగ్ర చట్టం చేయాలన్నారు . రవాణా రంగ కార్మికులకు గుది బండగ మారిన 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని అన్నారు . ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ జీవన భృతి 12000 వెంటనే చెల్లించాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కార్మికులకు అనువైన చోట అడ్డా లు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి పాల్వంచ కృష్ణ , సీఐటీయూ జిల్లా ఉపేందర్ , ఏఐటీయూసీ పేరబోయిన మోహన్రావు , బిఆర్టియు షేక్ సత్తార్ , టి యు సి ఐ శ్రీను మరియు నాయకులు ఆజాద్ , నాగరాజు , దేవ , రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## మున్సిపల్ ఎన్నికల పై పకడ్బందీ ఏర్పాట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్...వెల్లడి




ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 07(లోకల్ గైడ్ న్యూస్): వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పగడ్బందీ ఏర్పాట్ల నడుమ మున్సిపల్ ఎన్నికలు విజయవంతం చేద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేల11వ తేదీన వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి లోని జనగామ, ఘన్పూర్, వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట మున్సిపాలిటీలకు జరిగే ఎన్నికల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం కమిషనరేట్ కార్యాలయములో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమావేశంలో ఎన్నికల సజావుగా నిర్వహించేందుకు చేపట్టిన చర్యలపై సంబంధిత పోలీస్ అధికారులకు వివరణనిచ్చారు. ఈ సమావేశం లో ఎన్నికల ముందు, ఎన్నికల రోజు, కౌంటింగ్ రోజున చేపట్టే పోలీస్ బందోబస్తు వివరాలను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు గాను అక్రమ మద్యం కట్టడి చేయడం తో పాటు, ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే విధంగా అందించే తాయిలాలపై పోలీస్ అధికారులు నిఘా పెట్టాలని, ఎవరైనా, ఎక్కడైనా ఓటర్లను భయబ్రాంతులకు గురి చేసే విధంగా వ్యవహరించే వారి పట్ల కఠినంగా వుండాలని. బ్యాలెట్ పత్రాల పంపిణీ, ఎన్నికల రోజున, చివరగా కౌంటింగ్ రోజున పెద్ద సంఖ్యలో బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని, సంబంధిత ఉన్నతాధికారులు ఎన్నికల నిర్వహణపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని. ఎన్నికల వేళ ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించే విధంగా పోలీస్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, పోలీస్ సిబ్బంది తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని సీపీ తెలిపారు. ఈ సమావేశం లో డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేంద్రనాయక్, కవిత, ఏ.ఎస్పీలు శుభం, చేతన్, ట్రైనీ ఐపిఎస్ మనీషా నెహ్రా తో పాటు ఏసీపీలు, ఇన్స్ స్పెక్టర్లు, ఎస్.ఐ లు తదితరులు పాల్గొన్నారు.

## నోటుకు ఓటును అమ్ముకోవద్దు

- జాతీయ మానవ హక్కుల కమిటీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఎజ్జ రాజయ్య




పెద్దపల్లి ఫిబ్రవరి 7 :.(లోకేల్ గైడ్)భారత రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు వజ్ర ఆయుధమని, ఓటును నోటు(డబ్బు)కు అమ్ముకోవద్దని జాతీయ మానవ హక్కుల పెద్దపెల్లి జిల్లా కమిటీ అధ్యక్షులు ఎజ్జ రాజయ్య అన్నారు. శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'అభ్యర్థి ఏ పార్టీ వాడో కాదు.. ఏ పాటి వాడో చూడాలి' అన్న కాళోజి మాటలు గుర్తు చేసుకొని ఓటర్లు నేరరాహిత్యం కలిగి, నీతి, నిజాయితీ, సేవా దృక్పథంతో నిస్వార్థంతో పనిచేసే అభ్యర్థులను ఎన్నుకోవాలన్నారు. ఎన్నికల రోజు సెలవు దినం కాదని, అధికారాన్ని ఎవరికి అప్పగించాలో నిర్ణయించే పవిత్ర దినమనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ' నా ఒక్క ఓటుతో ఏమి మారదు' అనే నిర్లక్ష్యం ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తుందన్నారు. ఓటు అమ్ముకోవడం అంటే భవిష్యత్తును అమ్ముకోవడమేనని డబ్బు తీసుకున్న ఓటరు ప్రశ్నించలేడన్నారు. ఎన్నికలు అంటే ప్రజాస్వామ్య పండుగల ఉండాలి కానీ నేడు డబ్బు పండుగలగా మారిపోయాయని వారు వాపోయారు. ఎన్నికల సంఘం కాగితాలకే పరిమితం వల్ల అభ్యర్థులు విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావున జిల్లాలోని రామగుండం కార్పొరేషన్ పెద్దపెల్లి సుల్తానాబాద్ మంథని మున్సిపాలిటీ ఓటర్లు విజ్ఞతతో ప్రజాస్వామ్య పరిరక్షణకై ఓటు వేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జాతీయ మానవ హక్కుల కమిటీ పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి బాపురెడ్డి ఎం రాజేష్. ప్రధాన కార్యదర్శి సందెల శ్రీనివాస్ తో పాటు రాష్ట్ర నాయకులు ఇంజం సాంబశివరావు, జిల్లా నాయకురాలు శ్రీదేవితో పాటు ఇ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ యువకులు అంటే ఇలా ఉండాలి



లోకల్ గైడ్ న్యూస్ కొందుర్గు:-ఆటలో గెలిచిన డబ్బులు గ్రామంకోసం ఖర్చుమొన్న ఇటీవల సంక్రాతి పండగ సందర్భంగా నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ లో గెలిచినా డబ్బులని తమ కోసం చాలా సొంతంగా ఖర్చు చేయకుండా గ్రామానికి పొంగల్ స్పీకర్ మైకులు ఏర్పాటు చేయడం జరిగింది. ఇంతకు ముందు గడ్డమీది పోచయ్య గారు ఏర్పాటు చేసిన గంట గంటకి అలారం కార్యక్రమానికి అంతరాయం కలగడం వల్ల మళ్ళీ ఈ మైకు సెట్టు ఏర్పాటుతో మళ్ళీ ప్రారంభం కాబోతుంది. గడ్డమీది పోచయ్య తను మొదలు పెట్టిన కార్యక్రమం మళ్ళీ మొదలు అవుతున్న వేల కృతజ్ఞతలు తెలిపారు. యువకులు చేసిన ఈ ఆలోచనికి గ్రామస్థులు ప్రశంసలు కురిపుస్తున్నారు. గ్రామ సర్పంచ్ పెద్దింటి జంగమ్మ శ్రీకాంత్ గారు మరియు గ్రామ డిప్యూటీ సర్పంచ్ కుంటోళ్ల నరేష్ వార్డు సభ్యులు కంటే మల్లేష్ గారు యువకుల కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామస్థులు గడ్డమీది పోచయ్య,నాగులపల్లి నర్సిములు, గడ్డమీది మహేష్, గుడిసె విజయ్, గుడిసె సాయి, ఒగ్గు నరేష్, భూపాల్,ఎర్కలి పోచయ్య, పిరంగి రాజు, ఫక్రుద్దీన్, పడమటి అనిల్,కుంటోళ్ల ప్రవీణ్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతో గెలుస్తున్నాం

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం.

- తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో భారీగా నిధులు.

- 20వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి జైదుపల్లి లక్ష్మిని గెలిపించండి.

20వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి జైదుపల్లి లక్ష్మి పుత్రుడు మురళి మాజీ కౌన్సిలర్




వికారాబాద్/ లోకల్ గైడ్: వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో.సాధ్యం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పట్టణం లోని 20వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి జైదుపల్లి లక్ష్మి ని మద్దతుగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జైదుపల్లి మురళి మాట్లాడుతూ.. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో మున్సిపల్ అభివృద్ధికి బారీగా నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. మున్సిపల్ అభివృద్ధి కోసం సిఎం రేవంత్రెడ్డి ఎన్ని నిధులైన ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అనేక పథకాలు, సంక్షేమాలు చేసిందని వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థి జైదుపల్లి లక్ష్మిని గెలిపించండి... 20వ వార్డులో సమస్యలు అన్ని పరిష్కారం చేద్దామన్నారు.కాబట్టి మీ అమూల్యమైన ఓటును చేతి గుర్తుకు ఓటు వేసి బారీ మెజార్టీతో గెలిపించాని వార్డు ప్రజలను కోరారు.కాగా అధికార పార్టీ అభ్యర్థుల గెలుపుతోనే మున్సి పల్ అభివృద్ధి జరుగుతుందన్నారు.అభివృద్ధి జరగాలంటే రాజీవ్ గృహ కల్ప ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని అభ్యరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

జిల్లాలోని విద్యాశాఖ అధికారులతో ఎఫ్.ఎల్.ఎన్ అమలు పై ప్రాథమిక తరగతి ఉపాధ్యాయులతో ప్రత్యేక సమీక్షా నిర్వహించిన కలెక్టర్



పెద్దపల్లి , ఫిబ్రవరి 07: (లోకల్ గైడ్)విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రంగంపల్లి లోని వెంకట పద్మ ఫంక్షన్ హాల్ లో ప్రాథమిక తరగతి ఉపాధ్యాయులతో ఎఫ్.ఎల్.ఎన్ (ఖీమీ), అమలు పై జిల్లాలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, జిల్లా, మండల విద్యాధికారులు తో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పిల్లలకు చదవడం,



రాయడం, బేసిక్ మ్యాథ్స్ వంటి కనీస విద్యా ప్రమాణాలు ప్రతి విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో ఎఫ్.ఎల్.ఎన్ కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. జిల్లాలో మిడ్ లైన్ పరీక్షా ఫలితాలతో పిల్లలు చదువుతున్నప్పటికి చదివింది అర్థం చేసుకోవడంలో కొంత వెనుకబడి ఉన్నట్లు గమనించామని, పిల్లలకు చదివింది అర్థమయ్యే గ్రహణ శక్తి అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి రోజూ ప్రత్యేకంగా రీడింగ్ కోసం సమయం కేటాయించినప్పటికి కొంత వెనుకబడి ఉన్నామని, ప్రత్యామ్నాయ ప్రణాళికలు అమలు చేస్తూ మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రాథమిక విద్యార్థులో సరైన విద్యా ప్రమాణాలు ఉన్న విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉందని, ఇది చాలా ఆందోళనకర పరిస్థితులను సూచిస్తుందని కలెక్టర్ తెలిపారు.ఒకటిన్నర నెల తర్వాత జరిగే తుది పరీక్షల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాల వివరాలను సరిగ్గా నమోదు చేయాలని అన్నారు. మనం ఎక్కడ వెనుకబడి ఉన్నామో గమనించి అక్కడ మన పిల్లలు ఇంప్రూవ్ అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. పాఠశాల తరగతి గదిలో ఉన్న విద్యార్థులలో కనీసం 80 శాతం పిల్లలకు చదవడం , 60 శాతం రాయడం, 90 శాతం నెంబర్ ల గుర్తింపు , 80 శాతం బేసిక్ మ్యాథ్స్ ప్రమాణాలు అందేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు ఏ రంగంలో వెనుకబడి ఉన్నారో గమనించి అక్కడ అధిక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు. ఎం.ఈ.ఓ లు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు క్రమం తప్పకుండా పాఠశాలలను సందర్శించి, ఎఫ్.ఎల్.ఎన్ (తొలిమెట్టు) కార్యక్రమం అమలవుతున్న తీరును నిరంతర పర్యవేక్షించాలని, పాఠశాల విద్య లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించడం ద్వారా వారి సామర్థ్యాలు మేరుగుపడతాయని కలెక్టర్ అన్నారు.విద్యార్థులకు బోధనా ఉపకరణాలు సులభంగా అర్థమయ్యేలా టి.ఎల్.ఎమ్ ను విద్యార్థులు వినియోగించుకోవాలని ,పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయుల చర్యలు తీసుకోవాలి కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ నరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి శారద, ప్లానింగ్ సెక్టోరియల్ ఆఫీసర్ మల్లేష్ గౌడ్ ఎం.ఈ.ఓలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికలలో 18వ వార్డు అభ్యర్థి శెట్టుపల్లి రఘురాం విస్తృత ప్రచారం





అశ్వారావుపేట, లోకల్ గైడ్: రాజకీయం అంటే అధికారం కాదని, అట్టడుగు వర్గాలకు అండగా నిలబడే ఒక గొప్ప అవకాశం అని నమ్మి జనంలోకి వచ్చానని, యువ నాయకుడు శెట్టిపల్లి రఘురాం పేర్కొన్నారు. ఒకవైపు సుఖవంతమైన ఉద్యోగం, మరోవైపు అండగా నిలిచే కుటుంబ నేపథ్యం ఉన్నప్పటికీ, వాటన్నింటినీ వదిలి ప్రజల కోసం ప్రజల మధ్య ఉండాలనే సంకల్పంతో రాజకీయ బాట పట్టానన్నారు. నేడు అశ్వారావుపేట మున్సిపాలిటీ 18వ వార్డు బిఆర్ఎస్ పార్టీ నుండి కౌన్సిలర్ అభ్యర్థిగా కారు గుర్తుపై పోటీ చేస్తూ అండదండలు అందించాలని కోరుతున్నారు. చదువుకున్న చదువుకు తగ్గట్టుగా మంచి ఉద్యోగంలో స్థిరపడిన రఘురాం, కేవలం తన ఎదుగుదల కంటే పది మందికి సాయపడటంలోనే తృప్తి ఉందని భావించారు. తన ఊరి ప్రజల కష్టాలు, వార్డులోని సమస్యలు చూసి చలించిన ఆయన, యువత తలచుకుంటే మార్పు సాధ్యమని నిరూపించేందుకు ఎన్నికల బరిలో నిలిచారు. 18వ వార్డులో ప్రతి గడపకూ ఆయన సుపరిచితులే. నామినేషన్ వేసిన నాటి నుండి నేటి వరకు, ఆయన చేస్తున్న ప్రచారం ప్రజల్లో కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. నేను మీ ఇంట్లో బిడ్డను మీ కష్టసుఖాల్లో తోడుండే అన్నను, తమ్ముడిని. నాకు ఒక్క అవకాశం ఇచ్చి చూడండి, 18వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాను అంటూ ఆయన చేస్తున్న అభ్యర్థన ఓటర్ల మనసు గెలుచుకుంటోంది.ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో, కారు గుర్తుపై పోటీ చేస్తున్న రఘురాం, సంక్షేమ పథకాలను ప్రజల చెంతకు చేర్చడమే తన ప్రధాన లక్ష్యమని చెబుతున్నారు. ముఖ్యంగాబడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వ ఫలాలు అందేలా చూడటం. వార్డులో మౌలిక సదుపాయాలు రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు కల్పన. యువతకు మార్గదర్శకంగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం. అశేష జనవాహిని మద్దతు కూడగట్టడం తన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రచారంలో భాగంగా రఘురాంకు వార్డు ప్రజల నుండి బ్రహ్మరథం పడుతున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు ఆయనకు మంగళహారతులు పడుతూ దీవిస్తున్నారు. యువత అంతా ఏకమై మన రఘురాంను గెలిపించుకుందాం అంటూ స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. అశ్వారావుపేట 18వ వార్డు భవిష్యత్తు మారాలన్నా, అభివృద్ధి పరుగులు తీయాలన్నా అంకితభావం కలిగిన శెట్టిపల్లి రఘురాం వంటి యువ నాయకత్వం అవసరమని, రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి, రఘురాంను భారీ మెజారిటీతో గెలిపించి, వార్డు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారు కోరుతున్నారు.

## మేము సైతం అంటూ జూలూరుపాడు జన సైనికులు.

ప్రశ్నించే తత్వం ప్రజాసేవకు అంకితం ఇదే జేనసేన సిద్దాంతం.

జన సేన మండల అధ్యక్షులు ఉసికల రమేష్.

జనసేన




జూలూరుపాడు, లోకల్ గైడ్ : ఫిబ్రవరి 8 : కొత్తగూడెం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారానికి బయలుదేరిన జూలూరుపాడు మండల జనసైనికులు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి మున్సిపాలిటీ ఎన్నికలలో జనసేన పార్టీ ఎన్నికల బరిలో నిలిచింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో జనసేన పార్టీ బీఫామ్ తో 22 స్థానాలలో పోటీలో ఉండగా వారి గెలుపు కొరకు మున్సిపాలిటీలో బరిలో జనసేన అభ్యర్థులకు అండగా నిలుస్తాము అని జూలూరుపాడు మండలం నుండి జనసైనికులు, వీర మహిళలు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభిమానులు భారీగా తరలి వెళ్లనున్నామని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఉసికల రమేష్,మండల నాయకులు తాటికొండ చలపతిరావు, చలమల విజయ్ లు తెలిపారు. ఈ సమావేశానికి తాటికొండ చలపతిరావు, చలమల విజయ్,పర్స నాగరాజు, పురేటి ఉదయ్ కిరణ్, సారంగి మల్లికార్జున్, గణప సాయి, ధర్మరాజుల బన్నీ,యాస రాకేష్, రేగుముడి పుల్లారావు, నిమ్మటూరి తరుణ్, మద్దిబోయిన యల్లేశ్వరావు, చేతుల సాయి కిరణ్ లు పార్టీ కార్యకర్తలు, జన సైనికులు హాజరయ్యారు.

## పుర జోరులో సింగరేణి సర్పంచుల హోరు




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 7 : వైరా మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారా జోరులో ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు వైరా 12వ వార్డు అభ్యర్థి మిట్టపల్లి కృష్ణవేణి హస్తం గుర్తుపై పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపును కాంక్షిస్తూ సింగరేణి మండలం సర్పంచులు వాంకుడోత్ హనుమంతరావు, తేజవత్ రమేష్ , బానోతు రూప్లా, మోతి వీరస్వామి తేజావత్ బాబురావు, కల్తి భద్రం, గుగులోతు వీరన్న, గూగుల్ శీను, అజ్మీరా చిట్టిబాబు, బానోతు చందర్, బానోతు రామ్మూర్తి నాయక్, ఆంగోత్ ఠాగుర్, తదితరులు పాల్గొన్నారు

## వైరా పురా జోర్లో కారేపల్లి నాయకుల హోవ



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 7 : కారేపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వైరా మునిస్పిపల్ ఎలక్షన్స్ అభ్యర్థులా విజయాన్ని ఆకాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు కల్పించిన పథకాల ను అభ్యర్థులు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో గొప్పద్దన్నాని గురించి ప్రజలకు అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వైరా మునిస్పల్ అభ్యర్థి గెలుపు కొరకు వైరా వీధుల్లో ముమ్మరంగా ప్రచార జోరును కొనసాగించటం జరిగింది. ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో వైరా మునిస్పల్ ఎలక్షన్స్ లో ముమ్మరంగా కాంగ్రెస్ పార్టీ 12 వ వార్డ్ అభ్యర్థి గెలుపు కొరకు ప్రచార జోరు ముమ్మరంగా సాగుతుంది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గోని అభ్యర్థి విజయం కొరకు అహర్నిశలు కష్టపడుతూ ఉన్నారు. ఈ కార్యక్రమం లో కారేపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎం పీ పీ బానోత్ దేవాల్ల నాయక్, మాజీ సోసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, గాదెపాడు సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్లలో అప్పుల రాష్ట్రంగా మార్చిన కేసీఆర్

- అప్పులు తీర్చలేక తిప్పలు పడుతున్నం

- ఇప్పుడిప్పుడే రాష్ట్రం కోలుకుంటుంది

- సంక్షేమ పథకాలు గడప గడపకు చెర్చే బాధ్యత నాది

తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



లోకల్ గైడ్ వికారాబాద్:పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం వికారాబాద్ పట్టణంలోని గంగారం కాలనీలో కాంగ్రెస్ మునిసిపల్ చైర్మన్ అభ్యర్థి గడ్డం అనన్యతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పులు తీర్చడానికి చాల తిప్పలు పడాల్సి వచ్చిందన్నారు. సంక్షేమ పథకాలను గడప గడపకు తెచ్చే బాధ్యత తీసుకుంటా అనన్నారు. పెన్సన్ లు, ఇందిరమ్మ ఇండ్లు అర్హులందరికీ అందజేస్తామని హామి ఇచ్చారు. జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ లను గెలిపించాలని కోరారు. వికారాబాద్ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం: గడ్డం అనన్యవికారాబాద్ పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి గడ్డం అనన్య అన్నారు. స్పీకర్ ప్రసాద్ కుమార్ తో కలిసి గంగారంలో ఆమె ప్రచారం నిర్వహించారు. ప్రతీ పథకాన్ని ఇంటింటి చేర్చుతానని హామి ఇచ్చారు. అదేవిధంగా వికారాబాద్ పట్టనాన్ని తెలంగాణ లోనే మొదటి స్థానంలో నిలబెడతానని చెప్పారు. గంగారం 27వ వార్డులో కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రాకేశ్ ను గెలిపించాలని కోరారు.

## గెలిపించే బాధ్యత మీది... అభివృద్ధి బాధ్యత నాది



వనపర్తి జిల్లా ఫిబ్రవరి 07 ( లోకల్ గ్రేడ్ )వనపర్తి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 25వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శాతర్ల రామకృష్ణ గడపగడపకు ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేసి ప్రజలు మమ్మల్ని గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శాతర్ల రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రచారంలో భాగంగా వారు ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. నిస్వార్ధంగా ప్రజాసేవ చేయాలన్న సంకల్పంతో రాజకీయల్లోకి వచ్చానని ఓటర్లతో వారన్నారు. వ్యవసాయ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చానని ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తిగా ప్రజా పాద సేవ చేస్తాను. ఘణపురం మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్ మాట్లాడుతూ..గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు రాష్ట్రంలో సజీవంగా ఉన్నాయన్నారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధి ధ్యేయంగా 25వ వార్డులో మిగిలిపోయిన పనులను మళ్లీ పునర్ ప్రారంభిస్తామని ఆయన అన్నారు. 25 వ వార్డును ఆదర్శవార్డుగా తీర్చిదిద్దేందుకు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శాతర్ల రామకృష్ణ కట్టుబడి ఉంటారని ఆయన అన్నారు.మాజీ జడ్పీటీసీ చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూ...మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మిషన్ భగీరథ మిషన్ కాకతీయ వృద్ధులకు వృద్ధాప్య, వితంతువులకు పెంఛన్ పుట్టిన పసికూన మొదలు పండు ముసలి వరకు సంక్షేమ పథకాలు నిస్వార్ధంగా అందించార న్నారు.ఓటర్లకు ఏ కష్టం వచ్చినా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శాతర్ల రామకృష్ణ వెన్నంటి ఉంటారని వార్డు లో అండర్ డ్రైనేజీ,సిసి రోడ్లు, వీధిలైట్లు సీసీ కెమెరాలు మొదలగు ఇతర ప్రజా సంక్షేమానికి పాటుపడుతారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజ్ కుమార్, శివన్న,సురేందర్, లోకాజీ, జయమ్మ, చోటు, అఖిలేందర్, వార్డులో భారీ సంఖ్యలో మహిళలు, యువకులు పెద్దలు పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.....

# ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బాల స్వాస్థ్య శిబిరం విజయవంతం



( లోకల్ గైడ్ షాద్ నగర్)ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 010 సంవత్సరాల వయస్సు గల పిల్లల కోసం ఫరూక్ నగర్ మండలం కాశిరెడ్డిగూడ మరియు చింతగూడ గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో నిలోఫర్ ఆసుపత్రి నుండి వచ్చిన బాల వైద్య నిపుణులు డాక్టర్ మునీషా, డాక్టర్ వంశీ, డాక్టర్ రవితేజ



పిల్లలకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సేవలు మరియు సూచనలు అందించారు. ఈ శిబిరం ద్వారా పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రుల్లో అవగాహన పెంపొందించడం ముఖ్య లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రగతి సీనియర్ కోఆర్డినేటర్ ద్యాగ శంకర్ పూర్తిగా పర్యవేక్షిస్తూ, పోషకాహార లోపం నిర్మూలనలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, యువత, గ్రామస్తులు అందరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. "చేయి చేయి కలుపుదాం పోషకాహార లోపాన్ని నిర్మూలిద్దాం" అనే నినాదాన్ని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలని కోరారు. అప్పుడే ఆరోగ్యవంతమైన గ్రామాలను నిర్మించగలమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బాల స్వాస్థ్య చీఫ్ కోఆర్డినేటర్ జగదీష్, శ్రుతి, సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ మురళీ కృష్ణ, జీరో మల్న్యూట్రిషన్ కోఆర్డినేటర్ లావణ్య, ప్రగతి, కార్తిక్, శ్రీకాంత్‌తో పాటు ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు మరియు గ్రామస్తులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

# ప్రజల చేత ప్రజల కోసం కాంగ్రెస్....
# షాద్ నగర్ అభివృద్ధి కోసం చేయి గుర్తుకు ఓటు వేయండి

**తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి కేశంపేట మండలం మాజీ జెడ్పిటిసి**



( లోకల్ గైడ్ షాద్ నగర్)మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా షాద్నగర్ లోని 21వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి జానంపేట నాగమణి ముధిరాజ్ ను గెలిపించాలని ఓటర్ మహాశయులను అభ్యర్థిస్తూ ముమ్మరంగా ప్రచారం నిర్వహించిన మాజీ జెడ్పిటిసి విశాల మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు. ఈ సందర్భంగా వార్డు వ్యాప్తంగా ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు.వార్డులోని వివిధ కాలనీల్లో పర్యటించి ప్రజలతో మమేకమై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందని, ప్రజల విశ్వాసమే తమకు అసలైన బలమని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ దశలవారీగా పరిష్కారాలు చూపుతామన పేర్కొన్నారు.



# 4వ వార్డ్ కౌన్సిలర్‌గా గొల్ల శ్రీశైలం యాదవ్‌ను గెలిపించాలని

**ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్**



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పఠాన్ చేరు మండలం చిట్కుల్ పరిధిలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ 4వ వార్డ్ కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్న మాజీ మండల అధ్యక్షులు గొల్ల శ్రీశైలం యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పాల్గొని, ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీసీ వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసే నాయకులను తప్పనిసరిగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని, అందులో భాగంగానే శ్రీశైలం యాదవ్‌కు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీసీ నాయకులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాములేటి యాదవ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.కే.సాయన్న ముదిరాజ్, బీసీ ఐక్యవేదిక ఆర్గనైజింగ్ సెక్రటరీ హరికృష్ణ చారి, కార్యదర్శి మారుతి ముదిరాజ్‌తో పాటు ఇతర బీసీ నాయకులు పాల్గొన్నారు. చిట్కుల్ 4వ వార్డ్‌తో పాటు 8వ వార్డ్, పరిసర ప్రాంతాలలో మహిళలు, యువత, పెద్ద సంఖ్యలో కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రజలను కలిసి, కుటుంబ సభ్యులతో మాట్లాడి, తప్పనిసరిగా ఓటు వేసి శ్రీశైలం యాదవ్‌ను గెలిపించాలని కోరారు. శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కాంగ్రెస్ కు ఓటు వేయడం అంటే అభివృద్ధి, సంక్షేమానికి ఓటు వేయడం

**తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి కేశంపేట మండలం మాజీ జెడ్పిటిసి**

**23వ మరియు 24వ వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులు అగ్గనూరు బస్వం మరియు విశాల విశ్వంలకు ప్రజల నుండి భారీ మద్దతు(**






లోకల్ గైడ్ షాద్ నగర్)మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా షాద్నగర్ లోని 23వ మరియు 24వ వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులు అగ్గనూరు బస్వం మరియు విశాల విశ్వంల ను గెలిపించాలని ఓటర్ మహాశయులను అభ్యర్థిస్తూ ముమ్మరంగా ప్రచారం నిర్వహించిన మాజీ జెడ్పిటిసి విశాల మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు. ఈ సందర్భంగా వార్డు వ్యాప్తంగా ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు.వార్డులోని వివిధ కాలనీల్లో పర్యటించి ప్రజలతో మమేకమై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందని, ప్రజల విశ్వాసమే తమకు అసలైన బలమని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ దశలవారీగా పరిష్కారాలు చూపుతామన పేర్కొన్నారు.

# తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలిగా కుమారి అబ్దేశి సదాలక్ష్మి నియామకం.



రాజేంద్రనగర్ ఫిబ్రవరి 7, (లోకల్ గైడ్ ): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల మానిటరింగ్ కమిటీ సభ్యురాలుగా కుమారి అబ్దేశి సదాలక్ష్మి నియమితులయ్యారు. ఈమేరకు శనివారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో ఈ ఎన్నికల మానిటరింగ్ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని మార్టిన్ కమిటీ సభ్యురాలు ఏ సదాలక్ష్మి తెలిపారు. కటకం మృత్యుంజయ చైర్మన్ గా నలుగురు కన్వీనర్లు మరో పదిమంది సభ్యులుగా నియమిస్తూ ఈ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కమిటీలో తనకు అవకాశం కల్పించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఈ మున్సిపాలిటీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీ మున్సిపల్ కార్పొరేషన్ లకు ఇన్చార్జిలను నియమించడం జరిగిందన్నారు. అయితే ఇప్పుడు ఏర్పాటు చేసిన ఈ కమిటీ ఆయా ఎన్నికల పర్యవేక్షణ, ఇన్చార్జిలా పనితీరు ఎన్నికల సరళిని పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రజలు మున్సిపాలిటీ,మున్సిపల్ కార్పొరేషన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఆమె ఓటర్ మహాశయులను కోరారు.

# షాద్ నగర్ లో రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్షిప్

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఫరూక్నగర్ ఎంఈఓ మనోహర్**

**భారీగా పాల్గొన్న కరాటే విద్యార్థులు**



( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్నగర్ పట్టణంలోని వి కన్వెన్షన్ హాల్లో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్షిప్ ఘనంగా ముగిసింది. యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీ ల్లో వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొన్నారు. యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ సాయినాథ్ యాదవ్ ఆధ్వర్యంలో ఛాంపియన్షిప్ నిర్వహించడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫరూక్నగర్ మండల విద్యాధికారి మనోహర్ మరియు ఇండియన్ హైట్ స్కూల్ చైర్మన్ విశ్వేశ్వర్, డాక్టర్ కార్తీక్ మరియు అడ్వకేట్ రమేష్ పాల్గొని ఛాంపియన్షిప్ పోటీలను ప్రారంభించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ... కరాటే వల్ల విద్యార్థులకు మానసిక శారీరక శక్తి పెరుగుతుందని మరియు విద్యార్థులకు చదువులపై ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. చదువుతోపాటు ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమైన ప్రతి ఒక్కరు క్రీడల్లో రాణించాలని అన్నారు. విద్యార్థు లు గ్రామీణ స్థాయి నుంచి జాతీయస్థాయి వరకు ఎదగాలని ఎంఈఓ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మాస్టర్ నరేందర్ నాయక్, ఉత్తేజ్ యాదవ్, గోపి నాయక్, పీరు నాయక్, వినయ్, హార్షిక,భాను, మౌనిక, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులకు.
# పని ఒత్తిడిలో వచ్చే స్ట్రోక్ పైన అవగాహన సదస్సు నిర్వహించారు.




కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 07 (లోకల్ గైడ్ ప్రతినిధి)పని ఒత్తిడిలో వచ్చే స్టాక్స్ పైన పోలీసులకు



బాలానగర్ పోలీస్ స్టేషన్లో పోలీసులకు 'స్ట్రోక్' అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్ఎన్సీ హాస్పిటల్ న్యూరాలజిస్ట్ డాక్టర్ సి.రమేష్ పని ఒత్తిడిలో ఉన్నప్పుడు స్ట్రోక్ లక్షణాలు, నివారణా మార్గాలపై అవగాహన కల్పించారు. పని ఒత్తిడితో స్ట్రోక్ ముప్పు పెరుగుతుందని హెచ్చరించారు. బాలానగర్ సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ.. సిబ్బందికి ఫిట్నెస్ పైన ఇలాంటి అవగాహన సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.

# పోలింగ్ నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించాలి:

**మైక్రో అబ్జర్వర్ల శిక్షణ తరగతుల్లో సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమొహాన్**



లోకల్ గైడ్ తెలంగాణ కామరెడ్డి ప్రతినిధి:ఎన్నికలలో కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని మైక్రో అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించాలని సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ అన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఆయన తెలిపారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో పోలింగ్ తీరుతెన్నులను సూక్ష్మ స్థాయిలో పరిశీలించేందుకు నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో మధ్యాహ్నం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ, మైక్రో అబ్జర్వర్ల కు ఆయా ప్రాంతాల పోలింగ్ కేంద్రాలలో పరిశీలన బాధ్యతలు కేటాయించడం జరుగుతుందన్నారు. పోలింగ్‌కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకుంటేనే పోలింగ్ నిర్వహణను సమర్థవంతంగా పర్యవేక్షించగలుగుతారని తెలిపారు. ముఖ్యంగా పోలింగ్‌కు ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు చేరుకుని పోలింగ్ సిబ్బందికి అందించే సామాగ్రి సక్రమంగా చేరుకుందా లేదా పరిశీలించాలని, పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని నిబంధనలకు అనుగుణంగా మాక్ పోలింగ్ నిర్వహించారా లేదా అన్నది పరిశీలించాలని, మాక్ పోలింగ్ అనంతరం చేపట్టే పోలింగ్ ప్రక్రియలు పూర్తిగా పారదర్శకంగా, ఎన్నికల నిబంధనల మేరకు జరుగుతున్నాయా లేదా అన్నది నిశితంగా గమనించాలని తెలిపారు. గమనించిన అంశాలను తక్షణమే జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాల పై ఆరా తీయాలని,



పోలింగ్ కేంద్రాలలో ప్రిసైడింగ్ అధికారి, సహాయ ప్రిసైడింగ్ అధికారి , ఇతర పోలింగ్ సిబ్బంది విధులను గమనించాలని తెలిపారు. పోలింగ్ ప్రారంభమైనప్పటి నుండి పూర్తయ్యేంత వరకు అన్ని అంశాలను గమనిస్తూ, ఎప్పటికప్పుడు వాటిని జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైక్రో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మరింత ప్రత్యేక దృష్టి సారించాలని,పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అందించిన శిక్షణ తరగతుల్లో సూచించిన అంశాలను సమగ్రంగా అవగాహన చేసుకుని సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. మాస్టర్ ట్రైనర్ తద్వాయి శ్రీనివాస్ పోలింగ్ ప్రక్రియ, మైక్రో అబ్జర్వర్ల విధులుబాధ్యతలు, ప్రిసైడింగ్ అధికారులతో సమన్వయం, నివేదికల ప్రాధాన్యత తదితర అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రాజు, లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచార భేరి షబ్బీర్ అలీ, అజారుద్దీన్ బిజెపి బిఆర్ఎస్ పార్టీల పై ధ్వజం

**ఈ ప్రచారంలో మహిళా కమిషన్ చైర్ పర్సన్ పాల్గొన్నారు**



లోకల్ గైడ్ :పట్టణంలోని 19, 20, 21, 22, 23, 24, 25 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజహారుద్దీన్ ఉధృత ప్రచారం నిర్వహించారు.ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న నాయకులు, హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ అహంకారం వీడితేనే అభివృద్ధి సాధ్యం స్థానిక ఎమ్మెల్యేపై నిప్పులు చెరిగారు.ఎమ్మెల్యే గెలిచినప్పటి నుండి ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదు. గతంలో ఏమీ చేయని వ్యక్తి, రేపు చేస్తాడనే నమ్మకం మాకు లేదు, ప్రజలకు అసలే లేదు.అధికార గర్వం ఇద్దరు ముఖ్యమంత్రులను ఓడించానని చెప్పుకోవడం తప్ప, కామారెడ్డి కోసం ఆయన సాధించిన ఘనత ఒక్కటీ లేదు. అధికార అహం నెత్తికెక్కితే చిన్న, పెద్ద అనే వ్యత్యాసం ఉండదు. కేసీఆర్ అంతటి వాడే తన అహంకారంతో నేడు కనుమరుగయ్యే పరిస్థితి వచ్చిందని గుర్తుంచుకోవాలి.ప్రజా సేవకులే గెలవాలి ఎన్నికల్లో గెలిచే అభ్యర్థులు మృదు స్వభావులై ఉండాలి.వార్డులోని ప్రతి సమస్యను తమ ఇంటి సమస్యగా భావించి పరిష్కరించే వారికే ప్రజలు పట్టం కట్టాలి. అభివృద్ధికి ఓటు వేయండి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఇతర పార్టీల అభ్యర్థులు గెలిస్తే సమన్వయ లోపంతో అభివృద్ధి కుంటుపడుతుంది. ప్రతి ఒక్కరూ ఆలోచించి, అభివృద్ధిని కోరుతూ కాంగ్రెస్‌కు ఓటు వేయాలి.రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ స్వర్ణయుగంమంత్రి మహమ్మద్ అజహారుద్దీన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం నడుస్తోంది. రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీలను యుద్ధ ప్రాతిపదికన అమలు చేస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలు సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి. రైతు భరోసా రైతులకు ఎకరాకు రూ. 6,000 చొప్పున పెట్టుబడి సాయం అందిస్తూ వ్యవసాయాన్ని పండుగ చేస్తున్నారు. ఉద్యోగ నియామకాలు: గత రెండేళ్లలో దాదాపు 51,000 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగుల ఆశాజ్యోతిగా నిలిచారు. మైనారిటీ సంక్షేమం కోసం మైనారిటీల విద్య, ఆర్థికాభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి, వారిని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. అభివృద్ధి కొనసాగాలంటే స్థానిక సంస్థల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలిఅని అజారుద్దీన్ ప్రజలకు పిలుపునిచ్చారు.నేరేళ్ల శారద మాట్లాడుతూనాడు ఇందిరమ్మ పాలనలో మహిళలకు అండగా ఉన్న కాంగ్రెస్ పార్టీ, నేడు తెలంగాణలో మళ్ళీ అభయహస్తంగ్యారంటీల ద్వారా మహిళా సాధికారతకు బాటలు వేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మన ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం కాకుండా, చేతల్లో మహిళల ఆర్థిక, సామాజిక భద్రతను చాటుతోంది. అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు, స్థానిక నాయకులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

**కౌంటింగ్ ప్రక్రియను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించాలి : సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్**




లోకల్ గైడ్ తెలంగాణ కామరెడ్డి ప్రతినిధి 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్ లు పాల్గొని కౌంటింగ్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, కౌంటింగ్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. కౌంటింగ్ సమయంలో ప్రతి దశలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా సమన్వయంతో పని చేయాలని కౌంటింగ్ సిబ్బందికి సూచించారు. అలాగే ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ, తమ విధులను నిబద్ధతతో, బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు. అంతకుముందు మాస్టర్ ట్రైనర్లు తద్వాయి శ్రీనివాస్, నర్సింగరావు పాల్గొని, ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన నిబంధనలు, విధి విధానాలు, చెక్ లిస్టులు, వివిధ ఫారాలు, లెక్కింపు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, లోపాలు తలెత్తకుండా పాటించాల్సిన అంశాలను సవివరంగా వివరించి అవగాహన కల్పించారు. అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పూర్తి నిష్పక్షపాతత్వం, పారదర్శకతతో పాటు ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా పాటించడం అత్యంత అవసరమని సూచించారు. అలాగే రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేస్తూ, ఎలాంటి చిన్న తప్పిదానికి కూడా అవకాశం లేకుండా విధులు నిర్వర్తించాలని అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ సూపర్వైజర్లు మరియు అసిస్టెంట్ సూపర్వైజర్లు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి, తమ బాధ్యతలను అత్యంత జాగ్రత్తగా, సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో, చట్టబద్ధంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అవగాహన కౌంటింగ్ సిబ్బందికి కల్పించబడిందని, ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత కౌంటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాయిదా పడిన ఇసుక వేలం

:శంకరపట్నం తహసీల్దార్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ఇసుక మట్టి వేలంపాట వాయిదా పడింది. డిప్యూటీ తహసీల్దార్ ఆధ్వర్యంలో వేలంపాటను నిర్వహించగా, మొత్తం రూ.35,100 విలువతో వేలంపాట ప్రారంభించారు. వేలంపాటలో పాల్గొనే వారివద్ద ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున డిపాజిట్‌గా స్వీకరించారు. ఈ వేలంపాటలో ముగ్గురు పాల్గొనగా, కేవలం రూ.8,000 మాత్రమే ధర రావడంతో సరైన ధర రాలేదని అధికారులు భావించి వేలంపాటను వాయిదా వేశారు. మరో తేదీని త్వరలోనే నిర్ణయించి వేలంపాటను నిర్వహిస్తామని డిప్యూటీ తహసీల్దార్ తెలిపారు.

# అత్యుత్తమ ఫలితాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

పాలమూరు యూనివర్సిటీ గత సంవత్సరం నవంబర్ లో నిర్వహించిన 1, 3, 5వ సెమిస్టర్ పరీక్షల ఫలితాలలో మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మొదటి సెమిస్టర్ విభాగం నుంచి అపూర్వ 9.64, కె జ్యోతి 9.12, జస్వంత్ 9.0, ఇందుప్రియ 8.48, మూడో సెమిస్టర్ నుంచి కావేరి 8.72, ఆశ 8.44, హారతి 7.60, ఐదవ సెమిస్టర్ నుంచి పి సునీత 8.40, చైత్రిక 7.96, శరణ్య 7.84 అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ఈ. నారాయణ గౌడ్, అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.

# 8 వ వార్డు లో కాంగ్రెస్ అభ్యర్ధి జోరుగా ఇంటింటి ప్రచారం

మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో 8.వ వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి జుట్ల అనిత,కావలి సునీత, రాజ్యలక్ష్మి ప్రచారం జోరు గా కొనసాగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం,తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో మక్తల్ మున్సిపాలిటీ లో చాలా అభివృధి కార్యక్రమాలు జరిగాయని,రానున్న రోజుల్లో 8 వ వార్డు అభివృద్ధి చేయటానికి కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్ధి జుట్ల అనిత కు కాలనీప్రజలు ఆశీర్వదించి ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పథకాలలో మన కాలనీ రోడ్లు.,డ్రైనేజీలు,వీధి లైట్స్,ఇందిరమ్మ ఇండ్లు,మంచి నీటి వసతి, కాలనీ వాసుల పలు సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికి ముందు ఉంటాననీ అభ్యర్థి తెలిపారు,ఈ ప్రచార కార్యక్రమంలో కావలి ఆంజనేయులు, కే చెన్నయ్య గౌడ్,శంకర్,అనిల్ గౌడ్, నరేందర్,శ్యామ్,యువకులు బి. శ్రీనివాస్, సుజిత్, వినయ్, గురుస్వామి, అంజి, తిరుపాల్, రఘు, వెంకటేష్,రాకేష్, కాంగ్రెస్ పార్టీ సభ్యులు,ముఖ్యకార్యకర్తలుపాల్గొన్నారు.

# ఏసీబీ కి చిక్కిన కొత్తగూడెం ఎఫ్ డి సి డివిజనల్ మేనేజర్ తాటి శ్రావణి

### జనవరి 3 నుండీ పరారి..ఏసీబీ డి ఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో

### విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఏరియా లో అదుపులోకి తీసుకున్న ఏసీబీ



భద్రాద్రి కొత్తగూడెంజిల్లా ఫిబ్రవరి 07పినపాక నియోజకవర్గ ప్రతినిదిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఫారెస్టు డెవలప్మెంట్ కార్పొరేషన్ డివిజనల్ మానేజేర్ తాటి శ్రావణి ని ఏసీబీ డి ఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో ఏసీబీ టీమ్ విశాఖపట్నం లో అదుపులోకి తీసుకున్నారు. రూ 28 లక్షలు డిమాండ్ చేసి, రెంజర్ రాజేందర్, మధ్యవర్తి గోపాలకృష్ణ ద్వారా 3.50లక్షలు తీసుకుంటున్న సందర్బంగా అన్నపురెడ్డిపల్లి మండలం సీతాయిగూడెంలో ఏసీబీ జనవరి 3 న పట్టుకున్నారు. టన్నుకు రూ 90 చొప్పున మొత్తం రూ 28 లక్షలు డిమాండ్ చేశారు. . రెంజర్ ను ఏసీబీ హైదరాబాద్ లో అదుపులోకి తీసుకున్నారు. అప్పటినుండి డివిజనల్ అధికారిణి శ్రావణి పరారిలో ఉన్నారు. ఏసీబీ ఆమే పై నిఘా పెట్టి విశాఖపట్నం లో ఉన్నట్టు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఆమే ముందస్తు బెయిల్ కు కూడా పెద్ద ఎత్తున ప్రయత్నించారు. శ్రావణి ణి ఈ రోజు ఏసీబీ కోర్ట్ ముందు ప్రవేశపెట్టనున్నారు. ఈ కేసు రాష్ట్ర స్థాయిలో అటవీ అభివృద్ధి సంస్థ లో సంచలనం సృష్టించింది. రాష్ట్ర బాస్ కార్యాలయం సమావేశం లో ఉండగా రెంజర్ రాజేందర్ ను ఏసీబీ అదుపులో తీసుకోవడం సంస్థ ను కుదిపేసింది.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తాం.. బి ఆర్ఎస్ అభ్యర్థి కాటం అనిత ప్రచారం..





దేవరకద్ర ఫిబ్రవరి 7 దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ నుంచి 6 వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న కాటం అనిత, శనివారం జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తమకు కూడా ఒకసారి అవకాశం ఇవ్వాలని అభివృద్ధి చేస్తామని ఆమె అన్నారు. ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆమె కోరారు.తనను గెలిపిస్తే ఈ వార్డు అభివృద్ధికి కృషి చేస్తాననిఆమె చెప్పారు.వాడ వాడకు తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో బి ఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి..

### అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తల కృషి చేయాలి.. మాజీ ఎమ్మెల్యే స్వర్ణ సుధాకర్ రెడ్డి..



దేవరకద్ర ఫిబ్రవరి 7 ఈ నెల11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో దేవరకద్ర మున్సిపాలిలో కాంగ్రెస్ జెండా ఎగరాలని అలాగే అభ్యర్థుల గెలుపు కోసము కార్యకర్తలు నిరంతరంగా కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే సుధాకర్ రెడ్డి కోరారు. శనివారము దేవరకద్ర మండల కేంద్రంలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకై ఇంటింటి ప్రచారం చేశారు. తదుపరి ఆమె మాట్లాడుతూ అందుకు నాయకులు కార్యకర్తలు అందరు కలిసి సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని ఆమె కోరారు. మున్సిపాలిటీ చైర్ పర్సన్ తో సహా 12 వార్డులను కూడా కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని ఆమె కోరారు. దేవరకద్ర మున్సిపాలిటీ లో అభివృద్ధి జరగాలంటే గెలిచే వరకే పట్టం కట్టాలనిఆమె కోరారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# 2 వార్డులో బిజెపి అభ్యర్థి ఎరుకలి వెంకటేష్ ప్రచారం..



దేవరకద్ర ఫిబ్రవరి 7 దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో 2 వార్డ్ కౌన్సిలర్గా బిజెపి పార్టీ నుంచి పోటీ చేస్తున్న ఎరుకలి వెంకటేష్ శనివారం జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు. తనను గెలిపిస్తే ఈ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. వాడ వాడకు తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 7 వార్డు బిజెపి అభ్యర్థి తిమ్మమ్మ ఆంజనేయులు జోరు ప్రచారం..



దేవరకద్ర ఫిబ్రవరి 7 మున్సిపాలిటీ కేంద్రంలో 7 వార్డ్ కౌన్సిలర్గా బిజెపి పార్టీ నుంచి పోటీ చేస్తున్న తిమ్మమ్మ ఆంజనేయులు శనివారము జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు. తనను గెలిపిస్తే ఈ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. వాడ వాడకు తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 9 వార్డు బి ఆర్ఎస్ అభ్యర్థి పాండు జోరు ప్రచారం..



దేవరకద్ర ఫిబ్రవరి 7 ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ మున్సిపాలిటీ కేంద్రంలో 9 వార్డ్ కౌన్సిలర్గా బి ఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న పాండు శనివారము జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు. తనను గెలిపిస్తే ఈ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. వాడ వాడకు తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారంలో బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తాం.. కొండ దమయంతి గోవర్ధన్ రెడ్డి ప్రచారం..



దేవరకద్ర ఫిబ్రవరి దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నుంచి 3 వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న కొండ దమయంతి గోవర్ధన్ రెడ్డి , శనివారం జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తమకు కూడా ఒకసారి అవకాశం ఇవ్వాలని అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు. ఎన్నికల్లో ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు.తనను గెలిపిస్తే ఈ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన చెప్పారు.వాడ వాడకు తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక....



అశ్వరావుపేట ఆర్సి / ఫిబ్రవరి07భద్రాద్రి కొత్తగూడెం జిల్లాములకలపల్లిమండలంలోని జగన్నాధపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక (ఫేర్వెల్ పార్టీ) ఉత్సాహంగా నిర్వహించారు.



పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. విద్యార్థులు రాబోయే పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించి, పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఉపాధ్యాయులు కోరారు.ఆరోగ్యం కన్నా విద్యార్థుల చదువే ముఖ్యం. ప్రధానోపాధ్యాయురాలు.... పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకట నరసమ్మమాట్లాడుతూ ఒక్కసారిగాభావోద్వేగానికి లోనయ్యారు. తన ఆరోగ్యంసహకరించకపోయినా సెలవులు తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ కేవలం మీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నేను పాఠశాలకు వచ్చానని. మీరు బాగా చదివి గొప్ప స్థాయికి వెళ్లడమే నాకు నిజమైన సంతృప్తి అని ఆమె పేర్కొన్నారు. ఆమె మాటలు అక్కడ ఉన్న విద్యార్థులందరినీ కదిలించాయి.ప్రతిభ కనబరిస్తే రూ.20 వేలు నగదు బహుమతి...విద్యార్థుల్లో పోటీతత్వాన్ని, ఉత్సాహాన్ని నింపేందుకు బయాలజీ టీచర్ రవి ఒక అద్భుతమైన ప్రకటన చేశారు. పదవ తరగతి ఫలితాల్లో 585 కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు, వారి తదుపరి చదువుల కోసం తన వంతు సహాయంగా రూ.20 వేల నగదు బహుమతి అందజేస్తానని ఆయన ప్రకటించారు.పరీక్షలే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలని ఉపాధ్యాయులంతా ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు పాఠశాలలో తమకు ఎదురైన అనుభవాలను, ఉపాధ్యాయులు తమపై చూపిన శ్రద్ధను గుర్తుచేసుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు. జూనియర్ విద్యార్థులు తమ సీనియర్లకు చిన్న చిన్న జ్ఞాపికలను బహుమతిగా ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తమ స్నేహితులతో ఫోటోలు దిగి, ఒకరికొకరు ఆల్ ది బెస్ట్ చెప్పుకుంటూ పాఠశాల ఆవరణలో ఉత్సాహంగా గడిపారు.

# ఎల్ ఈ డి హెడ్‌లైట్లతో రాత్రి వాహనాల ప్రయాణం ప్రమాదకరం

### నియంత్రణ చర్యలు చేపట్టాలి...!

### రవాణా శాఖ అధికారికి సామాజిక సేవ కులు కర్నే బాబురావు వినతి...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ ప్రతినిధిమణుగూరు ఏటూరునాగారం ప్రధాన రహదారిపై రాత్రి సమయంలో వాహనాల నుంచి వస్తున్న ఎల్ ఈ డి హెడ్‌లైట్ల తీవ్ర కాంతితో రోడ్డు ప్రమాదాల ముప్పు పెరుగుతోందని సామాజిక సేవకులు కర్నె. బాబురావు ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్ఈడీ లైట్లున్న వాహనాలు ఎదురుగా వచ్చినప్పుడు డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారని, లైట్లపై నియంత్రణ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ మేరకు ఆయన భద్రాచలం అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి. రాజశేఖర్ రెడ్డి కి శని వారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ,ఇటీవల కాలంలో అనుమతి లేకుండా అధిక తీవ్రత గల ఎల్ ఈ డి హెడ్‌లైట్లను బొగ్గు లారీలకు, బస్ లకు, ద్విచక్ర వాహనాలకు, అమర్చడం విపరీతంగా పెరిగిపోయిందని తెలిపారు. కొన్ని వాహనాల్లో అమర్చిన ఫోకస్ ఎల్ ఈ డి లైట్లు ఎదురుగా వచ్చే వాహనదారుల కళ్లకు కొన్ని సెకన్ల పాటు ఏమీకనిపించకుండా చేసి,ప్రమాదాలకుదారితీస్తున్నాయని పేర్కొ న్నారు. ముఖ్యంగా రాత్రి 7 గంటల తరు వాత వాహనాలు నడపడం ప్రమాదకరంగా మారిందన్నారు. వాహనాల తయారీ సమయంలో అమర్చిన లైట్లు కాకుండా, వాటిని మార్చేసి బాగా వెలుగునిచ్చే ఎల్ ఈడీ లైట్లను వాడటంతో ప్రమాదాల తీవ్రత పెరుగుతుందన్నారు. గతంలో హెడ్‌లైట్ల కాంతి అధికంగా ఉండకుండా సగం వరకు బ్లాక్ పెయింట్ లేదా బ్లాక్ స్టిక్కర్ తప్పనిసరిగా అమలు చేసిన నిబంధనలు ఉండేవని, ప్రస్తుతం అవి సడలిపోవడం వల్లే ఈ సమస్య తీవ్రమైందని పేర్కొన్నారు. ప్రమాదాల నివారణకు ఆర్టీఏ అధికారులు వెంటనే అనుమతి లేకుండా ఎల్ ఈ డి హెడ్‌లైట్ మార్పులు చేసిన వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, అధిక వోల్టేజ్ లైట్లు వాడుతున్న వాహనాలపై ఫైన్, సీజ్ లేదా రెక్టిఫికేషన్ నోటీసులు జారీ చేయాలని కోరారు. అలాగే ప్రధాన రహదారిపై రాత్రి ప్రమాదాలు నివారించేందుకు పాత హెడ్ లైట్ నియమాలనుపునరుద్ధరించాలని, స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయాలని సూచించారు. మరోవైపు డ్రైవర్ల లో అవగాహన పెంచేందుకు ట్రాఫిక్ పోలీసులతో సమన్వయంతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇది ప్రజల భద్రతకు సంబంధించిన ముఖ్యమైన అంశమని, తక్షణ చర్యలు తీసుకోవాలని మోటార్ వెహికల్ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ ను కోరారు.

# న్యూస్ 24 క్యాలెండరు ఆవిష్కరించిన మంత్రి వాకిటి శ్రీహరి



మక్తల్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 7కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో న్యూస్ 24 క్యాలెండరు ఆవిష్కరించి మంత్రి మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజంలో ప్రత్యేక స్థానం ఉందని, నిజాన్ని నిర్భయంగా



రాసే జర్నలిస్టులను గౌరవించడం మన బాధ్యత అని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యూస్ 24 జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కె. పరుశరాం, ఆర్టిఐ రిపోర్టర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో ఇళ్ళు దగ్ధం.. బంగారం డబ్బులు ఆస్తిపత్రాలు మొత్తం బుగ్గి పాలు...










అశ్వరావుపేట ఆరి:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం నారం వారిగూడెం లో అగ్నిప్రమాదం లో ఓ ఇల్లు పూర్తిగా దగ్ధమయ్యింది. కోటి అనే వ్యక్తి కుటుంబంతో కలిసి ఊరు వెళ్ళగా ఇంటి నుండి మంటలు రావడంతో స్థానికులు ఏం జరిగిందాని పరిశీలిస్తుండగానే ఒక్కసారిగా ఇల్లంతా మంటలు వ్యాప్తి చెంది ఇల్లు తగలబడిపోయింది.స్థానికులు మంటలు ఆర్పడానికి ప్రయతించినప్పటికి ఫలితం లేకపోవడంతో ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఫైర్ ఇంజన్ ఘటనాస్థలికి చేరుకుని మంటలు అదుపుచేశారు.ఇంట్లో ఎవరూ లేకపోవడంతో మంటలు తీవ్రస్థాయికి చేరే వరకూ ఎవరూ గుర్తించకపోవడంతో ఇంట్లో సామాన్లు మొత్తం అగ్ని కి ఆహుతయ్యాయి. మంటల తీవ్రతకి కిచెన్ లో గ్యాస్ స్టౌ పైప్ కాలిపోయి గ్యాస్ లీక్ అవడంతో మంటలు మరింత ఉధృతమయ్యి అదుపులోకి రాలేదు. మంటల వేడికి బీరువాలో బంగారం,డబ్బులు, అస్తిపత్రాలు,మొత్తం బుగ్గిపాలయ్యాయి.గ్యాస్ స్టవ్ చిన్న ముద్దగా మారిపోయి, టీవీ ఆనవాళ్లకి కూడా కనబడలేదు. భారీ ఆస్తి నష్టం జరిగిందని ప్రజలనుకుంటున్నారు.

# ధర్మపురి మున్సిపల్ ఎన్నికల ప్రచారం



జగిత్యాల జిల్లా ప్రతినిధి:ఫిబ్రవరి 7మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రోజున ధర్మపురి పట్టణ కేంద్రంలోని 8, 9వ వార్డు కోరండ్లపల్లెలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు జింజర్ కానీ సువర్ణ, వీరవేణి నాగలక్ష్మి, కొమురయ్య గార్లకు మద్దతుగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్



కుమార్ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతూ, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను మంత్రి కోరారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తాం...





జగిత్యాల జిల్లా ప్రతినిధి:ఫిబ్రవరి 7(ధర్మపురి మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నుంచి 6వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న ముదుసుల ప్రశాంత్ శనివారం జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తమకు ఒకసారి అవకాశం ఇవ్వాలని అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు. ఎన్నికల్లో ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు.తనను గెలిపిస్తే ఈ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన చెప్పారు.వాడ వాడకు తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతి..



దేవరకద్ర ఒక గుత్తిని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని స్థానిక ఈశ్వర వీరప్పయ్య కాంప్లెక్స్ వద్ద శనివారం జరిగిందని పోలీసులు తెలిపారు. భిక్షాటన చేసుకుంటూ ఉండేవాడని స్థానికులు తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తి గుండెపోటుతో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. జరిగిన సంఘటన స్థలానికి పోలీసులు వచ్చి శవాన్ని పంచనామ చేసి పోస్టుమార్టం జిల్లా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కేంద్ర బడ్జెట్‌కి వ్యతిరేకంగా తమిళనాడులో నిరసనలు



చెన్నై : కేంద్ర బడ్జెట్‌ను, దానికి మద్దతుగా నిలిచిన ఎఐఎడిఎంకెను ఖండిస్తూ లౌకిక ప్రగతిశీల కూటమి ఫిబ్రవరి 12వ తేదీ (గురువారం) నిరసన చేపట్టనుందని డిఎంకె కూటమి శనివారం తెలిపింది. ఫిబ్రవరి12న ఉదయం 10.30 గంటలకు ఈ నిరసన ప్రారంభం కానుంది. కార్పొరేషన్లు, పట్టణ, పంచాయతీ స్థాయిలో ఆరోజు క్షేత్రస్థాయి నుంచి నిరసనలు జరగున్నట్లు డిఎంకె కూటమి విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. కేంద్ర బడ్జెట్‌లో తమిళనాడు పట్ల నిరక్ష్యం వహించడం, ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ ఉపాధి హక్కు చట్టం రద్దు చేయడం, భారత్ అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందాలకు ఖండిస్తూ నిరసన చేపట్టనున్నట్లు ఈ ప్రకటన పేర్కొంది. కేంద్రం తమిళనాడు విద్యకు 3,458 కోట్లు, వంద రోజుల ఉపాధిహామీ చట్టం కింద రెండువేల కోట్లను విడుదల చేయలేదు. తమిళనాడు అభివృద్ధి బడ్జెట్‌లో ప్రాజెక్టులకు ఒక్క పైసా కూడా కేటాయింలేదు. బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం తమిళనాడు ప్రజలను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. బడ్జెట్‌లో తమిళనాడుకి ఇంత అన్యాయం జరిగినా ఎఐఎడిఎంకె పార్టీ మాత్రం మద్దతు ఇచ్చింది. అందుకే కేంద్ర బడ్జెట్‌కి, దానికి మద్దతు ఇచ్చిన ఎఐఎడిఎంకెకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టనున్నట్లు డిఎంకె కూటమి విడుదల చేసిన ప్రకటన పేర్కొంది.

## మలేషియాలో ప్రధాని మోదీకి ఘన స్వాగతం



కౌలాలంపూర్: రెండు రోజుల పర్యటన నిమిత్తం.. ప్రధాని నరేంద్ర మోదీ మలేసియా రాజధాని కౌలాలంపూర్‌కు చేరుకున్నారు. ఆయనకు మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం సాదర స్వాగతం పలికారు. ఇరు దేశాల జెండాలతో చిన్నారులు ప్రధాని మోదీకి అభివాదం చేశారు. అనంతరం, ఎయిర్ పోర్టు నుంచి మోదీ, అన్వర్ ఇబ్రహీం కలిసి ఒకే కారులో ప్రయాణించారు. కౌలాలంపూర్ లోని భారత సంతతి ప్రజలతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. భారతీయ సంప్రదాయ నృత్యంతో మోదీకి ప్రవాస భారతీయులు స్వాగతం పలికారు కాగా, భారత్–మలేషియా మధ్య 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం' మరింత పటిష్టం చేయడమే ప్రధాని పర్యటన సాగుతోంది. రక్షణ, భద్రత, ఆర్థిక బంధాల బలోపేతంపై ఇరు దేశాల దృష్టి పెట్టారు. ఈ పర్యటన నేపథ్యంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. రక్షణ, భద్రత, ఆర్థిక, ఆవిష్కరణల రంగాల్లో ఇరు దేశాల మధ్య సహకారాన్ని మరింతగా పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 2024లో ఇరు దేశాల మధ్య కుదిరిన 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయి పెంపు తర్వాత ప్రధాని మోదీ ఆ దేశంలో పర్యటించడం ఇదే తొలిసారి. భారతీయ సంతతి ప్రజలు ఇరు దేశాల మధ్య 'సజీవ వారధి'గా నిలుస్తున్నారని, వారి చారిత్రక స్నేహానికి వారే బలమైన స్తంభాలని ప్రధాని మోదీ కొనియాడారు.

## 'సోమిరెడ్డి.. విజిలెన్స్ విచారణకు సిద్ధమా'




నెల్లూరు: జిల్లాలో ఇరిగేషన్ శాఖ అవినీతి అక్రమాలకు నిలయంగా మారిపోయిందని వైఎస్సార్‌సీపీ నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి రైతుల పేరిట, రైతులను అడ్డం పెట్టుకుని దొంగ బిల్లులు పెట్టుకుంటూ అవినీతికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. దీనికి సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ రాశానని, కానీ ఎక్కడా స్పందన లేదన్నారు. మళ్లీ ఇంకోసారి రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ రాస్తాన్నన్నారు. 'సోమిరెడ్డికి సవాలు విసురుతున్నా.. విజిలెన్స్ విచారణకు సిద్ధమా?, రైట్ ఇన్ఫర్మేషన్ కింద వివరాలు అడిగితే సరైన సమాచారం ఇవ్వడం లేదు. ఇరిగేషన్ లో జరుగుతున్న అక్రమాల్ పై మాట్లాడితే మాపై దాడులు చేస్తున్నారు. గంగాధర్ అనే ఉద్యోగి అక్రమంగా రైతులు నుండి ఫోన్ పే ద్వారా డబ్బులు తీసుకున్నారు.. ఈ ఉద్యోగిపై చర్యలు తీసుకోకుండా కొన్ని రోజులు తప్పించి మళ్ళీ ఇప్పుడు తీసుకు వచ్చారు. గంగాధర్ కొడుకు ఆయన కుటుంబ సభ్యుల ఖాతాల్లో అక్రమంగా డబ్బులు జమ చేసినట్టు పూర్తి ఆధారాలు వున్నా విచారణ లేదు, చర్యలు లేవు. విజిలెన్స్ విచారణ కానీ ఇతర అధికారులు కానీ అవినీతి చేస్తున్న వారి పై చర్యలు శూన్యం. ఒకప్పుడు సోమిరెడ్డి ఆర్ట్ ఆఫ్ కరెప్షన్.. ఇప్పుడు కింగ్ ఆఫ్ కరెప్షన్ గా మారాడు' అంటూ ధ్వజమెత్తారు కాకాణి.

## 'ఈ జన్మాంతం మీ సేవకుడినే'



కరీంనగర్: మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. కరీంనగర్ మేయర్ పీఠం బీజేపీదేనని ధీమా వ్యక్తం చేసిన బండి సంజయ్.. కబ్జాదారుల అంతు చూస్తామన్నారు. ప్రజల ఆస్తులకు రక్షణ బాధ్యత తనేదనంటూ హామీ ఇచ్చారు. 'మీ ఆస్తులకు రక్షణ బాధ్యత నాది. కబ్జాదారుల అంతు చూస్తా. చచ్చి బతికి మీకు సేవ చేసేందుకే వచ్చిన. ఈ జన్మాంతం మీ సేవకుడినే. ఈ ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయం. కరీంనగర్‌లో మేయర్ పీఠం దక్కించుకోబోతున్నాం. బీఆర్ఎస్ నాలుగు సీట్లకే పరిమిత కాబోతుంది. కాంగ్రెస్–ఎంఐఎం కలిసినా 20 సీట్లలోపే వస్తాయి' అని బండి సంజయ్ పేర్కొన్నారు.

### కొందరు సర్వేల పేరిట గొప్పలు చెప్పుకుంటున్నారు

పలువురు నేతలు సర్వేల పేరిట గొప్పలు చెప్పుకుంటున్నారని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. కరీంనగర్ జిల్లాలో అల్గనూరులో 8వ డివిజన్‌లో మంత్రి శ్రీధర్‌బాబు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. దీనిలో భాగంగా శ్రీధర్‌బాబు ప్రసంగిస్తూ.. ' 40 స్థానాలకు పైగా సీట్లు గెలుచుకుని కరీంనగర్ మేయర్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగురవేయబోతున్నాం. కొందరు సర్వేల పేరిట వారికి వారే గొప్పలు చెప్పుకుంటున్నారు. కానీ, పేద ప్రజల్లో చిరునవ్వు చూడాలనుకునే పార్టీ కాంగ్రెస్. అందుకే ప్రజలన్నీ గమనిస్తారు.. కాంగ్రెస్‌ను గెలిపిస్తారు' అని ధీమా వ్యక్తం చేశారు.

# సభాపర్వం నిరాశాజనకం

'మీస్వరాన్నిపెంచకండి... చట్టసభల్లో మెరుగుపరుచుకోవాల్సింది మీ వాదనను మాత్రమే' అన్నారు నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, దక్షిణాఫ్రికా హక్కుల యోధుడు డెస్మండ్ టుటు. దేశంలో చట్టసభల తీరుతెన్నులు చూస్తున్నవారికి ఎప్పుడూ ఖేదమే మిగులుతోంది. చట్టసభల పేరుచెబితే వాగ్యుద్ధాలూ, వాకౌట్లూ గుర్తుకొస్తున్నాయి. ఎప్పటిలాగే పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు కూడా ఆ ధోరణిలోనే సాగుతున్నాయి. ఈసారి పార్లమెంటు లోపలే కాదు, వెలుపల కూడా ఆధిక్యతా ప్రదర్శన కనబడుతోంది. కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు జరగబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కావొచ్చు, అధికార విపక్షాలు ప్రత్యర్థుల్లాకాక శత్రుపక్షాల్లా పోట్లాడుకుంటున్నాయి. చివరకు ఎక్కడివరకూ పోయిందంటే... కాంగ్రెస్ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీ పట్ల అవాంఛ నీయ చర్యకు పాల్పడే అవకాశం ఉందంటూ తనకు సమాచారం అందటంతో ఆయన్ను సభకు రావొద్దంటూ తానే సూచించానని స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. అదంతా అబద్ధమన్నది కాంగ్రెస్ వాదన. నిజానిజాల సంగతలా ఉంచి లోక్‌సభ స్పీకర్ ప్రధానిని సభకు రావద్దని సూచించటం ఊహకందనిది. ఇలాంటి పరిణామాలు ప్రపంచం దృష్టిలో మన ప్రజాస్వామ్యాన్ని పలచబారుస్తాయి. కాంగ్రెస్ తీరుచూస్తే సభను సాగనివ్వకపోవటమే దాని ఏకైక వ్యూహంగా కనబడు తోంది. దీనిద్వారా ఆ పార్టీ ఎలాంటి సందేశం పంపదల్చుకున్నదోగానీ, కీలకమైన బిల్లులు ఎలాంటి చర్చా లేకుండా మూజువాణి ఓటుతో ఆమోదం పొందుతున్నాయి. పద్దులు గిలెటిన్ అవుతున్నాయి. పాలక పక్షం పని సులభమవుతోంది. సభలో మెజారిటీయే దేన్నయినా నిర్ణయిస్తుంది. విపక్షాలు దాన్ని అడ్డుకోలేవు. కనీసం అర్థవంత మైన చర్చంటూ జరిగితే ఎలాంటి బిల్లులు వస్తున్నాయో, వాటి లోటుపాట్లేమిటో,అందువల్ల కలిగే పరిణామాలేమిటో సామాన్యులు అర్థం చేసుకునే వీలుంటుంది. తమ వ్యూహం సామాన్య పౌరులకు ఆ అవకాశాన్ని నిరాకరిస్తున్నదని కాంగ్రెస్ గ్రహించటం లేదు. యూపీఏ హయాంలో కూడా బీజేపీ ఇదే వ్యూహాన్ని అమలు చేసింది. దాన్నే తామూ ప్రయోగించి పైచేయి సాధించాలని చూడటం ద్వారా కాంగ్రెస్ ఆశిస్తున్న ప్రయోజనమేమిటో అర్థంకాదు. తోచింది చేసుకుంటూ పోవటం, జరిగే ఘటనలపై అప్పటికప్పుడు అనాలోచితంగా స్పందించటం తప్ప కాంగ్రెస్‌కు పకడ్బందీ వ్యూహం ఉన్నట్టు కనబడదు. బుధవారం పార్లమెంటు మకరద్వారం వద్ద జరిగిన ఘటనే



ఇందుకు తార్కాణం. కేంద్ర మంత్రి రవనీత్‌సింగ్ బిట్టూతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జగడం నివారించదగింది. బిట్టూ అక్కడ ధర్నాకు కూర్చున్న కాంగ్రెస్ ఎంపీలనుద్దేశించి అవహేళనగా వ్యాఖ్యానించి ఉండొచ్చు. కానీ అవి యథాలాపంగా అన్న మాటలు కాదు. ఇరుపక్షాల మధ్యా యుద్ధం సాగుతున్న వేళ వ్యూహాత్మకంగా మాట్లాడినవి. రాహుల్ గాంధీ ఆయన్ను కాస్తా ద్రోహి అంటూ నిందించటం ద్వారా బీజేపీకి పదునైన ఆయుధం ఇచ్చారు. పార్టీ మారటం ద్రోహమైతే, అలాంటివారు కాంగ్రెస్‌లో లేరా? అసలు పార్టీని నమ్ముకుని ఉన్నవారి పట్ల అధినేతలుగా తాము చేసిన, చేస్తున్న ద్రోహం మాటేమిటి? అవసరార్థం పక్క పార్టీలతో కుమ్మక్కవుతూ మొత్తంగా పార్టీలో ఉన్నవారందరికీ చేస్తున్న ద్రోహమెంత? రాహుల్‌గాంధీ ఆలోచించారా? పరిస్థితులు మళ్లీ చక్కబడితే బిట్టూ లాంటివారు తిరిగి కాంగ్రెస్ లోకి రారనీ, ద

రాహుల్ తీసుకోబోరనీ ఎవరైనా చెప్పగలరా? ఎందుకో ఈసారి పార్లమెంటులోనూ, వెలుపలా 'పుస్తక ప్రదర్శన' జరిగింది. చైనా నుంచి ముప్పు ముంచుకొస్తున్నవేళ బాధ్యతంతా రాజకీయ నాయకత్వం అప్పటి ఆర్మీ చీఫ్ జనరల్ నరవణేపై వదిలేసి, చేతులు దులుపుకొన్నదని రాహుల్ ఆరోపించారు. జనరల్ నరవణే పుస్తక సారాంశాన్ని సభలో చెబుతానన్న భయంతోనే తనను అడ్డుకున్నారని అన్నారు. దీనికి పోటీగా బీజేపీ సభ్యులు సభలో పుస్తకాలు ప్రదర్శించారు. ఈ దఫా పుస్తకాల ప్రస్తావన రావటం బాగున్నా, వాటిని ప్రదర్శించటంతో సరిపెట్టక ఇరుపక్షాలవారూ ఎవరికివారు చదువుకోవాలి. అప్పుడు మన చట్టసభల తీరు ఇంత అధ్వాన్నంగా అయితే ఉండదు. కనీసం సభల నిర్వహణకయ్యే వ్యయాన్నయినా దృష్టిలో ఉంచుకుని సమావేశాలను వృథా కానీయరాదని రెండు పక్షాలూ గ్రహించటం అవసరం.

# భాగ్యనగరం ఏ డిజిటల్ హబ్..

హైదరాబాద్ నగరం మరో చరిత్రాత్మక పరిణామం ముంగిట నిలిచింది. తొలినాళ్లలో ఐటీ విప్లవానికి వేదికగా నిలిచిన ఈ నగరం.. ఇప్పుడు 'సెమీకండక్టర్', 'డేటా సెంటర్' హబ్‌గా రూపాంతరం చెందుతోంది. సెమీ కండక్టర్ పరిశ్రమ అభివృద్ధి గురించి కేంద్ర ఆర్థికశాఖ మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో చాలా స్పష్టంగా చెప్పారు. దీంతో నగరంలో రూపుదిద్దుకుంటున్న 'ఫోర్త్ సిటీ' (ఫ్యూచర్ సిటీ)పై ప్రపంచ స్థాయి దిగ్గజాలు ఆసక్తిగా చూస్తున్నాయి. అయితే, ఈ భారీ పారిశ్రామికీకరణ కేవలం ఆర్థిక అంకెలను మాత్రమే పెంచుతుందా? లేక నగరం తట్టుకోలేని భారాన్ని మోపుతుందా? అనే అంశంపై ఇప్పుడు చర్చ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.. ఏ పారిశ్రామిక విప్లవమైనా వనరుల వినియోగంపైనే ఆధారపడి ఉంటుంది. కానీ, హైదరాబాద్ వంటి వేగంగా విస్తరిస్తున్న నగరానికి ఈ వనరుల పంపిణీ అనేది కత్తిమీద సాము కాబోతున్నదా?

**ఆర్థిక వృద్ధి, గ్లోబల్ సరఫరా..**

సెమీకండక్టర్ పరిశ్రమపై కేంద్రం చాలా ఆసక్తిగా ఉన్నది. ప్రపంచానికి చిప్స్ ఎగుమతి చేసేలా ముఖ్యంగా చైనా, తైవాన్‌తో పోటీ పడేలా దేశం ఎదగాలని ఆకాంక్షిస్తున్నది. అయితే, ఇది తొలి అడుగు మాత్రమే కావడంతో ముందుగా భారత్ నేరుగా అత్యాధునిక (2 నానో మీటర్, 3 నానో మీటర్) చిప్స్ కాకుండా, 'డిజైన్', 'అసెంబ్లింగ్' (ఊఉవీఊఊఊ) రంగాల ద్వారా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెమీకండక్టర్ డిజైన్ ఇంజినీర్లలో దాదాపు 20% మంది భారతీయులే.. ఈ మేధస్సును వాడుకోవడానికి ప్రభుత్వం ఉత్సాహంగా ఉన్నది. కాగా, సెమీకండక్టర్ పరిశ్రమ రాకతో హైదరాబాద్ అంతర్జాతీయ సరఫరా గొలుసులో అత్యంత కీలకమైన భాగం కాబోతోంది.

**సాఫ్ట్‌వేర్ నుంచి హార్డ్ వేర్‌కి..**

ఇప్పటివరకు మనం సాఫ్ట్‌వేర్ సేవలకే పరిమితమయ్యాం, కానీ ఇప్పుడు 'హార్డ్‌వేర్ మ్యానుఫ్యాక్చరింగ్'లో భారత్‌ను అగ్రగామిగా నిలబెట్టే బాధ్యత హైదరాబాద్ భుజాలపై పడింది. ఒక్క సెమీకండక్టర్ ప్లాంట్ వేల సంఖ్యలో హై–టెక్ ఉద్యోగాలను సృష్టించడమే కాకుండా,




అనుబంధంగా వందలకొద్దీ చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు జీవం పోయనుంది.. దీనివల్ల స్థానిక ఆర్థిక వ్యవస్థ బలపడటమే కాకుండా, విదేశీ పెట్టుబడుల ప్రవాహం కూడా పెరిగే అవకాశం ఎంతైనా ఉన్నది. ముఖ్యంగా, అమెరికా వంటి దేశాల్లో వీసా అనిశ్చితి వల్ల వెనక్కి వస్తున్న భారతీయ టెక్ నిపుణులకు హైదరాబాద్ ఒక గొప్ప గమ్యస్థానంగా మారబోతున్నది. చైనా నిపుణులపై ఆధారపడాల్సిన అవసరం లేకుండానే, మన స్వదేశీ మేధస్సుతో సాంకేతిక శిఖరాలను అధిరోహించే అవకాశం చిక్కింది. ఇది కేవలం నగరానికే కాదు, దేశానికే గర్వకారణం.

**వనరుల వినియోగం, పర్యావరణ సవాళ్లు..**

ఈ ఆర్థిక ప్రయోజనాల వెనుక పర్యావరణం, వనరుల సంక్షోభం కూడా పొంచి ఉందని మరిచిపోవద్దు. సెమీకండక్టర్ తయారీకి అత్యంత కీలకమైన 'అల్ట్రా ప్యూర్ వాటర్' వినియోగం నగర తాగునీటి వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు. చిప్స్ శుభ్రం చేయడానికి రోజుకు కోట్లాది లీటర్ల అత్యంత స్వచ్ఛమైన నీరు అవసరం. ఇప్పటికే భూగర్భ జలాలు అట్టడుగుకు చేరిన హైదరాబాద్‌లో, పరిశ్రమలకు పెద్దపీట వేస్తూ నీటిని మళ్లించడం వల్ల సామాన్య ప్రజల గొంతు ఎండిపోయే ప్రమాదం ఉంది. మరోవైపు, డేటా సెంటర్లు 24 గంటల పాటు విపరీతమైన విద్యుత్‌ను వినియోగిస్తాయి. ఇవి విడుదల చేసే వేడి వల్ల నగరంలో ఉష్ణోగ్రతలు 2 నుండి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉంది. డిజిటల్ ఇండియా కల కోసం సామాన్యుడికి విద్యుత్ కోతలు విధించి, ఈ భారీ సంస్థలకు నిరంతరాయ సరఫరా చేయడం సామాజిక అసమానతలకు దారితీసే ప్రమాదం కూడా ఉన్నది.

**జీవన ప్రమాణాలపై ఒత్తిడి..**

పారిశ్రామిక హబ్‌లుగా మారుతున్న ప్రాంతాల్లో జనాభా సాంద్రత కూడా భారీగా పెరుగుతుంది. ఫోర్త్ సిటీకి వచ్చే వేల మంది నిపుణుల కోసం రవాణా, నివాసంతోపాటు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించడం నగరపాలక సంస్థకు పెద్ద సవాలుగా మారబోతున్నది. ఇప్పటికే ట్రాఫిక్ సమస్యలతో సతమతమవుతున్న హైదరాబాద్, ఈ అదనపు భారాన్ని తట్టుకోగలదా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. రియల్ ఎస్టేట్ ధరలు ఆకాశాన్ని తాకడం వల్ల మధ్యతరగతి, పేద వర్గాలకు నగరం భారంగా మారే ప్రమాదం ఉన్నది. కేవలం ఐటీ కారిడార్‌లకే పరిమితమైన అభివృద్ధి, నగరం మొత్తం విస్తరించకపోతే అది అసమానతలకు కారణమవుతుంది. పారిశ్రామిక వ్యర్థాల నిర్వహణ, ముఖ్యంగా ఈ–వేస్ట్, రసాయన వ్యర్థాల విషయంలో కఠినమైన నిబంధనలు లేకపోతే నగరం కలుషితమై మనుగడకే ముప్పు రావచ్చు.

**గ్లోబల్ ఫ్యూచర్ సిటీ..**

హైదరాబాద్ ఈ రెండు పరిశ్రమలను తట్టుకోవాలంటే ప్రభుత్వం కేవలం 'రాయితీలు' ఇవ్వడమే కాకుండా, కఠినమైన 'పర్యావరణ నిబంధనలు' కూడా అమలు చేయాలి. 'జీరో లిక్విడ్ డిస్చార్జ్' (నీటిని 100% పునర్వినియోగించడం), 'గ్రీన్ ఎనర్జీ' (సౌర, పవన విద్యుత్) వాడకాన్ని ఈ భారీ కంపెనీలకు తప్పనిసరి చేయాలి. సామాన్యుడి తాగునీటికి, విద్యుత్‌కు ఎటువంటి ఆటంకం కలగకుండా, ఈ పరిశ్రమలకు ప్రత్యేక వనరులను సమకూర్చాలి. అభివృద్ధి అనేది భవిష్యత్తు తరాల గాలిని, నీటిని తాకట్టు పెట్టి సాధించేది కాకూడదు. పెట్టుబడుల రాకను స్వాగతిస్తూనే, మన ప్రాథమిక వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఆర్థిక వృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యతను సాధించినప్పుడే హైదరాబాద్ నిజమైన 'గ్లోబల్ ఫ్యూచర్ సిటీ'గా చరిత్రలో నిలిచిపోతుంది.

# టెట్ రద్దుకై చలో ఢిల్లీ..

టెట్ ఈ పేరు వింటేనే ఉపాధ్యాయుల గుండెల్లో రైళ్లు పరిగెడు తున్నాయి. పాతికేళ్లకు పైగా సర్వీసు పూర్తిచేసిన ఉపాధ్యాయులంతా టెట్‌తో కుస్తీ పడుతున్నారు.. గత ఏడాది సెప్టెంబర్ 30న సుప్రీం కోర్టు తీర్పు ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన టెట్ పరీక్షలకు ఉపాధ్యాయులను కూడా అనుమతించడంతో సుమారు డబ్బై వేలకు పైగా ఉపాధ్యాయులు ఈ పరీక్షకు హాజరయ్యారు.. నిన్న పాఠశాల విద్యాశాఖ రెస్పాన్స్ షీట్లు విడుదల చేయటంతో ఉపాధ్యాయుల్లో మిశ్రమ స్పందన కనిపించింది.

### 30 ఏళ్ల సర్వీస్ తర్వాత టెట్ పాసవ్వాలా?

విద్యాహక్కు చట్టం అమలు తేదీకి ముందు నియామకమైన ఉపాధ్యాయులు కూడా రెండేళ్లలో టెట్ పాస్ కావాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో అన్ని రాష్ట్రాలలో ఉపాధ్యాయుల నుండి నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. విద్యాహక్కు చట్టం కన్నా ముందు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు వెలువరించిన డీఎస్సీ నోటిఫికేషన్‌లోని అర్హతల ఆధారంగా మెరిట్ సాధించి ఉద్యోగంలో చేరారు.. సుమారు 30 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన తర్వాత ఇప్పుడు టెట్ పాసవ్వాలని లేకపోతే ఉద్యోగం నుండి తొలగిస్తామని తీర్పు వెలువరించడం పట్ల సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ తీర్పుపై అనేక రాష్ట్ర ప్రభుత్వాలు, ఉపాధ్యాయ సంఘాలు రివ్యూ పిటిషన్‌ను దాఖలు చేశాయి. జాతీయ ఉపాధ్యాయ శిక్షణా సంస్థ నిర్లక్ష్యం వల్లే ఇలాంటి తీర్పు వచ్చిందని ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు.

### గణితం, సైకాలజీ అందరికీ అవసరమా?

వృత్తిలో కొనసాగుతున్న ఉపాధ్యాయులు టెట్ పరీక్షకు సన్నద్ధం కావాలని ప్రయత్నించినప్పటికీ అసంబద్ధమైన సిలబస్ వారికి కొరక రాని కొయ్యగా తయారైంది. గణితం, ఇంగ్లీషు, తెలుగు, సైకాలజీ లను సిలబస్‌గా నిర్ణయించటం పట్ల ఉపాధ్యాయులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఏళ్లుగా ఉన్నత పాఠశాలల్లో జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రాలను బోధిస్తున్న ఉపాధ్యాయులు తాము ఇప్పుడు గణితం నేర్చుకుని టెట్ పాసవ్వడం వల్ల ఒరిగే ప్రయోజనం ఏమిటో అంతుచిక్కడం లేదని ఉపాధ్యాయ లోకం వాపోతున్నది. ఇంటర్ ఆ పై స్థాయిలో గణితం, ఫిజికల్ సైన్స్ చదివిన ఉపాధ్యాయులకు మాత్రమే




ప్రస్తుత సిలబస్ ప్రకారం టెట్ ఉత్తీర్ణతకు అవకాశాలు మెండుగా ఉన్నాయన్న విషయం గతంలో వెలువడిన ఫలితాలు అద్దం పడుతున్నాయి. జీవశాస్త్రం బోధిస్తున్న ఉపాధ్యాయులు గణితంపై వచ్చే ముప్పై మార్కులను కోల్పోవలసి వస్తున్నది. అలాగే లాంగ్వేజెస్ బోధించే ఉపాధ్యాయులు అటు గణితం, ఇటు సాంఘిక శాస్త్రం చదవలేక ఇబ్బంది పడుతున్న విషయం వాస్తవం.

### టీచర్ల మార్కులలో ఈ వ్యత్యాసం ఏంటి?

విద్యాహక్కు చట్టం అమల్లోకి వచ్చిన తరువాత కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన టెట్ నోటిఫికేషన్లలో ఎక్కడ ఉపాధ్యాయులకు అవకాశం కల్పించకుండా ఇప్పుడు టెట్ తప్పనిసరి చేయడం వెనుక అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందరూ సమానమే, పేద, గొప్ప బేధాలు లేవంటూ, కులాలకు, మతాలకు అతీతంగా అందరూ ఒక్కటే అని బోధిస్తున్న ఉపాధ్యాయులకు ఉత్తీర్ణత సాధించే మార్కులలో వ్యత్యాసాన్ని ప్రవేశపెట్టడం హాస్యాస్పదంగా ఉన్నది. సామాజిక వర్గాల ఆధారంగా 60 శాతం,75 శాతం, 90 శాతం మార్కులుగా నిర్ణయించడం ఎంతవరకు సమంజసమని ఉపాధ్యాయులు ప్రశ్నిస్తున్నారు. ఉద్యోగం సాధించడానికి రిజర్వేషన్లు ఇవ్వడం ఆమోదయోగ్యమే కానీ ఇలాంటి అర్హత సాధించే పరీక్షలలో కూడా వివక్ష చూపించడం ఎంతవరకు సమంజసం.

### ఫిబ్రవరి 5న చలో ఢిల్లీ ..

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపునివ్వాలని, సుప్రికోర్టు తీర్పుపై కేంద్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలని, పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో చట్ట సవరణకు చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 5న జాతీయ స్థాయిలో ఢిల్లీలో ఉమ్మడి పోరాటం చేస్తున్నట్లు ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్ ఆర్గనైజేషన్స్ ఆధ్వర్యంలో ఇప్పటికే ప్రకటించింది. దేశవ్యాప్తంగా 12 లక్షలకు పైగా ఉపాధ్యాయులు ఈ టెట్ సమస్యను ఎదుర్కొంటున్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని లేకపోతే ఎలాంటి ఉద్యమాలకైనా వెనుకాడబోమని ఉపాధ్యాయ సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

లోకల్ గైడ్ తెలంగాణ

ఆదివారం - 08 - ఫిబ్రవరి - 2026

# యువ భారత్ 'సిక్సర్'

**వైభవంగా విశ్వవిజేత**

**అండర్--19 ప్రపంచ కప్ గెలుచుకున్న భారత్**

**ఫైనల్లో ఇంగ్లండ్‌పై 100 పరుగులతో విజయం**

**వైభవ్ సూర్యవంశీ 80 బంతుల్లో 15 ఫోర్లు, 15 సిక్స్‌లతో 175**

**టీమిండియా యువ జట్టు ఖాతాలో ఆరో టైటిల్**

అంతర్జాతీయ క్రికెట్ వేదికపై భారత కుర్రాళ్లు మళ్లీ అదరగొట్టారు. అద్భుత ఆటతో అండర్--19 ప్రపంచ కప్‌ను సొంతం చేసుకున్నారు. సంచలన బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ మెరుపు సెంచరీతో పాటు కెప్టెన్ ఆయుశ్ మాత్రే రాణించడంతో భారత్ 100 పరుగుల తేడాతో ఇంగ్లండ్ యువ జట్టును ఓడించింది. భారత్ 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 411 పరుగులు చేయగా, ఇంగ్లండ్ 40.2 ఓవర్లలో 311పరుగులకు ఆలౌటైంది.

ఫాల్క్‌నర్ సెంచరీ సాధించాడు. భారత్ అండర్--19 ప్రపంచ కప్ గెలుచుకోవడం ఇది ఆరో సారి కావడం విశేషం. ఈ టోర్నీలో ఆడిన ఏడు మ్యాచ్‌లలోనూ గెలిచిన భారత్ అజేయంగాముగించింది. గతంలో భారత్‌కు అండర్--19 వరల్డ్ కప్ అందించిన కెపట?టన్లు కైఫ్ (2000), కోహ్లి (2008), ఉన్ముక్త్ చంద్ (2012), పృథ్వీ షా (2018), యశ్ ధుల్ (2022) సరసన ఆయుశ్ మాత్రే నిలిచాడు. స్థాయి ఎలాంటిదైనా, వేదిక ఏదైనా, ప్రత్యర్థి ఎవరైనా తనకు తెలిసింది మైదానంలో బ్యాట్‌తో విధ్వంసం సృష్టించడమే అని వైభవ్ సూర్యవంశీ మరోసారి నిరూపించాడు. ఈ పాలబుగ్గల కుర్రాడు సునామీ ఆటతో సరికొత్త రికార్డులను సృష్టిస్తూ దూసుకుపోయాడు. ఆ షాట్లలో పవర్, పదును, ఎక్కడా తడబాటు కనిపించకుండా పూర్తి సాధికారతతో ఆడిన వైనం నిజంగా అసాధారణం. విశేషణాలతో వర్ణించలేని గొప్ప ఇన్నింగ్స్‌ను వైభవ్ క్రికెట్ ప్రపంచానికి చూపించాడు. పాయింట్, కవర్స్, మిడ్ వికెట్, ఫైన్ లెగ్, లాంగాఫ్, లాంగాన్... ఇలా ప్రతీ దిశలో అత్యద్భుత షాట్లతో పరుగుల సునామీ సృష్టించిన వైభవ్ ఏకంగా 15 ఫోర్లు, 15 సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. బౌండరీల ద్వారానే 150 పరుగులు రాబట్టిన అతని ఆట ముందు అండర్--19 వరల్డ్ కప్ దాసోహమంటూ భారత యువ జట్టును ఆరోసారి విశ్వ విజేతను చేసింది. వైభవ్ మెరుపులతో 400పైగా పరుగులు చేసి సవాల్ విసిరిన భారత్ ముందు ఇంగ్లండ్ నిలవలేకపోయింది. కొంత పోరాడినా లక్ష్యానికి సుదూరంగానే ఆగిపోవడంతో భారత కుర్రాళ్లు ప్రపంచ చాంపియన్లుగా సగర్వంగా నిలిచారు.

హరారే: ఐసీసీ అండర్--19 ప్రపంచకప్‌లో భారత్ మరోసారి విజేతగా నిలిచింది. మొత్తం 16 సార్లు టోర్నీని నిర్వహించగా... భారత్ టైటిల్ సాధించడం ఇది ఆరోసారి కావడం విశేషం. శుక్రవారం ఇక్కడ జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత యువ జట్టు 100 పరుగుల తేడాతో ఇంగ్లండ్ అండర్--19 టీమ్‌ను ఓడించింది. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 411 పరుగుల భారీ స్కోరు సాధించింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' వైభవ్ సూర్యవంశీ (80 బంతుల్లో 175; 15 ఫోర్లు, 15 సిక్స్‌లు) అసాధారణ సెంచరీతో చెలరేగగా, కెప్టెన్ ఆయుశ్ మాత్రే (51 బంతుల్లో 53; 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధ సెంచరీతో అండగా నిలిచాడు. వీరిద్దరు రెండో వికెట్‌కు 90 బంతుల్లోనే 142 పరుగులు జోడించారు. అనంతరం ఇంగ్లండ్ 40.2 ఓవర్లలో 311 పరుగులకు ఆలౌటైంది. కాలెబ్ ఫాల్క్‌నర్ (67 బంతుల్లో 115; 9 ఫోర్లు, 7 సిక్స్‌లు) శతకం నమోదు చేయగా, బెన్ డాకిన్స్ (56 బంతుల్లో 66; 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు. టోర్నీలో 7 ఇన్నింగ్స్‌లలో కలిపి ఏకంగా 169.49 స్ట్రయిక్‌రేట్‌తో మొత్తం 439 పరుగులు సాధించిన వైభవ్ సూర్యవంశీకే 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ' అవార్డు దక్కింది.




## రాణించిన కెప్టెన్

గత మ్యాచ్‌లో చెలరేగిన హైదరాబాదీ బ్యాటర్ ఆరోన్ జార్జ్ (9) ఫైనల్లో విఫలమైన అనంతరం వైభవ్, ఆయుశ్ కలిసి ఇన్నింగ్స్‌ను నడిపించారు. ధాటిగా ఆడిన కెప్టెన్ 50 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. తర్వాతి బంతికే అతను అవుట్ కాగా, 51 పరుగులు జత చేసిన వేదాంత్ త్రివేది (36 బంతుల్లో 32; 2 ఫోర్లు), విహాన్ మల్హోత్రా (36 బంతుల్లో 30; 2 ఫోర్లు) ఆరు పరుగుల వ్యవధిలో వెనుదిరిగారు. అభిజ్ఞాన్ కుందు (31 బంతుల్లో 40; 6 ఫోర్లు, 1 సిక్స్), చివర్లో కనిష్క్ చౌహాన్ (20 బంతుల్లో 37 నాటౌట్; 3 ఫోర్లు, 1 సిక్స్) దూకుడు ప్రదర్శించడంతో స్కోరు 400 దాటింది. తొలి 25 ఓవర్లలో 250 పరుగులు చేసిన భారత్ తర్వాతి 25 ఓవర్లలో 161 పరుగులు సాధించింది.

## ఫాల్క్ నర్ మినహా...

భారీ లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ బాగా తడబడింది. డాకిన్స్, బెన్ మాయెస్ (28 బంతుల్లో 45; 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) రెండో వికెట్‌కు 74 పరుగులు జోడించి మెరుగైన స్థితిలో నిలిపినా ఆ తర్వాత జట్టు వరుసగా వికెట్లు కోల్పోయి 22 ఓవర్లలో 177/7 వద్ద ఓటమికి చేరువైంది. ఈ దశలో జేమ్స్ మింటో (28)తో కలిసి ఫాల్?కనర్ కొద్దిగా పోరాడాడు. భారీ షాట్లు ఆడిన ఫాల్?కనర్ అంబ్రిష్ ఓవర్లో 3 సిక్స్‌లు బాది 63 బంతుల్లో సెంచరీ సాధించాడు. అయితే తర్వాతి ఓవర్లోనే ఖిలాన్ చక్కటి క్యాచ్‌తో అతను చివరి వికెట్‌గా అవుట్ కావడంతో భారత్ సంబరాల్లో మునిగిపోయింది.

## విధ్వంసాన్ని సృష్టిస్తూ...

తొలి మూడు బంతుల్లో పరుగు తీయలేదు, నాలుగో బంతికి ఫోర్‌తో స్కోర్ మొదలైంది. అవతలి వైపు తొలి వికెట్ పడే సమయానికి 13 బంతుల్లో 10 పరుగులే. అయితే ఈ కొద్దిసేపు మాత్రమే వైభవ్ కాస్త ప్రశాంతంగా కనిపించాడు. పాయింట్ దిశగా కొట్టిన మొదటి సిక్స్‌తో జోరు షురూ చేసిన అతను అనంతరం ఎక్కడా తగ్గలేదు. ఆ తర్వాతా ఇదే మోత కొనసాగుతూ మరో 14 సిక్సర్లు అతని ఖాతాలో చేరాయి! మింటో ఓవర్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు కొట్టిన వైభవ్ 32 బంతుల్లోనే హాఫ్ సెంచరీని చేరుకున్నాడు. ఆఫ్ స్పిన్నర్ ఫర్హాన్ ఓవర్లో 2 సిక్స్‌లు బాదిన అనంతరం అతని తర్వాతి ఓవర్లో వైభవ్ మరింత చెలరేగిపోయాడు. వరుసగా 6, 6, 4, 6తో బంతిని చితక్కొట్టాడు. ఆల్బర్ట్ ఓవర్లో ఆఫ్ సైడ్ దిశగా సింగిల్ తీయడంతో 55 బంతుల్లో వైభవ్ శతకం పూర్తయింది. ఆ వెంటనే గ్రీన్ ఓవర్లో కూడా మరో 2 సిక్స్‌లు కొట్టిన అనంతరం ఆల్బర్ట్ వేసిన ఇన్నింగ్స్ 23వ ఓవర్లో మరింత పండగ చేసుకున్నాడు. వైభవ్ వరుసగా 2, 4, 6, 6, 4, 4 బాదగా వైడ్‌తో కలిసి మొత్తం 27 పరుగులు వచ్చాయి. 71 బంతుల్లో అతను 150 పరుగుల మార్క్‌ను చేరుకున్నాడు. అర్ధసెంచరీ నుంచి సెంచరీ చేరేందుకు 23 బంతులు తీసుకున్న అతనికి సెంచరీనుంచి 150కు చేరేందుకు 16 బంతులు సరిపోయాయి. మోర్గాన్ ఓవర్లో కూడా 2 సిక్స్‌లు, 2 ఫోర్లు కొట్టిన అతను డబుల్ సెంచరీ దిశగా నడిచాడు. అయితే పుల్--సరీ?కప్ షాట్‌కు ప్రయత్నించి కీపర్‌కు క్యాచ్ ఇవ్వడంతో వైభవ్ అసాధారణ ఇన్నింగ్స్ ముగిసింది. 175 సీనియర్ వరల్డ్ కప్, మహిళల వరల్డ్ కప్‌తో సహా ఏదైనా ఐసీసీ టోర్నీ ఫైనల్లో అత్యధిక స్కోరు (175) సాధించిన బ్యాటర్‌గా వైభవ్ నిలిచాడు.

## అండర్--19 స్థాయిలో వైభవ్ కొత్త రికార్డులిలా...

1 భారత్ తరఫున వరల్డ్ కప్‌లో అత్యధిక స్కోరు

2 ఓవరాల్‌గా భారత్ తరఫున రెండో అత్యధిక స్కోరు (తొలి స్థానంలో అంబటి రాయుడు 177 నాటౌట్)

15 ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్స్‌లు

30 అత్యధిక బౌండరీలు

150 బౌండరీల ద్వారా అత్యధిక పరుగులు

5 ఐదో వేగవంతమైన సెంచరీ (55 బంతుల్లో)

30 ప్రపంచకప్‌లో అత్యధిక సిక్స్‌లు

439 ఒకే వరల్డ్ కప్‌లో భారత్ తరఫున చేసిన పరుగుల్లో శిఖర్ ధావన్ (505) తర్వాత రెండో స్థానం.

## స్కోరు వివరాలు

భారత అండర్--19 ఇన్నింగ్స్: ఆరోన్ జార్జ్ (సి) మాయెస్ (బి) గ్రీన్ 9; వైభవ్ (సి) ర్యూ (బి) లమ్స్‌డెన్ 175; ఆయుశ్ (సి) మాయెస్ (బి) గ్రీన్ 53; వేదాంత్ (సి) మాయెస్ (బి) మింటో 32; విహాన్ (సి) డాకిన్స్ (బి) మింటో 30; అభిజ్ఞాన్ (సి) ఆల్బర్ట్ (బి) మోర్గాన్ 40; అంబ్రిష్ (బి) మింటో 18; కనిష్క్ (నాటౌట్) 37; ఖిలాన్ (సి) మూర్స్ (బి) మోర్గాన్ 3; హెనిల్ (రనౌట్) 5; దీపేశ్ (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు 9; మొత్తం (50 ఓవర్లలో 9 వికెట్లకు) 411. వికెట్ల పతనం: 1-20, 2-162, 3-251, 4-302, 5-308, 6-359, 7-367, 8-375, 9-393. బౌలింగ్: మోర్గాన్ 9-0-74-2, గ్రీన్ 5-0-49-2, లమ్స్‌డెన్ 8-0-81-1, మింటో 8-0-63-3, ఫర్హాన్ 10-0-77-0, ఆల్బర్ట్ 10-0-66-0.

ఇంగ్లండ్ అండర్-19 ఇన్నింగ్స్: డాకిన్స్ (సి) ఖిలాన్ (బి) ఆయుశ్ 66; మూర్స్ (బి) అంబ్రిష్ 17; మాయెస్ (సి) హెనిల్ (బి) ఖిలాన్ 45; థామస్ ర్యూ (సి) ఆయుశ్ (బి) కనిష్క్ 31; ఫాల్క్‌నర్ (సి) ఖిలాన్ (బి) కనిష్క్ 115; ఆల్బర్ట్ (రనౌట్) 0; ఫర్హాన్ (సి) అభిజ్ఞాన్ (బి) దీపేశ్ 1; మోర్గాన్ (సి) అండ్ (బి) దీపేశ్ 0; మింటో (సి) (సబ్) ఇనాన్ (బి) అంబ్రిష్ 28; లమ్స్‌డెన్ (సి) వేదాంత్ (బి) అంబ్రిష్ 3; గ్రీన్ (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు 5; మొత్తం (40.2 ఓవర్లలో ఆలౌట్) 311. వికెట్ల పతనం: 1-19, 2-93, 3-142, 4-174, 5-174, 6-177, 7-177, 8-269, 9--281, 10--311. బౌలింగ్: అంబ్రిష్ 9--1--56--3, హెనిల్ 4--2--28--0, దీపేశ్ 6--0-64-2, ఖిలాన్ 8-0-66-1, కనిష్క్ 8.2-0-63-2, ఆయుశ్ 5-0-31-1.

# ఏఐ సృష్టికర్తకే తప్పని అభద్రతా భావం

కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్న ఓపెన్ఏఐ అధినేత సామ్ ఆల్ట్‌మాన్ తన సొంత ఉత్పత్తిపైనే సంచలన వ్యాఖ్యలు చేశారు. యాపిల్ కంప్యూటర్ల (మ్యాక్) కోసం ఓపెన్ఏఐ కొత్తగా 'కోడెక్స్' స్టాండలోన్ యాప్‌ను విడుదల చేసిన తరుణంలో ఆయన తన వ్యక్తిగత అనుభవాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ఇటీవల కోడెక్స్ టూల్‌ను ఉపయోగించి ఆల్ట్‌మాన్ స్వయంగా ఒక అప్లికేషన్‌ను రూపొందించారు. ఆ ప్రక్రియలో భాగంగా కొన్ని మార్పుల కోసం ఏఐని సలహాలు అడగగా అది ఇచ్చిన ఐడియాలు ఆయన ఊహించిన దానికంటే అద్భుతంగా ఉన్నాయట. ఈ విషయాన్ని ఎక్స్(గతంలో ట్విట్టర్)లో పేర్కొంటూ.. 'ఏఐ ఇచ్చిన ఐడియాలు చూసిన సమయంలో నేను కొంచెం పనికిరాని వాడినని (ఖంవశ్రీవంం) భావించాను. అది నన్ను కొంత విచారానికి గురిచేసింది' అని ఆయన నిజాయితీగా ఒప్పుకున్నారు. ఒక ఏఐ సృష్టికర్త తాను చేసిన యాప్ ఇచ్చిన సమాధానం చూసి అభద్రతకు లోనవ్వడం ఇప్పుడు టెక్ వర్గాల్లో చర్చనీయాంశమైంది.




## కోడెక్స్ మాక్ యాప్

ఓపెన్ఏఐ విడుదల చేసిన ఈ కొత్త మాక్ యాప్ డెవలపర్ల పనితీరును పూర్తిగా మార్చేయనుంది. దీని ప్రత్యేకతలు గమనిస్తే.. ఒకేసారి ఒక చాట్‌బాట్‌తో కాకుండా సమాంతరంగా ఒకటి కంటే ఎక్కువ ఏఐ ఏజెంట్లతో పని చేయవచ్చు. కోడింగ్ కష్టాలను తగ్గించి డెవలపర్లు తమ ఆలోచనలను సులభంగా అమలు చేసేలా ఈ యాప్ రూపొందించినట్లు చెప్పారు. ఈ ఏఐ ఏజెంట్లు కేవలం సలహాలు ఇవ్వడమే కాకుండా వినియోగదారు తరఫున కోడ్ రాయడం, దాన్ని మెరుగుపరచడం, ఇమేజ్ జనరేషన్ వంటి పనులను కూడా చేయగలవు.

## మార్కెట్‌లో పెరుగుతున్న పోటీ

గత నెలలో దాదాపు ఒక మిలియన్ మంది డెవలపర్లు కోడెక్స్‌ను ఉపయోగించినట్లు ఓపెన్ఏఐ వెల్లడించింది. ఆంత్రోపిక్, కర్సర్ వంటి సంస్థల నుంచి గట్టి పోటీ ఎదురవుతున్న నేపథ్యంలో యాపిల్ వినియోగదారుల కోసం ఈ ప్రత్యేక యాప్‌ను తీసుకురావడం వ్యూహాత్మక అడుగుగా కనిపిస్తోంది.

## వినియోగదారులకు బంపర్ ఆఫర్

ప్రస్తుతం కోడెక్స్ సేవలు ఓపెన్ఏఐ ప్లస్, ప్రో, ఎంటర్‌ప్రైజ్ సబ్‌స్క్రిప్షన్లు ఉన్నవారికి అందుబాటులో ఉన్నాయి. అయితే ఈ కొత్త యాప్ విడుదల సందర్భంగా ఉచిత వినియోగదారులకు కూడా పరిమిత కాలం పాటు కోడెక్స్ యాక్సెస్‌ను కల్పిస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. అలాగే ఇప్పటికే ఉన్న పెయిడ్ యూజర్లకు రేట్ లిమిట్స్ రెట్టింపు చేసింది.

# 'భారత్-విస్తార్'తో డిజిటల్ అండ!




భారతీయ వ్యవసాయ రంగంలో సాంకేతిక విప్లవానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. విడివిడిగా ఉన్న వ్యవసాయ పరిశోధనలను, డేటాను ఏకీకృతం చేస్తూ కృత్రిమ మేధ (ఏఐ) ఆధారంగా రైతులకు నేరుగా సలహాలు అందించేలా 'భారత్-విస్తార్' అనే సరికొత్త డిజిటల్ వ్యవస్థను రూపొందించింది. అగ్రిస్టాక్ పోర్టల్స్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐకార్) ప్యాకేజీలను ఏఐ సిస్టమ్‌లతో అనుసంధానించడం ద్వారా సాగును మరింత లాభసాటిగా మార్చడమే దీని ప్రధాన లక్ష్యం.

ఏఐ టూల్ ఎందుకు?

ప్రస్తుతం మన దేశంలో అనేక ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, స్టార్టప్‌లు విత్తన అభివృద్ధి నుంచి సప్లై చైన్ వరకు వేర్వేరు ప్రాజెక్టులపై పనిచేస్తున్నాయి. అయితే ఈ సమాచారం అంతా ఒకే చోట లేకపోవడం వల్ల ఆశించిన ఫలితాలు అందడం లేదు. భారత్-విస్తార్ ద్వారా ఈ వనరులన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకొస్తారు. అగ్రిటెక్ స్టార్టప్‌లు, పరిశోధనా సంస్థలు ఉత్పత్తి చేసే భారీ డేటాను ఏఐ విశ్లేషించి రైతులకు అర్థమయ్యేలా వివరిస్తుంది.

## రైతులకు చేకూరే ప్రయోజనాలు

దీని ద్వారా సాధారణ సమాచారం కంటే నిర్దిష్టమైన, ధ్రువీకరించిన శాస్త్రీయ సలహాలు రైతులకు అందనున్నాయి. ఐకార్ శాస్త్రీయ పరిశోధనలను నేరుగా డిజిటల్ రికార్డులతో అనుసంధానించడం ద్వారా పొలంలోని పరిస్థితిని బట్టి సలహాలు అందుతాయి. సంక్లిష్టమైన శాస్త్రీయ డేటాను రైతులకు వారి స్థానిక భాషల్లోనే సులువుగా అర్థమయ్యేలా ఈ ఏఐ టూల్ సర్వీసులు అందిస్తుంది. కరువు, వరదలు లేదా తెగుళ్ల దాడుల గురించి అగ్రిస్టాక్ ద్వారా ముందస్తుగా హెచ్చరికలు అందుతాయి. ఇది కేవలం సమాచారానికే పరిమితం కాకుండా ప్రభుత్వ పథకాల అమలు, రుణాలు అందజేయడం, బీమా సేవలను వేగవంతం చేయడానికి సహాయపడుతుంది.

## ప్రైవేట్ సంస్థలకు భాగస్వామ్యం

ఈ వ్యవస్థ కేవలం ప్రభుత్వానికే పరిమితం కాదు. యూనిఫైడ్ ఫార్మర్ సర్వీస్ ఇంటర్ ఫేస్ (యూఎఫ్ఎస్ఐ), ఏపీఐల ద్వారా ప్రైవేట్ కంపెనీలు, స్టార్టప్‌లు కూడా ఈ ప్లాట్‌ఫారమ్‌తో అనుసంధానం కావచ్చు. దీనివల్ల మార్కెట్ కనెక్షన్లు మెరుగుపడటమే కాకుండా రైతులకు మరిన్ని వినూత్నమైన సేవలు అందుబాటులోకి వస్తాయి.

## డేటా భద్రతకు ప్రాధాన్యం

రైతుల డేటా విషయంలో ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చింది. డేటాపై పూర్తి హక్కు రైతుకే ఉంటుంది. ఐటీ చట్టం, ఆధార్ చట్టం ప్రకారం ఈ సమాచారం భద్రంగా ఉంటుంది. ఏదైనా ప్రైవేట్ సంస్థ రైతు డేటాను యాక్సెస్ చేయాలంటే కచ్చితంగా ఆ రైతు నుంచి ముందస్తు అనుమతి పొందాల్సి ఉంటుంది.

# స్మార్ట్ గ్లాసెస్... సో డేంజర్!

## ఉమెన్ సేఫ్టీ

సరికొత్త సాంకేతికతలో స్మార్ట్ గ్లాసెస్ ట్రెండ్ ఒకటి. హ్యాండ్స్--ఫ్రీ సెల్ఫీల నుంచి ఇన్‌స్టంట్ ట్రాన్సాక్షన్స్ వరకు స్మార్ట్ గ్లాసెస్ ఉపయోగాలు ఉన్నాయి. ఆ ఉపయోగాల మాట ఎలా ఉన్నా... మహిళల ప్రైవసీకి సంబంధించి స్మార్ట్ గ్లాసెస్ బ్యాడ్ గ్లాసెస్‌గా తయారయ్యాయి. స్మార్ట్‌గ్లాసెస్‌తో మహిళల వీడియోలు తీసి వివిధ సైట్‌లలో అప్‌లోడ్ చేస్తున్నారు. మహిళలకు తెలియకుండా స్మార్ట్‌గ్లాసెస్ కెమెరాతో వీడియోలు తీయడం అనేది యూఎస్, యూకేలలో ప్రమాదకరమైన ట్రెండ్‌గా మారింది... బస్‌స్టాప్‌లో నిలబడినప్పుడో, ఏ షాపింగ్ మాల్‌లోనో ఉన్నప్పుడో స్మార్ట్‌గ్లాసెస్ ధరించిన వ్యక్తి మీ దగ్గరకి వచ్చి... 'హాయ్ అండీ... మిమ్మల్ని ఎక్కడో చూసినట్లుగా ఉంది' అని మాట కలిపి చాలాసేపు మాట్లాడవచ్చు.

చివరికి... 'ఒకరి పోలికలతో ఒకరు ఉండడం సహజమే కదండీ. నేను పొరబడ్డాను...సారీ...' అంటాడు. 'భలేవారండీ, ఈ మాత్రం దానికి సారీ ఎందుకు!' అని మనం అంటాం.

## కట్ చేస్తే...

కొన్ని రోజుల తరువాత మీ వీడియో ఇన్‌స్టాగ్రామ్‌లోనో, టిక్‌టాక్‌లోనో కనిపించవచ్చు. షాక్‌కు గురి చేయవచ్చు. అభ్యంతరకరమైన సైట్స్‌లోనూ కనిపించి మిమ్మల్ని ఆందోళనకు గురి చేయవచ్చు. 'అసలు.. నా వీడియో ఈ సైట్‌లోకి ఎలా వచ్చింది!' అని ఆలోచిస్తుండగా మీతో మాట్లాడిన వ్యక్తి గుర్తుకు వస్తాడు. 'నాతో మాట్లాడింది నిజమేగానీ. అతడి చేతిలో సెల్‌ఫోన్‌లాంటిదేమీ కనిపించలేదే!' అని అతడికి క్లీన్ సర్టిఫికెట్ ఇస్తారు. నిజాకి ఆ వీడియో సృష్టికర్త అతడే!

అతను పెట్టుకున్న స్మార్ట్‌గ్లాసెస్ కేవలం గ్లాసెస్ మాత్రమే కాదు. అందులో కెమెరా కూడా ఉంటుంది. యూఎస్, యూకేలలో 'స్మార్ట్ గ్లాసెస్ బాధితులు' ఎంతోమంది ఉన్నారు. సాంకేతికతలో మరో ముందుడుగుగా 'స్మార్ట్ గ్లాసెస్' వచ్చాయి. హ్యాండ్స్--ఫ్రీ సెల్ఫీలు, ఇన్‌స్టంట్ ట్రాన్సాక్షన్స్, వాయిస్--యాక్టివేటెడ్ అసిస్టెంట్స్‌లాంటి సదుపాయాల మాట ఎలా ఉన్నా కొన్ని సందర్భాలలో ఇవి మహిళల పాలిట పీడకలగా మారుతున్నాయి.

## భయపడవద్దు

గత నెల ఇంగ్లాండ్‌లో ఓ నలభై ఏడేళ్ల మహిళ ఒక వ్యక్తిని కోర్టుకు లాగింది. ఇంతకీ ఆ వ్యక్తి చేసిన నేరం ఏమిటి? ఒక హోటల్లో ఆమెకు తెలియకుండా తన స్మార్ట్‌గ్లాసెస్‌తో అభ్యంతరకరమైన రీతిలో వీడియో తీయడానికి ప్రయత్నిస్తుంటే ఆమెకు అనుమానం వచ్చి, అతడిపై పోలీసులకు ఫిర్యాదు చేసి కోర్టుకు లాగింది. కొద్దిమంది బాధితులు మాత్రం 'నలుగురికి తెలిస్తే పరువు పోతుంది' అనుకుంటూ బ్లాక్‌మెయిల్ చేసే వారి బెదిరింపులకు లొంగిపోతున్నారు. వారు ఎంత డిమాండ్ చేస్తే అంత సొమ్ము ఇచ్చేస్తున్నారు. సూపర్ మార్కెట్‌కు వెళ్లిన తనను అపరిచితుడు ఎవరో రే--బాన్ మెటా స్మార్ట్ గ్లాసెస్‌తో అభ్యంతర కరమైన రీతిలో వీడియో తీశాడని ఒక మహిళ ఆన్‌లైన్‌లో కన్నీరు మున్నీరు అయింది. 'ఎవరో చేసిన దుర్మార్గమైన పనికి మానసికంగానే కాదు, శారీరకంగా కూడా బలహీన పడిపోయాను' అని 'ఎక్స్'లో చేసిన పోస్ట్‌లో వెల్లడించింది ఆ బాధిత మహిళ.



## ఆ లైట్ వెలగక పోవచ్చు కూడా!

సార్ట్‌ఫోన్ కెమెరా తో ఎవరైనా షూట్ చేస్తుంటే వెంటనే గమనించి అడ్డుకోవచ్చు. అయితే స్మార్ట్ గ్లాసెస్‌తో రికార్డ్ చేస్తున్న విషయం తెలియకపోవడం వల్ల ప్రమాదాన్ని పసిగట్టలేము. స్మార్ట్ గ్లాసెస్ విషయానికి వస్తే, ఉదాహరణకు మెటా ప్రాడక్ట్ రే--బాన్ స్మార్ట్ గ్లాసెస్‌ను తీసుకుంటే...రికార్డింగ్ చేస్తున్నప్పుడు గ్లాసెస్‌లోని తెల్లటి చిన్న ఎల్ఈడి ఇండికేటర్ వెలుగుతుంది. ఈ లైట్ ఆధారంగా వీడియో రికార్డింగ్ జరుగుతున్న విషయం తెలుసుకోవచ్చు. అయితే ఈ లైట్ పగటి వెలుగులో, ప్రకాశవంతమైన పరిసరాలలో అంతగా కనిపించదు. కొందరు ఈ లైట్ కనిపించకుండా కూడా మ్యానేజ్ చేస్తున్నారు. కొన్ని గ్లాసెస్‌కు రికార్డింగ్ ఇండికేటర్ లేకపోవడం వల్ల అక్రమంగా వీడియో తీస్తున్నవారి పని మరింత సులువు అవుతుంది. ముఖ్యంగా తక్కువ ధరల్లో వచ్చే చైనీస్ మోడల్స్‌లో ఈ ఫీచర్ కనిపించడం లేదు. స్మార్ట్ గ్లాసెస్‌లోని ఎల్ఈడి లైట్ ఎందుకు వెలుగుతుందనేది చాలామందికి తెలియక పోవడం వల్ల అనుమానం రావడం లేదు. యూఎస్, యూకేలలో ప్రైవసీ చట్టాలు రకరకాలుగా ఉన్నాయి. కొన్ని ప్రాంతాలలో బహిరంగ ప్రదేశాలలో వీడియోలు తీయడం నేరం కాదు. మనకు తెలియకుండానే కేఫ్, మెట్రోస్టేషన్, పార్క్, ఆలయం సమీపంలో ఎవరైనా వీడియో షూట్ చేసి ఉండవచ్చు. ఆ వీడియోలో మనం ఉన్నామా లేదా అని తెలుసుకోవడానికి, ఫుటేజి తీసివేయాలని డిమాండ్ చేయడానికి చట్టపరమైన అధికారం లేదు. అయితే ఇతరులు అభ్యంతరం చెప్పినప్పుడు రికార్డింగ్ నిలిపివేయాలని టెక్ కంపెనీలు చెప్పవచ్చు. యూఎస్, యూకేలలోనే కాదు మన దేశంలోనూ స్మార్ట్‌గ్లాసెస్ దుర్వినియోగానికి సంబంధించిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయి.

## పరిష్కారం లేదా?

'అవగాహన, అప్రమత్తతే సమస్యకు పరిష్కారం' అంటున్నారు టెక్ నిపుణులు. 'సందేహంతో ఉండాలి. అప్రమత్తంగా ఉండాలి. అనుమానంగా అనిపిస్తే సమాచారం ఇవ్వాలి' అని కూడా చెబుతున్నారు. కెమెరాలు ఉన్న అన్ని స్మార్ట్‌గ్లాసులలోనూ స్పష్టమైన లైట్లు, సంకేతాలు ఉండవనే విషయం తెలుసుకోవాలి.

## డేంజర్ ట్రెండ్!

యూఎస్. యూకేలలో స్మార్ట్ గ్లాసెస్ కెమెరాలను ఉపయోగించి మహిళలకు తెలియకుండా వారి వీడియోలు తీసి. వివిధ సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేయడం అనేది ప్రమాదకరమైన ధోరణిగా మారింది. వీడియో ఫుటేజీని సైకలాజికల్ మేనిప్యులేషన్ కోసం ఉపయోగించే ప్రమాదకరమైన ృధోరణి పెరిగింది. 'నాకు తెలియకుండానే నా వీడియోను చిత్రీకరించి, ఏదో సైట్‌లో పోస్ట్ చేశారు. ఆ తరువాత నేను పడిన ఇబ్బందులు ఇన్నీ అన్నీ కావు. ఎంత దారుణం ఇది!' అంటూ న్యూయార్క్‌లో ఉండే కెసీ జనంజని కళ్లనీళ్ల పర్యంతం అయింది. 'ఈ పని వారు యాదృచ్ఛికంగా, సరదా కోసం చేశారనుకోవడం లేదు. విషపూరిత ఆలోచనలతోనే చేస్తున్నారు' అంటుంది కెసీ.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499